ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఖమ్మం
fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

31-5-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 121 పేజీలు: 8+16 వెల: 6.50

ప్రారంభమైన టెట్ పేపర్ - 1 పరీక్షలు

పూరీ జగన్నాథ వేడుకల్లో అపశ్రుతి.. ముగ్గురు మృతి 3లో

# రాష్ట్ర గీతానికి ఆమోదం

**2.30 నిమిషాలతో ఒక వెర్షన్, పూర్తి నిడివితో మరో వెర్షన్**

అధికారిక చిహ్నం ఆవిష్కరణ వాయిదా, మరిన్ని సంప్రదింపుల తర్వాతే ఖరారు

**చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాలపై అసెంబ్లీలో చర్చిస్తాం**

**కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, టిజెఎస్ నేతలతో సిఎం రేవంత్ భేటీ**

**'జయ జయహే తెలంగాణ' 2న జాతికి అంకితం**



గురువారం సచివాలయంలో రాష్ట్ర గీతంపై నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న సిఎం రేవంత్. చిత్రంలో అసెంబ్లీ స్పీకర్, మంత్రులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే30:** జయ జయహే తెలంగాణ గేయాన్ని ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆమోదం ఆమోదించినట్లు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణరాష్ట్రం ఆవిర్భవించి ఈ ఏడాది జూన్ 2వ తేదీ నాటికి పదేండ్లు పూర్తవుతున్న సందర్భంగా దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదే వేడుకల సందర్భంగా జయ జయహే తెలంగాణ గేయాన్ని జాతికిఅంకితం చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యమకాలంలో అందరినీ ఉర్రూతలూగించిన తెలంగాణ ఖ్యాతిని చాటిన ఈ గీతాన్ని భవిష్యత్తులో తరతరాలు పాడుకునేలా... అందరి ఆమోదంతో రాష్ట్ర గీతంగా ఆమోదించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ కవి, రచయిత అందెశ్రీ 20 ఏండ్ల కిందట రాసిన ఈ గీతాన్ని యథాతథంగా ఆమోదించినట్లు ప్రకటించారు. అస్కార్ అవార్డు గ్రహీత కీరవాణి సంగీతంతో పాటు స్వరాలు కూర్చారు. సచివాలయంలో గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా >>2



# ధ్యానముద్రలో ప్రధాని మోడీ

**45 గంటలు పూర్తి ఆధ్యాత్మిక చింతన**


**కన్యాకుమారి, మే 30:** సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత క్రమం తప్పకుండా రెండుసార్లు ధ్యానం చేసిన ప్రధానిమోడీ ఈసారి కన్యాకుమారిలోని స్వామి వివేకానంద స్మారక మండపంలో 45 గంటలపాటు ధ్యానం నిర్వహించనున్నారు. విపరీతమైన ఎన్నికల ప్రచార కార్యాచరణలో గడిపిన ప్రధానిమోడీ ప్రశాంతతకోసం ఈసారి స్వామి వివేకానంద రాక్‌మెమోరియల్‌ను ఎంచుకున్నారు. సార్వత్రిక ఎన్నికలల్లో చివరివిడత ఎన్నికల ప్రచారం గడువు గురువారంతోనే >>2

## అంతరిక్షంలోకి 'అగ్ని బాణ్'

**తొలి ప్రైవేటు లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగం**

**చిన్నతరహా ఉపగ్రహాలకు ఎంతో మేలు**

**యావద్దేశం గర్వించదగ్గ ప్రయోగం: ప్రధాని మోడీ**



శ్రీహరికోటలో గురువారం నింగిలోకి దూసుకెళ్తున్న అగ్నిబాణ్

**శ్రీహరికోట, మే 30 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత్-ప్రైవేటు భాగస్వామ్యంతో సరికొత్త చరిత్రకు శ్రీకారంచుట్టింది. ఒక ప్రైవేటు స్టార్టప్ సంస్థ మన అంతరిక్ష ప్రయోగ కేంద్రంలోనే సొంతంగా లాంచ్ ప్యాడ్‌ను నిర్మించుకొని విజయవంతంగా రాకెట్ ప్రయోగం చేపట్టింది. 2022 నవంబర్‌లో మొదలైన ఈ ప్రయత్నం బుధవారం ఉదయం సిద్ధించింది. చెన్నైకి చెందిన ట్రిపుల్ ఐటీ ఆధ్వర్యంలో పనిచేసే అగ్నికుల్ కాస్మోస్ వారు అగ్నిబాణ్ పేరుతో ఒక సరికొత్త రాకెట్‌ను తయారు చేశారు. శ్రీహరికోటలో అగ్నికుల్ లాంచ్ >>2

# వైభవంగా దశాబ్ది వేడుక

**2న ఉదయం పెరేడ్ గ్రౌండ్స్‌లో సోనియా ప్రసంగం**

**సిఎం ప్రసంగానికి ముందు రాష్ట్ర గీతం ఆవిష్కరణ**

**తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే కార్నివాల్**

**పెద్దఎత్తున సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే30:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్స వేడుకలకు కాంగ్రెస్ అధినేత్రి,రాజ్యసభ సభ్యురాలు సోనియాగాంధీ హాజరవుతున్నారు. ఈ మేరకు సోనియాగాంధీ కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి కార్యాలయానికి సమాచారం అందింది. రాష్ట్ర అవతరణ వేడుకలకు హాజరు కావాలని ఇటీవల సిఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళ్లి ఆమెను ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో జూన్ 2న తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహించనున్న వేడుకలకు సోనియా హాజరుకానున్నారు. కాగా, తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈసారి ఉదయం, సాయంత్రం రెండు పూటలా ఘనంగా వేడుకలను ఏర్పాట్లు చేశారు. జూన్ 2న ఉదయం 9.30 గంటలకు గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారికి నివాళులు అర్పించారు. ఉదయం 10 గంటలకు పెరేడ్ గ్రౌండ్స్‌లో ముఖ్యమంత్రి జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. పోలీసు బలగాల పేరేడ్, మార్చ్ ఫాస్ట్, వందన స్వీకార కార్యక్రమం ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం కాంగ్రెస్



పెరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటవుతున్న దశాబ్ది వేడుక వేదిక దృశ్యం

అధినేత్రి, రాజ్యసభ సభ్యురాలు సోనియాగాంధీ ప్రసంగిస్తారు. తర్వాత ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తారు. పోలీస్ సిబ్బందికి, ఉత్తమ కాంటిజెంట్లకు అవార్డులను ప్రధానం చేస్తారు. అవార్డు స్వీకర్తలతో ఫోటో సెషన్ అనంతరం కార్యక్రమం ముగుస్తుంది. జూన్2న సాయంత్రం ట్యాంక్ బండ్‌పై తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ప్రారంభమవుతాయి. తెలంగాణకు సంబంధించిన హస్తకళలు, ప్రత్యేక ఉత్పత్తులు, వివిధ రకాల ఫుడ్ స్టాల్స్ ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేస్తున్నారు. సాయంత్రం 6.30 గంటలకు ముఖ్యమంత్రి ట్యాంక్ బండ్‌కు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శిస్తారు. అనంతరం తెలంగాణ కళారూపాల అద్భుత ప్రదర్శనకు అద్దం పట్టే కార్నివాల్ నిర్వహిస్తారు. దాదాపు 700 మంది కళాకారులు ఇందులో పాల్గొంటారు. అనంతరం >>2



## ఆవిర్భావ వేడుకలకు తప్పకరండి

**బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు సిఎం ఆహ్వానం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే30:** ఆవిర్భావ వేడుకలకు హాజరు కావాలని బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆహ్వాన లేఖ రాశారు. వ్యక్తిగత ఆహ్వాన పత్రికను స్వయంగా కెసిఆర్‌కు అందించాలని ప్రోటోకాల్ సలహాదారు హర్కర వేణుగోపాల్, ప్రొటోకాల్ డైరెక్టర్ అరవింద్‌సింగ్‌కు సిఎం రేవంత్ సూచించారు. జూన్2వ తేదీన ఉదయం 10 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం పరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు అధికారిక >>2

## రేపటి నుంచి జూ.కాలేజీలు ఆరంభం

**నేటితో ముగియనున్న వేసవి సెలవులు**

**ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా**



**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ జూనియర్ కాలేజీలన్నీ జూన్ 1 నుంచి ప్రారంభం కానున్నాయి. నేటి(మే 31)తో 2023-24 విద్యా సంవత్సరపు వేసవి సెలవులు ముగుస్తున్నాయని.. జూన్ 1 నుంచి 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుందని ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో మొదటి విడత అడ్మిషన్లను ఈ నెల 15 నుంచి ప్రారంభించిన విషయం తెలిసిందే. జూన్ 30 వరకు మొదటి విడత షెడ్యూల్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల్లో ఇంటర్ అడ్మిషన్లు పూర్తి కాగా.. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్ల ప్రక్రియ నిధానగా సాగుతోంది.



గురువారం చార్మినార్ ధర్నా అనంతరం మీడియాతో కెటిఆర్

# చిహ్నంపై బిఆర్ఎస్ నిరసన

**చార్మినార్ వద్ద భారీ ఆందోళనలో పాల్గొన్న కెటిఆర్**

**కాకతీయ తోరణం, చార్మినార్ చిహ్నాలను తొలగించడంపై బిఆర్ఎస్ పోరుబాట**

**హైదరాబాద్ (చార్మినార్), మే 30:** తెలంగాణరాష్ట్ర లోగోనుంచి రాష్ట్రచిహ్నాలైన చారిత్రక చార్మినార్, కాకతీయ తోరణాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రాజకీయ కక్షతోనే తొలగించిందని, అవసరమైతే పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పోరాటం చేస్తుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెశిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో విఫలమైందని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర లోగోనుంచి చారిత్రక చార్మినార్, కాకతీయ తోరణాన్ని తొలగించినందు కు నిరసనగా గురువారం చారిత్రక చార్మినార్ వద్ద నిర్వహించిన >>2

# బకాయిల కోసం లబోదిబో!

**రూ.2000 కోట్ల మేర పేరుకు పోయాయని సర్పంచ్‌ల ఆవేదన**

**గ్రామాభివృద్ధి కోసం చేసిన అప్పులు చెల్లించని ప్రభుత్వం**

**ఇప్పటి దాకా 22 మంది సర్పంచ్‌ల ఆత్మహత్య**

**పంచాయతీ బకాయిలు వెంటనే చెల్లించాలని సర్పంచ్‌ల డిమాండ్**




**హైదరాబాద్, మే 30 ప్రభాతవార్త:** గ్రామపంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమైంది. సర్పంచ్‌గా ఎన్నికైన కర్మానికి అప్పులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేశాం. ఎన్నో రకాల కార్యక్రమాలను చేపట్టాం. గ్రామాల అభివృద్ధి లక్షలాది రూపాయలు అప్పులు తెచ్చాం. ఈ అప్పులకు వడ్డీలు కట్టలేక ఇల్లు, పొలాలు అమ్ముకుంటున్నాం. కానీ ప్రభుత్వం కరుణించడం లేదు. తమకు రావాల్సిన బకాయిలు చెల్లించడంలో తీవ్ర జాప్యం చేస్తుంది. గత ప్రభుత్వం బకాయిలు చెల్లించడంలో తాత్సారం చేయగా, ప్రస్తుత ప్రభుత్వం బకాయిల విషయంలో ఊసెత్తడం లేదు. తాజా తమకు రావాల్సిన బిల్లులు చెల్లించకపోతే ఎన్నికలను అడ్డుకుంటామంటూ అల్టిమేటం ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ బకాయిలు ఎప్పుడు వస్తాయో తెలియక లబోదిబో మంటున్నారు. పంచాయతీలలో పేరుకుపోయిన బకాయిలపై ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. తక్షణమే పేరుకుపోయిన బకాయిలను తక్షణమే చెల్లించాలంటూ మాజీ సర్పంచ్‌లు డిమాండ్ చేస్తున్నారు. గ్రామాలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో తాము అప్పులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తే బకాయిలను చెల్లించే విషయంలో ప్రభుత్వం తాత్సారం చేయడంపై సర్పంచ్‌లు మండిపడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలు ఉన్నాయి. గ్రామాలను అభివృద్ధిచేయాలన్న లక్ష్యంలో సర్పంచ్‌లు వైకుంఠదామాలు, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, డంపింగ్‌యార్డులు, సిసిరోడ్లు, అంతర్గత మురుగు కాలువలు, వీధి లైట్ల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ, క్రీడా ప్రాంగణాలను అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమాలను >>7



జమ్మూలోని అఖ్నూరు ప్రాంతంలో గురువారం లోయలో పడిన బస్సు

## లోయలో పడిన బస్సు

**జమ్మూలో ఘోర ప్రమాదం**

**21 మంది మృతి, 40 మందికి గాయాలు**

**శ్రీనగర్,మే 30:** ఘాట్‌రోడ్డులో నడుస్తున్న బస్సు హటాత్తుగా 150 అడుగుల లోతైన లోయలోకి పడిపోవడంతో 21 మందిప్రయాణీకులు చనిపోగా మరో 40 మందికి తీవ్ర గాయాలయ్యాయి. జమ్ముజిల్లాలోని అఖ్నూరు ప్రాంతంలో గురువారం జరిగిన ఈప్రమాదంలో మృతుల కుటుంబాల రోదనలతో ఆప్రాంతం నిండిపోయింది. జమ్ము జిల్లా మేజిస్ట్రేట్ మాట్లాడుతూ చోకి చోరా ప్రాంతంలోనే 150 అడుగుల లోయలో బస్సు పడిపోయిందని అందువల్లనే మృతుల సంఖ్య భారీగా ఉందన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌నుంచి >>2

# కేరళను తాకిన రుతుపవనాలు

**మూడు, నాలుగు రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లోకి ప్రవేశం**



**తిరువనంతపురం, మే 30:** దేశ వ్యవసాయ ఆధారిత ఆర్థికవ్యవస్థకు జీవనాడి అని చెపుతున్న నైరుతిరుతుపవనాలు దేశ భూభాగంలోకి ప్రవేశించాయి. గురువారం ఉదయం కేరళ, లక్షద్వీప్ ప్రాంతాలకు రుతుపవనాలు వచ్చినట్లు భారత వాతావరణశాఖప్రకటించింద.ఇ వచ్చే మూడునాలుగు రోజుల్లోనే రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించే అవకాశం ఉందని వెల్లడించింది. కొన్ని రోజులుగా పలు రాష్ట్రాల్లో రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్న వేళ రుతుపవనాల కబురు ప్రజలకు ఊరటనిచ్చింది. మనదేశంలో 52శాతం నికరసాగుభూమికి ఇప్పటికీ వర్షపాతమేప్రధాన ఆధారం. దేశం మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో ఈసాగుభూమినుంచి ఏకంగా 40శాతం దిగుబడి వస్తుంది. అందువల్లనే ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతుపవనాలు కీలకం అవుతాయి. ఈ ఏడాది లానినా అనుకూల పరిస్థితులు, భూమధ్యరేఖవద్ద పసిఫిక్‌మహాసముద్రం చల్లబడటం ఆగస్టు సెప్టెంబరునాటికి ప్రారంభం అయ్యే అవకాశం ఉన్నందున ఈ రుతుపవనాల సీజన్‌లో సాధారణస్థాయికంటే ఎక్కువ వర్షం కురుస్తుందని గతనెలలోనే ఐఎండి అంచనావేసింది. కేరళను నైరుతి పవనాలు తాకితే అటు ఈశాన్యభారత్‌లో కూడా పలు ప్రాంతాలకు ఈ రుతుపవనాలు విస్తరించాయని వాతావరణశాఖ అంచనావేసింది. రెండుచోట్లాకూడా వేరువేరురోజుల్లో రుతుపవనాలుప్రవేశిస్తాయి. ఈ ఏడాది ఒకే సారి ఒకే సమయంలో ఈ రుతుపవనాలు ప్రవేశించాయి. ఇందుకు కారణం రేమాల్ తుపాన్ అని శాస్త్రవేత్తలు చెపుతున్నారు. సహజంగా జూన్ 1వ తేదీకి నైరుతి రుతుపవనాలు కేరళలోకి వస్తాయి. ఆ తర్వాత జూన్ ఐదు నాటికిఅరుణాచల్‌ప్రదేశ్, త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ, మిజోరం, మణిపూర్, అస్సాం రాష్ట్రాలకు చేరతాయి. ఈ సారిరుతుపవనాల ఆగమనం సమయంలోనే బంగాళాఖాతంలో రేమాల్ తుపాను ఏర్పడింది. ఇది రుతుపవనాల గమనాన్ని బలంగా లాగిందని అందుకే నిర్ణీత సమయానికిముందుగానే అవికూడా ఈశాన్యరాష్ట్రాలకు చేరినట్లు వాతావరణశాఖ అంచనావేసింది. 2017లో కూడా ఇలాంటి అరుదైన సంఘటనే జరిగింది. >>2


వారణాసిలోని కాశీవిశ్వనాథ్ ఆలయంలో గురువారం ప్రతేక పూజలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# ధ్యానముద్రలో ప్రధాని మోడీ

>> ముగిసింది. ఈక్రమంలోనే ప్రధానిమోడీ కన్యాకుమారిలోని వివేకానంద రాక్ మెమోరియల్‌వద్ద ధ్యానం చేసేందుకు ఢిల్లీనుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి కేరళలోని తిరువనంతపురం చేరుకుని అక్కడినుంచి హెలికాప్టర్‌లో కన్యాకుమారి అతిథిగృహానికిసమీపంలో ఏర్పాటుచేసిన హెలిపాడ్‌కు చేరుకుంటారు. అతిథిగృహంనుంచి కారులో కన్యాకుమారి సముద్రతీరంలోని పూంపుహార్ బోట్‌హౌస్ ప్రాంతానికి చేరుకుని ప్రత్యేక పడవలో మోడీ వివేకానంద స్మారక మండపానికి వెళతారు. గురువారంసాయంత్రం ఆరు గంటలకు ఆ మండపంలోకి ప్రవేశించినమోడీ జూన్ ఒకటవ తేదీ మధ్యాహ్నంవరకూ అక్కడే బసచేస్తున్నారు. రెండురాత్రులు ఆయనఅక్కడే నిద్రించనున్నారు. జూన్ ఒకటవ తేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రధానిమోడీ వివేకానంద స్మారక మంటపంనుంచి బయటకు వస్తారు. ముందుగా కన్యాకుమారి చేరుకుని ముందు భగవతి అమ్మన్ దేవాలయంలో పూజలునిర్వహించారు. ఆపై వివేకానంద రాక్ పక్కనే ఉన్న 133 అడుగుల ఎత్తయిన తిరువల్లవురు విగ్రహాన్ని ఆయన సందర్శించారు. అనంతరం ప్రత్యేక పడవలో కన్యాకుమారి తీరంలోని వివేకానంద స్మారక మండపంలో 45 గంటలపాటు ధ్యానం చేయనున్నారు. గురువారం మధ్యాహ్నంనుంచి జూన్ ఒకటవ తేదీవరకూ అదే ధ్యానంలో గడుపుతారు. 2019 ఎన్నికల్లో ప్రచారం ముగిసిన తర్వాత కూడా ప్రధానిమోడీ ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్‌లో ధ్యానంచేసారు. 2014 ఎన్నికల ఫలితాలకు ముందుకూడా ఉత్తరప్రదేశ్‌లోని ప్రతిభాంకర్‌అనే పుణ్యక్షేత్రంలో ధ్యానంచేసారు. 2019 ఎన్నికల్లో ప్రధాని ధ్యానంచేసిన కేదార్‌నాథ్‌గుహను ఇపుడు మోడీ ధ్యానగుహగా వాడుకలోకి వచ్చింది. కన్యాకుమారిలో ప్రధానిమోడీ ధ్యానంలో పాల్గొనే కార్యక్రమాన్ని అన్ని సోషల్‌మీడియా వేదికలపై ప్రత్యక్షప్రసారం ఇవ్వనున్నట్లు బిజెపి తన సోషల్‌మీడియా ఖాతాలో తెలిపింది. గురువారం సాయంత్రంనుంచి జూన్ ఒకటవ తేదీవరకూ ఆయన ధ్యానముద్రలో ఉంటారు. వివేకానందరాక్‌లో గతంలో స్వామి వివేకానంద ధ్యానంచేసి జ్ఞానముద్రలో కొనసాగి విజ్ఞాన సముపార్జన చేసారని చరిత్ర చెపుతోంది. ఇక్కడే తమిళకవి తిరువల్లవురుకు చెందిన 133 అడుగుల ఎత్తైన విగ్రహం కూడా సందర్శకులకుప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. కాగా ప్రధాని పర్యటన సందర్భంగా పదివేలమంది పోలీసులతో భారీ భద్రతా ఏర్పాట్లుచేసారు. కన్యాకుమారి సముద్రతీరంలోనిబోట్‌హౌస్‌లో మోడీని వివేకానంద స్మారకమండపానికి తీసుకెళ్లేందుకు మూడు పడవలు సిద్ధంచేసారుర. ఆ మండపానికిచేరుకున్న వెంటనే ఆరుగంటలనుంచి మోడీ ధ్యానముద్రలోకి వెళ్లారు. 1892లో స్వామి వివేకానంద ప్రస్తుతం మండపం ఉన్న ప్రాంతం వద్ద మూడురోజులపాటు భారత దేశానికి బంగారు భవిష్యత్తు కలగాలని ఆకాంక్షిస్తూ ధ్యానంచేసారు. ఈ సంఘటనను స్ఫూర్తిగా తీసుకునేమోడీమూడురోజులపాటు ధ్యానంచేయాలనినిర్ణయించుకున్నారు. మూడురోజులు కూడా ఆయన ద్రవపదార్థాలే ఆహారంగా తీసుకుంటారు. ప్రత్యేకించి కొబ్బరినీరు అధికంగా సేవిస్తారని తెలుస్తోంది. ధ్యానం చేసేందుకు ముందు సేద తీరేందుకు నిద్రపోయేందుకు అనువుగా ఆ మండపంలో ఏసీతో ఒక గదిని కూడా సిద్ధంచేసారు. ఇక మోడీ ఆరోగ్యపరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్రత్యేక వైద్యబృందం కూడా ఆ మండపం వద్ద సిద్ధంగా ఉంది. ప్రధాని బసచేస్తుండటంతో కన్యాకుమారి మొత్తం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసారు.

# దశాబ్ది వేడుక

>> ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేసిన వేదికపై 70 నిమిషాల పాటు వివిధ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఉంటాయి. స్టేజ్ షో అనంతరం జాతీయ జెండాలతో ట్యాంక్ బండ్‌పై ఇటు చివర నుంచి అటు చివరి వరకు భారీ ఫ్లాగ్ వాక్ నిర్వహిస్తారు. దాదాపు 5వేల మంది ఇందులో పాల్గొంటారు. ఈ ఫ్లాగ్ వాక్ జరుగుతున్నంత సేపు జయ జయహే తెలంగాణ ఫుల్ వర్షన్(13.30 నిమిషాల) గీతాన్ని విడుదల చేస్తారు. అదే వేదికపై తెలంగాణ కవి అందెశ్రీ,సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణికి సన్మానం చేస్తారు. రాత్రి 8.50 గంటలకు పది నిమిషాల పాటు హుస్సేన్ సాగరం మీదుగా ఆకాశంలో రంగులు విరజిమ్మేలా బాణా సంచా (ఫైర్ వర్క్స్) కార్యక్రమంతో వేడుకలను ముగిస్తారు.

**వేడుకలకు సిద్ధమవుతున్న పరేడ్ గ్రౌండ్, ట్యాంక్ బండ్**

తెలంగాణ ఆవిర్భావ వేడుకల నిర్వహణకు అధికార యంత్రాంగం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నది. సిఎస్ శాంతికుమారి ఆదేశాలతో సంబంధిత అధికారులు పరేడ్‌గ్రౌండ్‌లో ప్రధాన వేదికతో పాటు,ముఖ్య అతిథులకు, ఆహ్వానితులకు,అధికారులకు,ప్రజాప్రతినిధులక ు వేరువేరుగా ప్రత్యేక లాంజ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. వేసవి ఎండల తీవ్రత నేపథ్యంలో కార్యక్రమానికి విచ్చేసి ఎండల తీవ్రత నేపథ్యం లో విచ్చేసి వారందరికీ అసౌకర్యం కలగకుండా భారీ టెంట్‌లను ఏర్పాటు చేస్తున్నారు. సభా ప్రాంగణంలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు,మంచినీటి సౌకర్యాలు, తగు మొబైల్ టాయిలెట్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఎల్ఈడీ స్క్రీన్లు,కార్యక్రమ లైవ్ ప్రసారానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సాయంత్రం ట్యాంక్ బండ్‌పై పలు సాంస్కృతిక కార్యక్రమాలు,కార్నివాల్, బాణసంచా లేజర్‌షో,ఫుడ్,గేమింగ్ స్టాల్లను ఏర్పాటు చేస్తున్నారు. ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసే పలు సాంస్కృతిక కార్యక్రమాలకు సిఎంతో పాటు మంత్రులు,ఇతర ప్రముఖులు హాజరవుతారు. కార్నివాల్ ప్రదర్శనలు ఉండనున్నాయి. ట్యాంక్‌బండ్‌పై దాదాపు 80 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ స్టాళ్లలో హస్తకళలు,స్వయం సహాయక బృందాలు తయారు చేసిన ఉత్పత్తులు,చేనేత వస్త్రాలు ఉంటాయి. ప్రముఖ హోటళ్ల చేత స్టాళ్లను ఏర్పాటు చేయిస్తున్నారు. కాగా, జూన్ 1వ తేదీ నుంచే 80 స్టాల్స్ అందుబాటులోకి రానున్నాయి. సందర్శకుల సౌకర్యార్థం రెండు రోజుల పాటు తెరిచి ఉంచనున్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:30/05/24

DAY - SINGAM SERIES Dr No:241
1st Prize Rs.100000/- 368846
2nd Prize Rs.7000/- 04293
3rd Prize Rs.3500/-
03559 25010 27534 30726 40457
66525 69347 70847 82314 89215
4th Prize Rs.200/-
1886 2787 3155 3468 3867 6244 7034
7076 7245 8391
5th Prize Rs.100/-
0202 0771 2305 2734 2765 4112 5193
6263 7878 9282
6th Prize Rs.50/-
0070 2300 3581 4791 6042 7530 8990
0136 2365 3637 4817 6593 7611 9060
0184 2482 3842 4877 6613 7660 9237
0232 2533 3970 4972 6734 7906 9298
0344 2554 3981 5371 6739 8036 9321
0648 2607 4036 5381 6787 8268 9726
0700 2654 4261 5398 6804 8273 9781
0814 2697 4299 5594 6878 8344 9896
0921 2774 4387 5631 6888 8398 9941
1232 2788 4442 5770 6971 8425 9944
1454 2909 4633 5787 6996 8593
1527 3217 4647 5828 7181 8663
1633 3256 4691 5845 7398 8757
1764 3299 4725 5947 7409 8820
2296 3444 4744 6017 7442 8824

DAY - KUIL SERIES Dr No:241
1st Prize Rs.100000/- 573939
2nd Prize Rs.7000/- 60333
3rd Prize Rs.3500/-
03111 22885 37360 45948 51533
58776 59029 67892 78555 84539
4th Prize Rs.200/-
1574 1670 3138 3782 4556 5781 6323
7683 8212 9939
5th Prize Rs.100/-
1104 1364 2602 2945 3540 4496 7648
8633 8706 9408
6th Prize Rs.50/-
0029 0892 2190 3855 5388 6960 8484
0064 1128 2274 4021 5521 7009 8583
0084 1233 2553 4137 5558 7277 8606
0086 1256 2575 4144 5599 7404 8608
0153 1332 2783 4287 5708 7423 8689
0244 1354 2850 4302 5724 7717 8777
0254 1389 2972 4335 5764 7759 8854
0261 1401 3164 4385 5788 7787 8866
0435 1685 3266 4453 6303 7919 9268
0459 1776 3344 4518 6516 8020 9532
0510 1827 3359 4582 6575 8031
0598 1844 3411 4700 6698 8136
0810 2036 3413 4892 6726 8164
0859 2137 3568 5010 6791 8211
0884 2160 3593 5097 6880 8348

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:30/05/24

DAY - ROSA SERIES Dr No:241
1st Prize Rs.100000/- 682257
2nd Prize Rs.7000/- 42162
3rd Prize Rs.3500/-
00157 13051 22301 23971 37117
54224 73677 75559 82770 83912
4th Prize Rs.200/-
0695 1074 3489 3496 4451 5756 5863
6285 7190 9595
5th Prize Rs.100/-
0275 0544 2045 3329 3384 4878 4994
5234 5515 6830
6th Prize Rs.50/-
0178 1473 2690 4158 5475 7521 9233
0225 1497 2820 4212 5563 7522 9260
0459 1502 2914 4496 5568 7527 9339
0488 1601 3026 4527 5791 7739 9404
0497 1819 3081 4531 5965 7820 9422
0700 1885 3150 4671 5986 7936 9606
0872 2007 3236 4733 6109 7982 9664
0903 2025 3333 4765 6592 8120 9786
0932 2040 3517 4787 6764 8609 9927
0976 2123 3604 4805 6848 8776 9965
1039 2228 3628 4900 6860 8800
1184 2473 3744 4901 7133 8892
1237 2479 3827 5006 7159 9053
1244 2486 3855 5108 7232 9204
1339 2594 4066 5464 7264 9205

DAY - DEAR SERIES Dr No:241
1st Prize Rs.100000/- 149698
2nd Prize Rs.7000/- 42266
3rd Prize Rs.3500/-
08607 10346 13976 14861 19223
20365 72159 86806 89337 91493
4th Prize Rs.200/-
0817 1465 1927 2714 4342 5364 6124
6428 7618 9405
5th Prize Rs.100/-
4077 4315 4969 6116 6498 6577 7021
7667 8324 9720
6th Prize Rs.50/-
0008 1100 2706 4699 5757 7214 8612
0075 1272 2969 4765 6128 7277 8710
0124 1461 2989 4954 6137 7293 8932
0150 1554 3008 4964 6287 7300 9128
0255 1654 3266 5086 6330 7338 9261
0273 1729 3474 5154 6335 7408 9295
0404 1747 3766 5255 6341 7653 9497
0605 1848 3791 5318 6390 7793 9513
0744 1866 3915 5480 6504 7811 9688
0798 1936 3958 5553 6695 7962 9854
0885 2262 3966 5568 6701 7966
0909 2293 4143 5616 6777 8125
0940 2565 4186 5686 6797 8268
1012 2577 4416 5689 6956 8370
1027 2687 4602 5740 6957 8379

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:30/05/24

DAY - THANGAM SERIES Dr No:241
1st Prize Rs.100000/- 218189
2nd Prize Rs.7000/- 48457
3rd Prize Rs.3500/-
02508 37167 37544 38462 43276
44556 46026 89091 95391 96242
4th Prize Rs.200/-
0292 1082 1409 2563 3561 4635 5111
7443 7688 7775
5th Prize Rs.100/-
1495 1785 2301 2754 3754 4273 6257
8629 8755 9251
6th Prize Rs.50/-
0206 1602 2886 4292 5441 7293 8752
0324 1698 2925 4333 5713 7356 8975
0447 1766 3034 4418 5780 7403 9065
0478 2018 3456 4509 5793 7527 9135
0526 2066 3819 4558 5825 7826 9440
0540 2104 3845 4589 5903 7963 9675
0816 2168 3868 4696 6238 8004 9734
0911 2191 3896 4768 6362 8031 9773
0971 2369 3915 4855 6373 8235 9953
1006 2383 3971 4940 6401 8266 9966
1193 2599 4009 5017 6715 8282
1242 2716 4023 5067 6980 8354
1359 2749 4072 5105 6987 8435
1493 2790 4256 5247 7075 8497
1500 2882 4257 5417 7252 8511

DAY - VAIRAM SERIES Dr No:100
1st Prize Rs.50000/- 952554
2nd Prize Rs.7000/- 32101
3rd Prize Rs.3500/-
10324 14095 18629 22169 30933
33734 51535 62176 73054 74235
4th Prize Rs.200/-
1911 2473 5635 5947 7028 7723 8030
8582 8776 9729
5th Prize Rs.100/-
0279 0938 1121 2540 4611 4768 6123
7200 7249 7939
6th Prize Rs.50/-
0005 1347 2668 3862 6206 7327 8688
0162 1649 2961 4063 6232 7375 8928
0220 1668 3092 4309 6294 7406 9071
0295 1806 3131 4342 6365 7547 9117
0612 1892 3218 4351 6406 7666 9464
0694 1903 3325 4489 6410 7712 9492
0834 1972 3350 4754 6431 7728 9602
0904 2020 3354 4942 6466 8095 9786
0978 2225 3445 5146 6495 8162 9926
1070 2233 3478 5274 6587 8231 9929
1079 2304 3579 5350 6839 8275
1142 2350 3667 5754 6872 8374
1165 2436 3690 5829 7061 8456
1309 2445 3751 5830 7221 8588
1329 2525 3823 5849 7321 8612

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:30/05/24

DAY - NALLANERAM SERIES Dr No:241
1st Prize Rs.50000/- 198269
2nd Prize Rs.7000/- 90857
3rd Prize Rs.3500/-
03202 21034 27791 57438 68975
70565 74483 76626 99802 99955
4th Prize Rs.200/-
0550 0760 1581 3514 5895 6570 6815
6832 7415 7957
5th Prize Rs.100/-
0629 1293 1629 2570 2822 2962 4031
6856 7205 8994
6th Prize Rs.50/-
0073 1865 3342 5176 6377 7243 8833
0110 1946 3402 5278 6449 7252 8939
0164 2023 3482 5311 6455 7386 8948
0294 2129 3523 5443 6457 7612 9033
0575 2268 3596 5540 6503 7658 9041
0682 2281 3664 5650 6553 7744 9143
0860 2389 3817 5663 6753 7939 9291
1076 2589 3893 5727 6910 8069 9771
1174 2630 3920 5958 6970 8145 9788
1213 2777 4047 6079 7016 8317 9923
1384 2889 4173 6081 7030 8344
1425 2975 4427 6095 7059 8436
1706 3145 4679 6168 7151 8576
1822 3156 4906 6180 7168 8613
1864 3307 4985 6219 7188 8658

DAY - MANI SERIES Dr No:100
1st Prize Rs.50000/- 685342
2nd Prize Rs.7000/- 57860
3rd Prize Rs.3500/-
10966 16559 20038 20917 35556
46267 49980 63537 79996 80575
4th Prize Rs.200/-
0375 2474 3446 3556 3852 4264 5547
5889 8062 8920
5th Prize Rs.100/-
0714 0804 2701 3060 3640 4361 5973
7329 7623 7993
6th Prize Rs.50/-
0026 1686 2929 4507 5604 7771 8835
0331 1727 3030 4601 5868 7943 8861
0367 1800 3093 4635 6205 8053 8868
0665 1856 3225 4803 6228 8108 9112
0764 1912 3269 4869 6491 8111 9130
0798 1913 3378 5050 6511 8126 9275
1029 2038 3388 5085 6602 8250 9426
1111 2043 3391 5155 6884 8254 9671
1195 2075 3406 5175 7150 8344 9770
1212 2110 3422 5201 7172 8555 9909
1320 2267 3832 5233 7249 8624
1444 2654 3840 5394 7383 8639
1459 2762 3903 5408 7427 8650
1520 2829 4185 5464 7468 8672
1549 2856 4453 5469 7482 8729

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:30/05/24

DAY - KUMARAN SERIES Dr No:241
1st Prize Rs.50000/- 839825
2nd Prize Rs.7000/- 26197
3rd Prize Rs.3500/-
00364 12576 26411 28220 50936
69220 69370 85876 93891 97008
4th Prize Rs.200/-
0572 0573 1218 1679 3247 6053 8015
8304 8953 9062
5th Prize Rs.100/-
1330 1864 3167 3441 6759 6764 6841
7795 8997 9984
6th Prize Rs.50/-
0009 1820 3290 4971 6781 7732 9258
0137 1895 3332 4990 6798 8136 9287
0175 2013 3337 5166 6903 8155 9440
0245 2057 3340 5288 6979 8312 9565
0357 2098 3409 5825 7139 8313 9589
0361 2278 3523 5900 7195 8427 9674
0633 2305 3564 6173 7354 8480 9712
0919 2330 3657 6198 7369 8510 9788
1123 2394 4163 6253 7372 8833 9802
1184 2532 4449 6300 7577 8869 9866
1261 2551 4521 6410 7617 8976
1395 2747 4566 6452 7641 9054
1488 2783 4639 6537 7656 9203
1680 2872 4798 6590 7659 9237
1797 2976 4861 6662 7723 9253

DAY - VISHNU SERIES Dr No:241
1st Prize Rs.50000/- 467607
2nd Prize Rs.7000/- 45841
3rd Prize Rs.3500/-
03673 14990 25180 33964 39199
42698 56790 58704 76772 94307
4th Prize Rs.200/-
1578 3955 5105 6649 7350 7538 8715
8805 9151 9609
5th Prize Rs.100/-
0202 3401 3818 3840 3866 4885 5296
6155 6692 9495
6th Prize Rs.50/-
0187 1516 2876 4102 5245 7084 8176
0353 1560 3152 4166 5406 7093 8462
0361 1632 3160 4222 5580 7162 8632
0495 1792 3206 4269 5844 7223 8904
0540 1797 3207 4310 5892 7311 9079
0687 1810 3464 4593 5914 7358 9529
0706 2009 3543 4610 6218 7363 9818
0870 2013 3553 4834 6258 7387 9870
0912 2019 3579 4846 6372 7510 9878
1016 2084 3834 4850 6480 7682 9908
1022 2393 3890 4989 6704 7806
1186 2442 4033 5001 6706 7812
1194 2736 4034 5046 6884 8059
1456 2755 4080 5166 6943 8091
1466 2760 4090 5207 6960 8155

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:30/05/24

SWARNALAXMI SERIES Dr No:241
1st Prize Rs.50000/- 742938
2nd Prize Rs.7000/- 86999
3rd Prize Rs.3500/-
18513 18867 31115 31622 42516
53964 64830 75760 86366 97685
4th Prize Rs.200/-
0267 1485 1617 2427 3178 6470 7000
7893 8608 9392
5th Prize Rs.100/-
1016 3970 4515 5431 6218 7241 7393
8520 8844 9547
6th Prize Rs.50/-
0031 1883 3313 4590 6378 7064 8908
0133 1942 3401 4651 6426 7114 8968
0186 1989 3454 4762 6573 7349 9021
0236 2014 3455 5122 6593 7428 9050
0412 2124 3592 5136 6617 7810 9347
0418 2220 3609 5279 6735 7977 9363
0520 2234 3615 5516 6832 8027 9373
0605 2486 3622 5730 6870 8099 9552
0791 2531 3738 5831 6890 8201 9571
0950 2768 3759 5865 6965 8321 9786
1518 2951 3887 5872 7031 8373
1570 3034 3996 6048 7047 8401
1736 3203 4031 6085 7048 8500
1777 3259 4185 6261 7051 8527
1816 3284 4186 6303 7054 8772

DAY - LION SERIES Dr No:100
1st Prize Rs.50000/- 139903
2nd Prize Rs.7000/- 74333
3rd Prize Rs.3500/-
17302 17663 28278 28917 39284
41100 52560 63423 85333 96524
4th Prize Rs.200/-
1970 2133 3381 3922 3973 4340 6287
6501 7111 8852
5th Prize Rs.100/-
0189 0813 1996 4019 4854 6254 6635
7173 7870 9772
6th Prize Rs.50/-
0031 1385 2587 4382 6117 7735 9001
0078 1438 2673 4543 6227 7740 9053
0140 1475 2715 4612 6345 7790 9076
0251 1883 2723 4765 6491 7857 9090
0302 1966 2953 4772 6620 7984 9279
0416 1994 3154 4837 6713 8010 9287
0441 2003 3640 5287 6846 8086 9425
0579 2048 3793 5362 6925 8108 9486
0764 2150 3804 5430 7143 8133 9760
0851 2161 3929 5531 7207 8343 9978
1043 2213 3998 5550 7210 8583
1083 2386 4121 5562 7531 8702
1143 2413 4185 5668 7618 8774
1172 2464 4244 5711 7636 8926
1362 2473 4381 5731 7714 8974

# అంతరిక్షంలోకి 'అగ్ని బాణ్'

>> ప్యాడ్ (ఎఎల్‌పి-1) పేరుతో ప్రైవేటు ప్రయోగ వేదిక నిర్మించుకున్నారు. వారే సొంతంగా మిషన్ కంట్రోల్ సెంటర్‌ను కూడా రూపొందించుకున్నారు. అయితే మిగతావన్నీ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సమకూర్చిన వ్యవస్థలే. ఇన్ స్పేస్ ద్వారా ఇటీవల నూతన ఇండియన్ స్పేస్ పాలసీని ప్రవేశపెట్టిన తర్వాత కొన్ని మార్గదర్శకాలకు అనుకూలంగా ప్రైవేటు పెట్టుబడులు, వారికి ప్రోత్సాహాన్ని ఇచ్చే క్రమంలో ఇటువంటి స్టార్టప్‌లకు భారత్ అనుకూలంగా మారింది. గురువారం ఉదయం సరిగ్గా 7.15 గంటలకు శ్రీహరికోటలోని బంగాళాఖాతం తీరం వద్ద నిర్మించిన ప్రైవేటు లాంచ్ ప్యాడ్ నుంచి అగ్నిబాణ్ రాకెట్ అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. ఈ ప్రయోగానికి ఈ సారి ఎటువంటి ప్రచార ఆర్భాటాలు లేవు. కనీసం టెలివిజన్ ప్రత్యక్ష ప్రసారం కూడా లేకుండా రాకెట్‌ను విడిచిపెట్టారు. అందుకు కారణం.. గతంలో నాలుగుసార్లు ఈ అగ్నిబాణ్ ప్రయోగం ఆఖరి క్షణాల్లో నిలిచిపోవడమే. రెండురోజుల క్రితం కూడా అన్ని ఏర్పాట్లు చేసుకున్న తర్వాత ప్రయోగాన్ని ఆపేశారు. ఈ సారి గురితప్పకుండా ఈ రాకెట్‌ను విడిచిపెట్టారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు, ఇన్‌స్పేస్ అధికారులు, అగ్నికుల్ కాస్మోస్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. వీరిలో ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్, ఇన్‌స్పేస్ ఛైర్మన్ పవన్‌కుమార్ గోయంక తదితరులు ఆన్‌లైన్ ద్వారా వీక్షించారు. ప్రయోగ విజయం తర్వాత కేంద్రమంత్రి రాజచంద్రశేఖర్ ఇస్రోను, ప్రైవేటు సంస్థను కొనియాడారు.

**దేశం గర్వించదగ్గ ఫీట్ ఇది - మోడీ**

భారతదేశం గర్వించదగ్గ అద్భుతమైన ఫీట్‌గా అగ్నిబాణ్ ప్రయోగాన్ని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. భారతదేశ యువ శక్తికి ఇది ఒక ఉదాహరణగా ఆయన చెప్పారు. భవిష్యత్‌లో అంతరిక్ష పరిశోధనలకు ఈ ప్రయోగం మరింత ఊతమిస్తుందన్నారు. మన దేశానికి సంబంధించి ఇది తొలి ప్రైవేటు లాంచ్ ప్యాడ్ కాగా, దీనికి మన తెలుగు నేల తిరుపతి జిల్లా శ్రీహరికోట వేదిక కావడం విశేషం. కాగా అగ్నిబాణ్ ప్రయోగ విజయంతో ఇక ముందు కారుచౌకగా రాకెట్లు రూపొందించి ఉపగ్రహాలను అంతరిక్షంలోని తక్కువ కక్ష్యలో ప్రవేశపెట్టడానికి దారులు ఏర్పడ్డాయి. అతి తక్కువ సమయంలోనే ఇటువంటి రాకెట్లు నిర్మించుకునే అవకాశం ఉంది. వీటి ద్వారా 300 కిలోల బరువు ఉన్న తేలికపాటి ఉపగ్రహాలను ప్రయోగించుకోవడానికి అవకాశం ఉంది. గురువారం జరిగిన ప్రయోగం దాదాపు రెండు నిమిషాల పాటు సింగిల్ స్టేజిలోనే పూర్తయింది. రాకెట్‌లో ఒక్క దశ మాత్రమే ఉన్న కారణంగా అది నిర్దేశించిన మేరకు వేగంగా అంతరిక్షంలోకి పయనించింది. ఇందులో ఎటువంటి పేలోడ్లు అమర్చకుండా ఈ సారి ప్రయోగించారు. భవిష్యత్‌లో ఈ రాకెట్ ప్రయోగ సమయం, వేగం, గమనం వంటివి నిర్దేశించి ఉపగ్రహాలను అమర్చి ప్రయోగించే అవకాశం ఉంది. ఇస్రో కూడా సంపూర్ణంగా ఇటువంటి సరికొత్త రాకెట్ల నిర్మాణానికి తన వంతు సహకారం అందించే అవకాశం ఉంది. అగ్నికుల్ కాస్మోస్ వారు మొట్టమొదటి సబ్ ఆర్బిటల్ టెక్నాలజి డెమానుస్ట్రేటర్ పరీక్షను ఈ ప్రయోగం ద్వారా విజయవంతం చేయడం శ్రీహరికోటలోను శాస్త్రవేత్తలు సంబరాలలో ఉన్నారు.


గురువారం విద్యానగర్‌లో చుక్కా రామయ్యను ఇంటికి వెళ్లి పరామర్శించిన సిఎం రేవంత్

## చుక్కా రామయ్యను పరామర్శించిన సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 30 ప్రభాతవార్త:** ప్రముఖ విద్యావేత్త చుక్కారామయ్యను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి గురువారం సాయంత్రం నల్లకుంట విద్యానగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గత కొంత కాలంగా చుక్కారామయ్య అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితిపై ఆరా తీశారు. జూన్ 2న జరగబోయే తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలకు హాజరు కావాలని సిఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా ఆహ్వానించారు. అంతకుముందు చుక్కారామయ్యను సిఎం రేవంత్‌రెడ్డి శాలువాతో సన్మానించి సత్కరించారు. నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. సిఎం వెంట ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపి మల్లు రవి, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ నేత మోతె రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గీతానికి ఆమోదం

>> సుఖేందర్‌రెడ్డి,అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు,జూపల్లి కృష్ణారావు,సీతక్క,కొండా సురేఖతో పాటు మాజీ మంత్రి జానారెడ్డి,ప్రొఫెసర్ కోదండరామ్‌తో పాటు కవి అందెశ్రీ,సంగీత దర్శకులు కీరవాణి,సిపిఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు ఎంపీలు,ఎమ్మెల్యేలు, తెలంగాణ బిల్లును ఆమోదించినప్పుడు పార్లమెంట్ సభలో ఉన్న మాజీ ఎంపీలు,ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్ర గీతంతో పాటు రాష్ట్ర అవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకల నిర్వహణపై చర్చించారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని రెండు వర్షన్లలో తయారు చేశారు. 2.30 నిమిషాల నిడివితో ఒక వర్షన్ రూపొందించారు. 13.30 నిమిషాల నిడివితో పూర్తి వర్షన్ రూపొందించారు. ప్రభుత్వకార్యక్రమాలలో ఆలపించేందుకు వీలుగా పూర్తి గేయంలో ఉన్న మూడు చరణాలతో రెండున్నర నిమిషాల నిడివితో సంక్షిప్త గేయం ఉంటుందని సిఎం ప్రకటించారు. ఈ రెండింటినీ రాష్ట్ర గీతంగానే పరగణిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కీరవాణి సంగీత సారథ్యంలోని యువ గాయనీ గాయకుల బృందం ఆలపించిన ఈ గీతం అందరినీ అలరించింది.

తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా తమ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టిందని,అందులో భాగంగానే రాష్ట్రానికి సంబంధించిన సంక్షిప్త రూపం టిఎస్‌ను టిజిగా మార్చినట్లు సిఎం తెలిపారు. వాహనాల రిజిస్ట్రేషన్ నెంబర్లతో పాటు అని ప్రభుత్వ సంస్థలు టీజీగా మార్పు చేశామన్నారు. కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయం మేరకే రాష్ట్ర గీతాన్ని ఆమోదించటం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం అధికారిక చిహ్నం,తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చాలని నిర్ణయం జరిగిందని సిఎం చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కళకారుల నుంచి దాదాపు 500 నమూనాలు తమకు అందినట్లు సిఎం చెప్పారు. ఇంకా నమూనాలన్నీ చర్చల దశలోనే ఉన్నాయని, చిహ్నానికి సంబంధించిన తుది రూపమేదీ ఇంకా ఖరారు కాలేదని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించి కూడా తుది నిర్ణయమేదీ జరగలేదని, కళాకారులు వివిధ నమూనాలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. కొత్త చిహ్నం,తెలంగాణ తల్లి విగ్రహాలకు సంబంధించి అపోహలు,తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా తెలంగాణ ప్రతిష్ఠను ఇనుమడించేలా,భావి తరాలకు స్ఫూర్తి దాయకంగా ఉండేలా తమ కార్యాచరణ ఉంటుందని చెప్పారు. మొత్తం మీద తెలంగాణ అధికారిక చిహ్నం ఆవిష్కరణ వాయిదా పడింది. తొలుత జూన్ 2న నూతన అధికారిక చిహాన్ని విడుదల చేయాలని భావించిన ప్రభుత్వం,దీనిపై మరింత సంప్రదింపులు జరపాలని నిర్ణయం తీసుకుంది. కాకతీయ కళాతోరణం, చార్మినార్ తొలగించి ఆ స్థానంలో అమరవీరుల స్థూపం, బతుకమ్మతో కొత్త చిహ్నం ఖరారు చేసే దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ప్రచారం జరిగింది. బిఆర్ఎస్ ఆందోళన చేపట్టగా, వివిధ వర్గాల నుంచి సుమారు 200కు పైగా సూచనలు వచ్చాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న తెలంగాణ అధికారిక రాచరికపు గుర్తులున్నాయని, వాటిని తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం మొదట్లో నిర్ణయించింది. దీంతో కొత్త అధికారిక చిహ్నం కోసం ఇప్పటికే చిత్రకారుడు రుద్ర రాజేశంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలుమార్లు చర్చించారు. అయితే మరిన్ని చర్చల తర్వాతే అధికారిక చిహ్నం ఖరారు చేయాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయానికి వచ్చింది. అధికారిక చిహ్నం,తెలంగాణ తల్లి విగ్రహంపై ఇంకా స్పష్టత రాలేదు. జూన్ 2న జరిగే తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర అధికారిక గీతాన్ని మాత్రమే ఆవిష్కరించనున్నారు.

# చిహ్నంపై బిఆర్ఎస్ నిరసన

>> ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే చార్మినార్ ఎంతగానో ప్రసిద్ధి గాంచిందని,లోగో నుంచి చార్మినార్,కాకతీయ తోరణాన్ని తొలగించడమంటే మూర్ఖపు నిర్ణయమేనని తెలిపారు.ఎన్నో పోరాటాలు,త్యాగాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని,పదేళ్లలో తెలంగాణ రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి సాధించిందని ఆయన తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందని,లోగో నుంచి చార్మినార్‌ను తొలగించడమంటే హైదరాబాద్‌ను అవమానించడమేనని ఆయన విమర్శించారు.ఉద్దేశ్య పూర్వకంగానే రాజముద్రను మార్పు చేస్తోందని,కాకతీయుల కళా తోరణాన్ని ఎలా తొలగిస్తారని కేటీఆర్ ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదని,రైతులకు విత్తనాలు ప్రభుత్వం అందించాలని,మహిళలకు ఇస్తామన్న 2500 రూపాయలు,వృద్ధులకు అందజేస్తామన్న 4000 వేల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలని కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చార్మినార్,కాకతీయుల తోరణంను తొలగించటాన్ని బిఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తున్నదని ఆయన తెలియజేశారు.ఈ విషయంలో అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని కేటీఆర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్,మాగంటి గోపీనాథ్,మాజీ మంత్రులు రాజయ్య,పొన్నా లక్ష్మయ్య,హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీకాంత్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 31-05-2024, శుక్రవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
అష్టమి ఉ.9.39
శతభిష ఉ.6.13, పూర్వాభాద్ర తె.4.48
వర్జ్యం మ.12.14-1.44
దు.ఉ.8.18-9.10
2) మ.12.40-1.32
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** ఆకస్మిక ధనలాభం పొందుతారు. పాత మిత్రులు నుండి కీలక సమాచారం అందుతుంది.

**వృషభం :** పనులలో జాప్యం జరిగినా సన్నిహితుల సహాయంతో పూర్తి చేస్తారు.

**మిథునం:** దీర్ఘకాలిక ఋణాలు తీరి ఊరట చెందుతారు. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది.

**కర్కాటకం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**సింహం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. పనులు నిదానంగా సాగుతాయి.

**కన్య :** విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి.

**తుల :** పనులలో ఏర్పడిన ఆటంకాలు తొలగుతాయి. సోదరులతో ఏర్పడిన ఆస్తి వివాదాలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం:** వ్యవహారాలలో పురోగతి సాధిస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది.

**ధనుస్సు:** ఉద్యోగ, వివాహ యత్నాలు సానుకూలం. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. వస్తు సేకరణ.

**మకరం:** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. ఆరోగ్య సమస్యలు తీరి ఊరట చెందుతారు.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. నూతన వ్యాపారాలు ప్రారంభించి విజయవంతంగా పూర్తి చేస్తారు.

**మీనం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థిక ప్రగతి సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# లోయలో పడిన బస్సు

>> యాత్రీకులను ఈ బస్సు తీసుకువస్తోంది. జమ్ముకాశ్మీర్‌లోని రైసీజిల్లాలో ఉన్న శివ్‌ఖోరి మందిరం సందర్శనకు భక్తులతో వెళుతుండగా ఈప్రమాదం జరిగింది. గాయాల పాలయినవారిని జిల్లా ఆసుపత్రికి తరలించారు.తీవ్రగాయాలపాలయినవారిని జమ్ములోని ప్రభుత్వ వైద్యకళాశాల ఆసుపత్రికి తరలించారు. అధికారుల అంచనాలప్రకారం మృతుల సంఖ్య మరింతపెరుగుతుందని, తీవ్రగాయాలపాలయినవారిపరిస్థితి కొంతమేర విషమంగా ఉన్నట్లుచెపుతున్నారు. పోలీస్ ఉన్నతాధికారులు, రెవెన్యూ ఉన్నతాధికారులు స్పాట్‌కు చేరుకుని పరిస్థితినఅ ంచనావేసారు. అంతేకాకుండా సహాయక చర్యల్లో స్థానికులను కూడా భాగస్వాములనుచేసి ముమ్మరం చేసారు. జమ్ముకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా ఈ ప్రమాదం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు.బస్సు ప్రమాదం హృదయ విదారకమని, మృతులకు శాంతిచేకూరాలని ఆభగవంతుడిని ప్రార్థిస్తున్నానని, గాయాల పాలయిన క్షతగాత్రులు సత్వరమే కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అధికార యంత్రాంగంశాయశక్తులా పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని, మృతుల కుటుంబాలను ఆదుకుంటుందని, క్షతగాత్రులకు వైద్యసహాయం అందిస్తామని ప్రకటించారు.

# వేడుకలకు తప్పకరండి

>> కార్యక్రమంలో పాల్గొనాలని లేఖలో పేర్కొన్నారు. కెసిఆర్‌ను స్వయంగా కలిసి రాష్ట్ర ఆవిర్భావ కార్యకమంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందించేందుకు కెసిఆర్ సిబ్బందితో చర్చలు జరుపుతున్నారు. గజ్వేల్ ఫామ్‌హౌస్‌లో కెసిఆర్ ఉన్నారని సిబ్బంది తెలిపారు. అక్కడకు వెళ్లి స్వయంగా ఆహ్వాన పత్రిక,లేఖను అందించేందుకు హర్కర వేణుగోపాల్‌చ, డైరెక్టర్ అరవింద్‌సింగ్ ప్రయత్నిస్తున్నారు. కెసిఆర్ సమయం ఇవ్వగానే వారు వెళ్లి కలువనున్నారు.

# రుతుపవనాలు

>> అప్పుడు కూడా బంగాళా ఖాతంలో నైరుతి ఆగమనానికి ముందు మోరా తుపానున ఏర్పడింది. దీనితో ఒకేసారి కేరళ, ఈశాన్యరాష్ట్రాలను నైరుతి తాకింది. రుతుపవనాలప్రభావంతో కేరళలోని పలు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. అటు తమిళనాడులోని పలుప్రాంతాల్లో చిరుజల్లులు పడుతున్నాయి. రానున్న కొద్దిరోజుల్లో ఇవి తెలుగు రాష్ట్రాలకు విస్తరించనున్నట్లు వాతావరణశాఖ తెలిపింది. వాయవ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలాప్రాంతాల్లో సాధారణంకంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. 1951 నుంచి 2023 వంకూ ఎల్‌నినో తర్వాత లానినా వచ్చిన సందర్భాల్లో భారత్‌లో 9సార్లు మంచి వర్షాలు కురిసాయి.అందుకు అనుగుణంగానేఈ ఏడాది రుతుపవనాల కదలిక ఉందని వివరించింది.

# కోమాలో ఉన్న భర్త ఆస్తిని అమ్మడానికి భార్యకు అనుమతి

## మద్రాసు హైకోర్టు ఉత్తర్వు

**చెన్నై, మే 30:** కోమాలో ఉన్న భర్త ఆస్తి విక్రయించేందుకు భార్యకు హక్కు ఉందని మద్రాసు హైకోర్టు ఉత్తర్వు ఇచ్చింది.



అనారోగ్యంతో బాధపడుతూ కోమాలోకి వెళ్లిన భర్త ఆస్తులకు తనను గార్డియన్‌గా నియమించాలని కోరుతూ చెన్నైకి చెందిన శశికళ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని పరిశీలించిన సింగిల్‌బెంచ్ జడ్జి అందుకు చట్టంలో స్థానం లేదని, పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించి సివిల్ కోర్టును ఆశ్రయించాలని ఉత్తర్వు ఇచ్చారు. దీనిపై శశికళ అప్పీల్‌కు వెళ్లగా జస్టిస్ స్వామినాథన్, జస్టిస్ బాలాజీల ధర్మాసనం విచారిం చింది. చట్టంలో ఏమార్గం లేకపోయినా సంరక్షకురాలు అనేలా కోర్టు ఉత్తర్వులు ఇవ్వవచ్చు అని గతంలో కేరళ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ధర్మాసనం ఈ సందర్భంగా గుర్తు చేసింది. భర్త ఆస్తుల నిర్వహణకు భార్యకు అనుమ తిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. సింగిల్‌జడ్జి ఉత్తర్వులను కొట్టి వేసింది. శశికళను తన భర్త శివకుమార్‌కు గార్డియన్‌గా నియమించి, రూ. కోటి విలువైన ఆస్తిని విక్రయించేందుకు అనుమతించింది. అందులో రూ.50 లక్షలు శివ కుమార్‌పై ఫిక్స్‌డ్ డిపాజిట్‌చేసి వచ్చే వడ్డీ ఉపయోగించుకోవచ్చని తెలిపింది.

# ప్రారంభమైన టెట్ పేపర్-1 పరీక్షలు

### మొదటిరోజు 83.59 శాతం హాజరు
### ముగిసిన పేపర్-2 పరీక్షలు
### జూన్ 2 వరకు కొనసాగింపు

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)- 2024 పరీక్షల్లో భాగంగా పేపర్-2 పరీక్షలు బుధవారంతో ముగియగా.. గురువారం నుంచి పేపర్-1 పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 20 నుంచి టెట్-2024 పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. 20 నుంచి 24 వరకు పేపర్-2 పరీక్షలు జరగగా.. రాష్ట్రంలో సోమవారం(మే 27) నల్గొండ-వరంగల్-ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నేపథ్యంలో 25, 26, 27 తేదిల్లో టెట్ పరీక్షలకు విశ్రాంతినిచ్చారు. మంగళవారం తిరిగి టెట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి.. బుధవారంతో పేపర్-2 పరీక్షలు ముగిశాయి. గురువారం నుంచి పేపర్-1 పరీక్షలు ప్రారంభమయ్యాయి. జూన్ 2 వరకు పేపర్-1 పరీక్షలు జరగనున్నాయి.

రాష్ట్రంలోని 11 జిల్లా కేంద్రాల్లో టెట్ ఆన్‌లైన్ పరీక్షలను నిర్వహిస్తున్నారు. టెట్-2024కి 2,86,386 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో పేపర్-1కి 99,958 దరఖాస్తులు రాగా.. పేపర్-2కి 1,86,428 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు 48,582 మంది దరఖాస్తు చేసుకున్నారు. గురు వారం జరిగిన పేపర్-1 పరీక్షకి 83.59 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్లు టెట్-2024 కన్వీనర్ రాధారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్‌ని 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించారు. గురువారం జరిగిన రెండు సెషన్‌లలో పేపర్-1పరీక్షను నిర్వ హించారు. ఉదయం సెషన్‌కి 58 కేంద్రాల్లో 15,616 మందిని కేటాయించగా వారిలో 13,351 మంది హాజరయ్యారు. మొదటి సెషన్‌కి 85.50 శాతం మంది హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్ 59 కేంద్రాల్లో నిర్వహించగా .. 15,691 మందిని కేటాయించగా.. వారిలో 12,818 మంది పరీక్షలకు హాజరయ్యారు. రెండో సెషన్‌కి 81.69 శాతం మంది హాజరయ్యారు. ఓవరాల్‌గా పేపర్-1కి 31,307 మందికి గాను వారిలో 26,169 మంది హాజరు కాగా.. మరో 5138 మంది హాజరు కాలేదు. మొత్తంగా పేపర్-1కి 83.59 శాతం మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు.

# న్యాయవాదుల సంక్షేమ బీమాకు రూ.7 కోట్లు మంజూరు

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** తెలంగాణ న్యాయవాదుల ఆరోగ్య సంక్షేమానికి గానూ రూ.7 కోట్లు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి (సెక్రెటరీ) ఆర్.తిరుపతి గురువారం జీవో విడుదల చేశారు. 2024-25 సంవత్సరానికి బడ్జెట్ ప్రతిపాద నలో భాగంగా న్యాయవాదుల ఆరోగ్య, ప్రమాద భీమాలకు గాను ఈ మొత్తాన్ని కేటాయిస్తున్నట్లు ఉత్తరువులో పేర్కొన్నారు. ఈ నగదు మొత్తాన్ని రాష్ట్ర అడ్వొకేట్ సంక్షేమ ట్రస్ట్ ఎస్‌బీఐ బ్యాంకు ఖాతాకు జమ చేయవలసినదిగా ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. న్యాయవాదుల సంక్షేమ భీమా మంజూరవ్వడంతో హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్, న్యాయవాది బి.కొండారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఈ భీమా విషయంలో గతంలో ప్రతిపాదనకు వచ్చిన రూ.100కోట్ల మొత్తకై డిమాండ్ చేశారు. ఇటీవలె న్యాయవాదుల ఇన్సురెన్స్ డబ్బును పెంచాలంటూ అడ్వకేట్ సంక్షేమ ట్రస్టు చైర్మన్ ఏ.సుదర్శన్ రెడ్డిని విన్నవించిన విషయం తెలిసిందే.

# పూరీజగన్నాథ వేడుకల్లో అపశ్రుతి

### బాణాసంచా పేలి ముగ్గురు మృతి, 33 మందికి గాయాలు



**పూరి (ఒడిశా), మే 30:** పూరి జగన్నాథుడి చందన్ జాత్ర వేడుకల సందర్భంగా మందుగుండు సామగ్రి పేలడంతో ముగ్గురు వ్యక్తులు మరణించారు. మరో 33 మందికి తీవ్ర గాయాల య్యాయి. మృతుల్లో ఒకమైనర్ కూడా ఉన్నారు. ఈ పేలుడులో తీవ్రంగా గాయపడిన ఒక బాలుడు ఎస్‌సిబి మెడికల్‌కళాశాలలో చికిత్స పొందుతూ చనిపోయాడు. మరో ఇద్దరు కూడా భువనేశ్వర్ లోని ప్రైవేటు ఆసుపత్రుల్లో మృతిచెందారు. జగన్నాథుడి చందన్‌జాత్రను వీక్షించేందుకుగాను వందలాదిమంది నరేంద్ర పుష్కరిణి వద్ద గుమికూడారు. ఈ వేడుకల్లో బాణాసంచా కాల్చడం సాంప్రదాయంగా వస్తోంది. హటాత్తుగా పేలుతున్న మందుగుండు సామగ్రినుంచి ఒక నిప్పురవ్వ పేలుడు సామగ్రి నిల్వలపై పడి భారీ పేలుడుకు దారితీసిందని పూణె ఎస్‌పి పినాక్ మిశ్రా వెల్లడించారు. ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారిని పరా మర్శించారు. వారికి అందుబాటులో ఉన్న అత్యుత్తమ చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు. గాయాలపాలయిన వారు సత్వరమే కోలుకోవాలని నవీన్ ఆకాక్షించారు. ఒడిశా ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌కుమార్‌జెనా, ఖుర్దాకలెక్టర్ చంచల్ రాణా, ఆరోగ్యశాఖ కార్య దర్శి శాలిని పండిట్‌లు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితు లను పరామర్శిం చారు. మొత్తం 36 మంది రోగులను వివిధ ఆసుపత్రుల్లోచేర్పించారు. వీరిలో ఆరుగురిని చికిత్స అనంతరం డిశ్చార్జి చేసారు. ముగ్గురు చనిపోగా మరో 27 మంది ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు జెనా చెప్పారు. పూరిలోని తొమ్మిదిప్రైవేటు ఆసుపత్రుల్లో వీరిని చేర్పించారు. ప్రభుత్వమే వీరికి అయ్యే చికిత్స ఖర్చు మొత్తం భరిస్తుందని ప్రధాన కార్యదర్శి చెప్పారు. బాణాసంచాను ఎలాంటి అనుమతులు లేకుండా పేల్చారని ఇందుకు సంబంధించి కఠినచర్యలు తప్పవని ప్రధాన కార్యదర్శి అన్నారు.

# దోస్త్-2024 రిజిస్ట్రేషన్, వెబ్‌ఆప్షన్లకు గడువు పెంపు

### జూన్ 1 వరకు రిజిస్ట్రేషన్లు, 2 వరకు వెబ్‌ఆప్షన్లు
### రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో.. డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్ లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2024 దరఖాస్తులను జూన్ 1 వరకు అవకాశం కల్పిం చారు. మే 29 వరకు ఉన్న ఫేజ్-1 రిజి స్ట్రేష న్లను పెంచినట్టు తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6 నుంచి ఫేజ్-1లో భాగం గా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తు న్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమకు ఏ కాలేజీలో సీటు కావాలో కోరుకుంటూ ఇచ్చే వెబ్ ఆప్షన్లను ఈ నెల 20 30 వరకు ఇవ్వగా.. దానిని కాస్త జూన్ 2 వరకు పెంచినట్టు ప్రకటనలో తెలిపారు.

ఈ యేడాది దోస్త్-2024 ద్వారా మొదటి విడతల్లో అడ్మిషన్ల ప్రక్రియను మే 6 నుంచి ప్రారంభించారు. జూన్ 1 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. మొదటి విడత సీట్ల కేటాయింపు జూన్ 03న చేపట్టి.. జూన్ 4 నుంచి 10 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్‌కు అవకాశమిచ్చారు. జులై 8 నుంచి డిగ్రీ మొదటి సంవత్సరం క్లాసులను ప్రారంభించనున్నారు. డిగ్రీ మొదటి సంవత్స రంలో బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ, బీబీఎంలలో అడ్మిషన్లు ఇవ్వనున్నారు. రాష్ట్రం లోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాల మూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, మహిళా యూనివర్సిటీల్లో అడ్మిషన్లను దోస్త్ ద్వారా చేపట్టనున్నారు. మొదటి విడతలో రూ. 200తో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. రాష్ట్రంలోని 1066 డిగ్రీ కాలేజీల్లో 4,49,449 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

# తెలుగు రాష్ట్రాలకు తొలి వందేభారత్ స్లీపర్ రూట్ ఖరారు



వందే భారత్ ట్రైన్ (ఫైల్)

**హైదరాబాద్ (తార్నాక), మే 30 , ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాల్లో వందే భారత్‌కు రోజు రోజుకు విశేషఆధరణ పెరుగుతుంది. అందుకనుగుణంగా రైల్వే డిపార్ట్‌మెంట్ రైల్లో మార్పులను చేస్తోంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో నాలుగు వందే భారత్ రైళ్లునడుస్తున్న విషయం తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో లభిస్తున్న ఆక్యుపెన్సీ రేషితో కొత్త సర్వీసులను ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు. అందులో భాగంగా వందే భారత్ స్లీపర్ రైళ్లను అందుబాటులోకి తెచ్చేందుకు రైల్వే అధికారులు కసరత్తు చేస్తున్నారు. వందేభారాత్ స్లీపర్ తొలి విడతలోనే సికింద్రాబాద్..పూణే మధ్య అందు బాటులోకి రానుంది. వందేభారత్ స్లీపర్ సర్వీసులను అందుబాటులోకి తెచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈ రైళ్ల తొలి విడత ఖరారులో తెలుగు రాష్ట్రాలను కేటాయించేలా నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే నుంచి రైల్వే బోర్డు ప్రతిపాదనలు కోరింది. దీంతో రద్దీ మార్గంగా ఉన్న సికింద్రాబాద్.... పూణే మార్గంలో కేటాయించాల్సిందిగా అధికా రులు కోరారు. ఈ మార్గంలో ప్రస్తుతం సూపర్ ఫాస్ట్ సర్వీసులు నడుస్తున్నాయి. ప్రయాణీకుల నుంచి వస్తున్న డిమాండ్ మేరకు ఈ మార్గంలో వందే భాతర్ స్లీపర్ కెటాయిస్తే ఆక్యుపెన్సీ పెరుగుతుందని అధికారులు నేవిదిక ఇచ్చారు. ప్రస్తుతం ఈ మార్గంలో ప్రయాణం చేస్తున్న వారి సంఖ్యను అధికారులు వివరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో నడుస్తున్న సికింద్రాబాద్....విశాఖ, విజయవాడ....చెన్నై, కాచిగూడ.... యశ్వంత్‌పూర్, సికింద్రాబాద్.... తిరుపతి వందే భారత్ రైళ్లు వంద శాతం అక్యుపెన్సీ తో నడుస్తున్నాయి. ప్రస్తుతం సికింద్రాబాద్....పూణే మధ్య వందేభారత్ స్లీపర్ అందుబాటులోకి వస్తే ప్రయాణికులకు మరింత సమయం కలిసి రానుంది. వందేభారత్ రెగ్యులర్ రైల్లు కేటాయించాలని గతంలోనే భావించినప్పటికి దూర ప్రయాణం కావటంతో స్లీపర్ క్లాస్ వచ్చే వరకు వేచి చూడాలని నిర్ణయించారు. ఇప్పుడు వందేభారత్ స్లీపర్ తొలివిడత కేటాయింపుల్లోనూ ఈ రైలు అందుబాటులోకి రానుంది.

# ఇంటర్ స్పాట్‌ను వాయిదా వేయాలి

### ఇంటర్ బోర్డు కార్యదర్శికి టిఐజిఎల్‌ఎ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నందున.. జూన్ 1 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ స్పాట్ వాల్యూయేషన్‌ను వాయిదా వేయాలని తెలంగాణ ఇంటర్మీడియట్ గవర్నమెంట్ లెక్చ రర్స్ అసోసియేషన్(టీఐజీఎల్‌ఏ) ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శికి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామకృష్ణ గౌడ్ విజ్ఞప్తి చేశారు. జూన్ 2 తెలంగాణ అవతరణ దినోత్సవంతోపాటు జూన్ 4న సార్వత్రిక ఎన్నికల లెక్కింపు ఉన్నందున జూన్ 5 నుంచి ఇంటర్ స్పాట్ వాల్యూయేషన్‌ను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గత ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మాసాల్లో జరిగిన ప్రాక్టికల్, మార్షిక మరియు స్పాట్ వాల్యూయేషన్ విధుల్లో పాల్గొన్న బాయ్స్, ఉద్యోగులకి నేటికి ఆడిట్ నెపంతో రెమ్యూనరేషన్ టీపీ మరియు డీఏ చెల్లించలేదన్నారు.

ఉద్యోగులకు రెమ్యూన ంషన్‌ను చెల్లించడానికి తగిన ఏర్పాటు చేయాలని.. లేకపోతే విధిలేని పరిస్థితుల్లో టిగ్లా, టిప్స్ అధ్వర్యంలో స్పాట్ వాల్యూయేషన్ కేంద్రాల్లో, కాలేజీల్లో, డైకర్టర్ ఆఫ్ ఇంటర్మీ డియట్ దగ్గర, ఇంటర్ బోర్డు దగ్గర నిరసన తెలియజేయాలని నిర్ణయించినట్టు వారు తెలి పారు. అయితే మూల్యాంకన తేదిలను జూన్ 1 నుంచి కాకుండా జూన్ 5 నుంచి ప్రారంభి స్తున్నట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి ఉత్తర్వు లిచ్చిన సంఘం నాయకులు తెలిపారు.

# ఆ భవనాలు మరికొన్నాళ్లు కొనసాగించండి

### తెలంగాణకు ఎపి సర్కార్ లేఖ
### స్వాధీనం చేసుకోవాలని అంతకుముందే సిఎం ఆదేశాలు

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** విభన చట్టం-2014 ప్రకారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు పదేళ్ల పాటు ఉమ్మడి రాజధానిగా కొనసా గుతున్న హైదరాబాద్ జూన్ 2వ తేదీతో అది పూర్తవుతోంది. ఈ నేపథ్యంలో హైదరా బాద్‌లోని ఎపికి చెందిన భవనాలను స్వాధీనం చేసుకోవాలని టిజి ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా, ఎపి సర్కార్ మాత్రం ఆ భవనాలను మరి కొన్నాళ్ల పాటు తమకే కొనసాగించాలని కోరుతోంది. ఈ మేరకు ఎపి నుండి ఇప్పటికే టిజికి లిఖిత పూర్వకంగా లేఖ వచ్చింది. అయితే దానిపై తెలంగాణ ప్రభుత్వం ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. కాగా 2014 జూన్ 2వ తేదీన అప్పటి ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాన్ని విభజించి తెలంగాణ రాష్ట్రంగా ఏర్పాటు చేసింది. తదుపరి మిగిలిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పాలన పూర్తిగా అక్కడకు తరలిన తర్వాత హైదరా బాద్‌లో ఆ రాష్ట్ర అవసరాల కోసం 10 ఏళ్ల పాటు ఉమ్మడి రాజధాని సమయంలో కొన్ని భవనాలను విభజన కమిటీ కేటాయించింది. ప్రధానంగా లక్డీకపూల్‌లో పోలీసు విభాగానికి చెందిన సిఐడి కార్యాలయ భవనంతో పాటు, రాజ్‌భవన్ రోడ్‌లో ఉన్న లేక్ వ్యూ అతిధి గృహం, ఆదర్శ నగర్‌లోని హెర్మిటేజ్ కాంప్లెక్స్ తదితర వాటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అవసరాల కోసం కేటాయింపులు జరిపింది. ఈ భవనాలన్నీ ఇప్పటి వరకూ పూర్తిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధీనంలోనే ఉన్నాయి. మంత్రులు, ఇతరులు, అధికారుల అవసరాల కోసం వాటిని ఉపయోగిస్తున్నారు. ఇక హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణా కమిషన్ కార్యాలయాన్ని ఇటీవలే కర్నూలుకు తరలించారు. జూన్ 2వ తేదీతో పదేళ్ల కాలం పూర్తవుతు న్నందున ఉమ్మడి రాజధాని అంశం కనుమరుగవుతుంది. దీంతో హైదరాబాద్‌లో ఎపికి కేటాయించిన ఈ భవనాలన్నింటినీ స్వాధీనం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల అధికారులను ఆదేశించారు. అయితే తాజాగా ఈ భవనాలను మరికొన్నాళ్ల తమకు అందుబాటులో కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విజ్ఞప్తిపై తెలంగాణ సర్కార్ ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు.

# మహిళా సంఘాల ఆర్థిక బలోపేతమే సర్కారు ధ్యేయం

### త్వరలో మహిళా శక్తి పాలసీ.. నాణ్యతే కొలమానం
### రాష్ట్ర పంచాయతీ, గ్రామీణాభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా



**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం కటుబడి ఉందని ఆ దిశగా మహిళా సంఘా లను మెరుగైన శిక్షణ కల్పిస్తున్నామని రాష్ట్రపంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తా నియా అన్నారు. గురువారం ఆత్మకూరు ఎస్ మండలంలో మహిళా స్వశక్తి కుటు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్, అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంకతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఏక రూప దుస్తులు అందించే లక్ష్యంతో రాష్ట్రంలో 70లక్షల జతల దుస్తులు కుట్టిచ్చే బాధ్యతలను మహిళా సంఘాలను అప్పగించామని అన్నారు. అన్ని జిల్లాలో 45 రోజుల్లో మహిళా స్వశక్తి కుట్టు కేంద్రాల ద్వారా ఎంతో బాధ్యతాయుతంగా దుస్తులు నాణ్యతతో సిద్ధం చేస్తున్నారని, సూర్యాపేట జిల్లాలో పర్యటించడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో దుస్తులు ప్రైవేటు సంస్థలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సంఘాల ఆధ్వర్యంలో కుట్టు కేంద్రాలలో ఒక్కోక్క మహిళా రోజుకు ఏడు జతలు అందిస్తున్నారని తెలిపారు. మహిళలను అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వ పరంగా మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాలలో మహిళ కమిటీలు చేపట్టామని త్వరలో మహిళా పాలసీ చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మండలంలో కట్టింగ్ మిషన్లు అందించడం జరుగుతుందని ఇకపై ప్రతి పనిలో మహిళా సంఘాలకు చేయూత కల్పించనున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ వంటి నగరాల్లో మహిళలకు మెరుగైన శిక్షణ ఇచ్చి రెడిమేడ్ దుస్తులలో చేయూత కల్పించడం జరుగుతుందన్నారు. మహిళలు కుదుతున్న తీరును పరిశీలించి జిల్లాలో 74 శాతం పూర్తి చేసేందుకు మహిళలను, జిల్లా యాంత్రాంగాన్ని అభినందించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం మేరకు జిల్లాలో 23 మండలాల్లో గల 783 ప్రభుత్వ పాఠశాలలో 43245 విద్యార్థుల దుస్తులకు 62 ప్రాంతాలలో 721 మహిళా సంఘాల సభ్యులచే ఇప్పటి వరకు 31940 మంది విద్యార్థులకు దుస్తులు సిద్ధం చేశామన్నారు. మిగిలిన దుస్తులు నిర్దేశించిన సమయం లోపు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం నాణ్యమైన దుస్తులు అందిస్తున్నామని, ప్రతి విద్యార్థి పాఠశాలల పున: ప్రారంభం నుంచి నూతన దుస్తులు ధరించి వచ్చే విధంగా అన్ని పాఠశాలలు ప్రధానోపాధ్యాయులకు సూచనలు జారీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ మధుసూదన్ రాజు, సిఈఓ అప్పారావు, డిఈఓ అశోక్, ఏపిడి సురేషన్ కుమార్, ఎంపిడిఓ, ఎంపిఓ సంజీవ్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనుల్లో బయటపడిన పురాతన వెండి నాణేలు

**చేర్యాల (మద్దూరు), మే 30, ప్రభాతవార్త:** సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం నర్సాయపల్లి గ్రామంలో గురువారం ఉపాధి హామి పథకంలో భాగంగా పనులు చేస్తున్న కూలీలకు ఓ రాతి పాత్ర భయటపడింది.కొంత మంది కూలీలు దానిని తెరిచి చూశారు.ఆ పాత్రలో పురాతన కాలం నాటి 25వెండి నాణేలు,రెండు వెండి ఉంగరాలు లభ్యమయ్యాయి.విషయం తెలుసుకున్న మద్దూరు తహాశీల్దారు,చేర్యాల సిఐ ఎల్ శ్రీను సంఘటన స్థలానికి చేరుకుని వాటిని స్వాధీనం చేసుకున్నారు.

# వెంకన్న సేవలో పీఠాధిపతులు

**తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ వేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం పలువురు పీఠాధిపతులు దర్శించు కున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో శక్తిపీఠం మాతాజీ రమ్యానంద స్వామి, కుర్తాళం శంకరాచార్య మఠం పీఠాధిపతి సిద్దేశ్వరానందభారతి స్వామిలు శిష్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేశారు. ఆలయ మహద్వారం వద్ద డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, ఆలయ అధికారులు స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కేంద్రహోంమంత్రి అమిత్‌షాకు సాదర స్వాగతం

### నేటి ఉదయం శ్రీవారి దర్శనం



**తిరుమల, మే 30ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రహోమ్‌మంత్రి అమిత్‌షా గురువారం రాత్రి 8గంటలకు తిరుమలకు చేరుకు న్నారు. కుటుంబ సభ్యులతో కలసి వచ్చిన ఆయనకు వకుళమాత అతిధిగృహం ప్రాంతంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, వసతి కల్పనవిభాగం అధికారులు పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. అనంతరం శుక్రవారం ఉదయం స్వామివారి దర్శనం ఏర్పాట్లు, వివరాలను ఇఒ హోమ్‌మంత్రికి వివరించారు. 18మందివరకు కుటుంబ సభ్యులతో ఆయన తిరుమలకు చేరుకున్నారు. పూర్తిభద్రత వలయంలో షా పర్యటన సాగుతోంది.

పద్మావతి ప్రాంతం మొత్తం పోలీసుల స్వాదీనంలో ఉంది. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకోనున్నారు.

# సాగులో డ్రోన్ల వినియోగంపై ఇఫ్కో దృష్టి

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** వ్యవసాయ రంగంలో డ్రోన్ల వాడకాన్ని విస్తృత పరచేందుకు ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్స్ కోపరేటివ్ లిమిటెడ్ (ఇఫ్కో) దృష్టి సారించింది. డ్రోన్ల వినియోగాన్ని పెంచేందుకు వ్యవసాయ డ్రోన్ టెక్నాలజీ కంపెనీ థానోస్‌తో ఇఫ్కో భాగస్వామ్యం చేసుకుంది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యంలో చేసుకున్న ప్రతిపాదనల ప్రకారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లోని దాదాపు 10 లక్షల ఎకరాల విస్తారమైన సాగు భూమిలో థానోస్ టెక్నాలజీస్ ఏరియల్ స్ప్రేయింగ్ చేస్తుంది. ఇందు కోసం వాయు్డ్రోన్, ఏరోటిక్స్ టెక్నాలజీస్, ఎలక్ట్రా అగ్రినగ్రీన్‌తో సహా డ్రోన్ సర్వీస్ ప్రొవైడర్‌లతో కలిసి పని చేస్తుందని ఫెర్టిలైజర్స్ కోపరేటివ్ లిమిటెడ్ వెల్లడించింది.

సరైన సమయానికి పంటలపై సస్యరక్షణ చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా పంటలపై పురుగుల మందులను చల్లడానికి 500 డ్రోన్లను వాడనున్నారు. ఇక ఫార్మర్స్ ఫెర్టిలైజర్స్ కోపరేటివ్ సంస్థ రసాయనాలు వాడే రైతులకు థానోస్ ఇన్సెంటివ్స్ కూడా ఇస్తుందని సంస్థ అధికారులు తెలిపారు.

# 19నుండి శ్రీవారి జ్యేష్టాభిషేకం

**తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి:** నిత్య కల్యాణం పచ్చతోరణంగా విరాజి ల్లుతున్న కలియుగ వైకుంఠం తిరుమలలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు అరిగి పోకుండా పరిరక్షణకు మూడురోజుల పాటు జ్యేష్టాభిషేకాలు నిర్వహిస్తారు.

తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏడాది జూన్‌మాసంలో జ్యేష్టానక్షత్రానికి ముగిసేలా జరిపించే ఈ జ్యేష్టాభిషే కాల్లో ఉత్సవ మూర్తులకు ఉన్న బంగారు కవచాలు తొలగించి రోజుకో కవచం ధరింపజేస్తారు. మళ్ళీ మూడవరోజు బంగారుకవచంలోనే ఉత్సవమూర్తులను అలంకరింపజేసి ఏడాది పూర్తిగా అలాగే ఉంచుతారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు, కైంకర్యాలు నిర్వహిస్తారు.

వీటివల్ల ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వైఖానస ఆగమోక్తంగా జ్యేష్టాభిషేకాలు జరిపిస్తారు. సంపంగి ప్రాకారంలోని కల్యాణోత్సవ మండపం లో జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు 19వతేదీ బుధవారం రుత్వికులు శాంతి హోమం నిర్వహిస్తారు.

హోమాలు, అభిషేకాలు, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉత్సవ మూర్తులకు వజ్రకవచం అలంకరిస్తారు. ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తారు.

రెండవరోజు యధావిధిగా కైంకర్యాలు నిర్వహించి ఉత్సవమూర్తులకు ముత్యాల కవచం ధరింపజేస్తారు. చివరగా మూడవరోజు జూన్ 21వతేదీ శుక్రవారం విశేష పూజలు,అభిషేకాలు జరిపించి మళ్ళీ బంగారుకవచం ధరింపజేస్తారు.

వార్త

మనం ఎలా ఉండాలో ఏకాంతం నేర్పుతుంది. మనం ఎలా ఉన్నామో సమాజం చెబుతుంది.

-సెసిల్

# జనారణ్యంలోకి వన్యప్రాణులు!

దేశంలో వన్యప్రాణుల సంరక్షణకు యేటా వేలాదికోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చిస్తున్నా కొందరు అధికారుల నిర్లక్ష్యం, అవినీతి, వీటన్నింటికంటే మించి రాజకీయ జోక్యంతో ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదు. అరణ్యాలను, వన్యప్రాణులను స్మగ్లర్లు, వేటగాళ్లకు వదిలి అధికారులు జనారణ్యాలకు పరిమితం అవుతున్నారు. యేడాది యేడాదికి అడవుల విస్తీర్ణం తగ్గిపోతున్నది. వన్యప్రాణులకేకాదు పర్యావరణానికి కూడా తీవ్ర విఘాతం కలిగిస్తున్నది. ఈ అడవులనే స్థావరాలుగా చేసుకొని వాటి ఆధారంగా పెద్ద పులులు, చిరుతలు, ఏనుగులు, దుప్పులు, జింకలు, అడవి పందులు ఇలా ఒక్కటేమిటి సమస్త వన్యప్రాణులు వేటగాళ్లబారి నుండి తప్పించుకోలేక కాలగర్భంలో కలిసిపోతున్నాయి. వన్యప్రాణుల రక్షణకోసం ప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసి నిరంతరం నిఘా పెట్టినట్లు చెప్తున్నా అడవుల నరికివేత ఏమాత్రం తగ్గడంలేదు. ప్రాజెక్టుల నిర్మాణం, రోడ్ల విస్తరణ, లాంటి ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా అడవులు బలైపోతున్నాయి. ఇంకొకపక్క అడవుల్లోని టేకు, నల్లమద్దితోపాటు అత్యంత విలువైన ప్రపంచంలో మర్కెడా దొరకని అరుదైన ఎర్రచందనం లాంటి వృక్షసంపదను తరలించుకుపోతున్నారు. ఒక వ్యూహం ప్రకారం ఎర్రచందనం చెట్లను గత రెండు, మూడు దశాబ్దాలుగా పెకిలించుకుపోతున్నా నిలువరించలేకపోతున్నారు. మొత్తం మీద అడవుల్లోని వృక్షసంపద తరిగిపోతుండడంతో ఈ అడవులనే స్థావరాలుగా చేసుకొని నివసిస్తున్న అనేక వన్యప్రాణుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఆహారం దొరక్క, వన్యప్రాణులు జనారణ్యంలోకి ప్రవేశిస్తున్నాయి. అటు కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, విజయనగరం, చిత్తూరు జిల్లాల్లో ఏనుగుల గుంపులు ఆహారం కోసం వచ్చి గ్రామాలపై దాడులుచేస్తున్నాయి. భారీగా పంటలకు నష్టం జరుగుతున్నది. ఈ దాడులను నివారించేందుకు రైతులు అక్కడక్కడ విద్యుత్ కంచెలను ఏర్పాటు చేయడంతో కరెంట్ షాక్ తగిలి ఎన్నో గజరాజులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నాయి. 2009 నుంచి 2023 వరకు భారత్‌లో దాదాపు పదమూడువందల ఏనుగులు మరణించినట్లు అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ఇందులో 130కిపైగా కేవలం విద్యుద్ఘాతం వల్లనే మరణించాయి. అన్నింటికంటే కూడా ఏనుగుల మరణాలు ఒడిశా రాష్ట్రంలో చోటుచేసుకుంటుంటే ఆ తర్వాత స్థానంలో కర్ణాటక, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, అసాం, కేరళ, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాలు ఉన్నాయి. భారత్‌లో ఏనుగులకు ముప్ఫైమూడు అభయారణ్యాలున్నా వాటిలో నుంచి పదివేల ఎనిమిది వందల కిలోమీటర్ల రహదారులు, పదమూడువందల నలభై కిలోమీటర్ల రైల్వే లైన్లు ఉండడంతో ప్రమాదాల్లో ఏనుగులతో పాటు అనేక వన్యప్రాణులు మరణిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారమే 2014 నుండి 2022 వరకు దేశవ్యాప్తంగా 135 ఏనుగులకుపైగా రైలు పట్టాలపై ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయాయి. ఇక పంటలను ఏనుగుల గుంపులు ధ్వంసం చేస్తుండడంతో రైతులు, ఏనుగుల మధ్య ఘర్షణలు మొదలవుతున్నాయి. అధికార లెక్కల ప్రకారమే 2019-2022 మధ్య భారత్‌లో పదిహేను వందల మందికిపైగా ఏనుగుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయారు. ఇక అపారంగా ఆస్తినష్టాలు జరిగాయి. ఇంకొక పక్క ఏనుగుల దంతాలతోసహా కొన్ని ముఖ్యమైన శరీర భాగాల కోసం మట్టుపెట్టే కార్యక్రమం జరుగుతూనే ఉన్నది. వాస్తవంగా ఏనుగుల దంతాల స్మగ్లర్ వీరప్పన్ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన తర్వాత దాదాపు ఈ స్మగ్లింగ్ తగ్గిపోయిందనే భావిస్తూ వచ్చారు. ఆ మధ్య చిత్తూరు జిల్లాలో నాలుగు ఏనుగుల దంతాలతో ముగ్గురు పట్టుబడడంతో అప్పట్లో అటవీశాఖ అధికారులే విస్తుపోయారు. క్రిమిసంహార మందులు, పేలుడు పదార్థాలతో ఏనుగుల ప్రాణాలు తీయడం ఆందోళన కలిగిస్తున్నది. అంతెందుకు ఆ మధ్య కేరళలో పాల్‌కాట్ జిల్లాలోని అట్టపురి గ్రామంలోకి సమీప సైలెంట్‌వ్యాలీ అటవీ ప్రాంతం నుండి పదిహేనేళ్ల చునిఏనుగు ఆహారం కోసం వచ్చింది. తిండికోసం ఆకలితో ఏదైనా దొరుకుతుందని ఎదురుచూస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు పేలుడు పదార్థాలతో కుక్కిన పైనాపిల్ పండును ఏనుగుకు చూపించారు. ఆకలితో ఉన్న ఆ మూగజీవి దాన్నినోటితో అందుకొని కొరకడంతో ఒక్కసారిగా పేలుడు సంభవించి నోరు, నాలుక, దవడ పూర్తిగా ఛిద్రమైపోయాయి. గాయాల నుండి వెలువడే నొప్పి, మంట తాళ్లలేక ఏనుగు పసిపాపలా విలవిల్లాడిపోయింది. ఎలాంటి విధ్వంసానికి పాల్పడకుండా చల్లటి నీరు కోసం గ్రామంలోని వీధుల గుండా పరుగెత్తి సమీపంలో ఉన్న వెలియార్ నదిలోపడి ప్రాణాలు విడిచింది. అత్యంత విదారకమైన ఈ సంఘటనపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున స్పందనలు వచ్చాయి. ఆ తర్వాత కూడా ఎన్నో ఏనుగులు అలా వేటగాళ్ల వేటుకు బలైపోతూనే ఉన్నాయి. ఒకపక్క అడవులు తగ్గిపోతుండడంతో తప్పని పరిస్థితుల్లో ఆకలి తీర్చుకునేందుకు అరణ్యాలను వదిలి వన్యప్రాణులు జనారణ్యంలోకి ప్రవేశిస్తున్నాయి. ఇటీవల కోతులు, కొండముచ్చులు కూడా రైతుల పంటలకు అపార నష్టం కలిగిస్తున్నాయి. కొన్నిప్రాంతాల్లో రైతులకు దిక్కుతోచడం లేదు. పాలకపెద్దలు ఈ విషయంలో దృష్టి పెట్టాలి. అడవులను రక్షించుకుంటే అటు వన్యప్రాణులకే కాదు ఇటు పర్యావరణానికి కూడా ఎంతో మేలు జరుగుతుంది.

> మనుషులందరూ వృద్ధులుగా మారతారు. కానీ మంచివారుగా మారటం అరుదు.
>
> స్వీడన్ బర్గ్



> వారసత్వంగా సంక్రమించిన దానికంటే స్వయం కృషి ద్వారా సాధించుకొన్నదే మిన్న.
>
> డావిన్సి



# పొగాకు బారినుండి విముక్తి కలిగేదెలా?

**పొగాకు పండించే రైతులు, పొగాకు ఆధారిత పరిశ్రమలు ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు నాలుగు కోట్లమందికి ఉపాధిని ఇస్తున్నాయి. ఒక్కసారిగా పొగాకు పంటలను పండించవద్దంటే వీరందరూ రోడ్డున పడతారు. పొగాకు పండించే రైతులను ప్రత్యామ్నాయ పంటలు పండించేవైపు మరలించాలి. దీనికిగాను రైతులను అవగాహన కల్పించి ఇతర పంటలు పండించడానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించాలి. విత్తనాల పంపిణీ నుండి దిగుబడి వచ్చేంతవరకు సలహాలు ఇవ్వాలి. ప్రభుత్వం కొనుగోలు చేసే యంత్రాంగం ఉండాలి. పండించడానికి కావల్సిన ఆర్థిక సహకా రం బ్యాంకులు అందచేయాలి. అంతకు మించి ప్రభుత్వాల నుండి భరోసా అందచేయాలి. అంతేకాకుండా పొగాకు ఆధారిత పరిశ్రమలలో పనిచేసే వారికి ప్రత్యామ్నాయంగా ఉపాధి కలిగించాలి.**

**దుంగ జయరామ్**

ప్రపంచవ్యాప్తంగా పొగాకు వినియోగం అతిపెద్ద ప్రజారోగ్య ముప్పులలో ఒకటి. ప్రాణనష్టమే కాక సామాజిక ఆర్థిక వ్యయాలను కూడా కలిగిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా పొగాకు వినియోగాన్ని తగ్గించి దాని వలన కలిగే మరణాల సంఖ్యను తగ్గించాలనే సదుద్దేశ్యంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ 1988లో ఆమోదించిన తీర్మానం ప్రకారం ప్రతి సంవత్సరం మే 31వ తేదీ నాడు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుతారు. ఈ సంవత్సరం థీమ్ 'పొగాకు పరిశ్రమ జోక్యం నుండి పిల్లలను రక్షించడం' ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా అంచనాల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 125 కోట్ల మంది పొగాకును వినియోగిస్తున్నారు. ఐదు మందిలో ఒకరు పొగాకును వాడుతున్నారు. 2022 డేటా ప్రకారం 3.7 కోట్ల మంది 13 నుండి 15 సంవత్సరాల మధ్య ఉన్న పిల్లలు పొగాకును ఉపయోగిస్తున్నారు. డబ్ల్యూహెచ్ఓ ప్రకారం 15 సంవత్సరాల పైబడిన వారు 26.7 కోట్ల పొగాకును వినియోగిస్తున్నారు. ప్రపంచంలో యేడాదికి సుమారు 80 లక్షల మంది పొగాకు వాడకం వలన చనిపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 80 శాతం మరణాలు మధ్యఆదాయ, అల్ప ఆదాయ దేశాలలోనే జరుగుతున్నాయి. పొగాకు వాడకం ద్వారా ఒక వ్యక్తి ఆయుఃప్రమాణం 15 సంవత్సరాలు తగ్గిపోతుంది. ధూమపానం చేసేవారి పొగకు గురైన వారిని సెకెండ్ హ్యాండ్ పొగ పీల్చేవారిగా పేర్కొంటారు. వీరికి కూడా ధూమపానీయులకి వచ్చే జబ్బులు వస్తాయి. సెకండ్ హ్యాండ్ పొగవల్ల యేటా ప్రపంచవ్యాప్తంగా 13 లక్షల మంది మరణిస్తున్నారు. పిల్లల్లో సెకెండ్ హ్యాండ్ పొగకు గురై సాలీనా అరవై ఐదువేల మంది పిల్లలు మరణిస్తున్నారు. పొగాకు ఉత్పత్తి, వినియోగంలో ప్రపంచంలో మనదేశం రెండవది. దేశంలో సిగరెట్, బీడీ, చుట్టా, హుక్కాలను పీల్చడం ద్వారా, ఖైనీ, గుట్కాలను నమిలే రూపంలో పొగాకును వాడుతున్నారు. భారత ప్రభుత్వ నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ సర్వే ప్రకారం 10 నుండి 14 సంవత్సరాల వయస్సుగల పిల్లలు రెండు కోట్ల మంది పొగాకు వ్యసనానికి గురవుతున్నారు. ప్రతిరోజు దాదాపు 5,500 మంది కొత్తగా జోడించబడ్డారు. ప్రతి యేడాది సుమారు 13.5 లక్షల మంది మరణాలకు పొగాకు కారణమవుతుంది. భారతదేశ జి.ఎ.టి (గ్లోబల్ అడల్ట్ టొబాకో) సర్వే ప్రకారం ధూమపానం వలన పది లక్షల మంది నమలడం, పీల్చడం వంటి ఇతర మార్గాల ద్వారా 3.5 లక్షల మంది ప్రజలు చనిపోతున్నారు. గ్లోబల్ యూత్ టొబాకో సర్వే నాలుగు ప్రకారం జనాభాలో సిగరెట్ తాగే అలవాటు ప్రారంభమయ్యే సగటు వయసు 11.5 సంవత్సరాలు ఉండగా, బిడికి 10.5 సంవత్సరాలు పొగరాని పొగాకు వినియోగంలో 9.9 సంవత్సరంగా దేశంలో 15 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న జనాభాలో 28.6 మంది పొగాకును ఉపయోగిస్తున్నారు. వీళ్లలో 24.9 శాతం ప్రతీరోజు, 3.7 శాతం అప్పుడప్పుడు వినియోగిస్తున్నారు. 11.2 శాతం మంది ఖైనీ ద్వారా, 7.7 శాతం బీడీ రూపంలో తీసుకుంటున్నారు. పొగాకు వినియోగం పల్లెల్లో కంటే ఎక్కువ పట్టణాల్లో ఎక్కువగా ఉంది. ఇళ్లల్లో 48.8 శాతం, పనిచేసే ప్రదేశంలో 26.2శాతం, రెస్టారెంట్లలో 7.4 శాతం బస్సు, రైళ్లలో 13.3 శాతం, బార్లలో 2.1 శాతం, సినిమా థియేటర్లలో 2.2శాతం మంది సెకండ్ హ్యాండ్ పొగాకుకు గురవుతున్నారు. కేన్సర్ యాంటీ బయోటిక్స్‌కు లొంగని క్షయ, ఆస్తమా, సిఒపిడి వంటి శ్వాసకోశ




వ్యాధులతోపాటు గుండె సంబంధిత వ్యాధులు, బ్రెయిన్ స్ట్రోక్‌తోసహా మధుమేహం, బి.పి వంటి అనేక దీర్ఘకాలిక వ్యాధులకు పొగాకు వాడకం ప్రధాన కారకం. పొగాకులో ఉండే నికోటిన్ అనారోగ్యం కలిగిస్తుంది. పొగాకు నమలడం వల్ల చిగుళ్ల, దంత సమస్యలు, నోరు నుండి జీర్ణాశయం వరకూ ఉండే అవయవాల కేన్సర్స్, ల్యుకోప్లాకియా మొదలైన సమస్యలు వస్తాయి. ఎలక్ట్రానిక్ సిగరెట్స్‌కి సంక్షిప్త రూపమే ఇ-సిగరెట్. ఇందులో నికోటిన్ ద్రవరూపంలో ఉంటుంది. ఇవి కూడా ప్రమాదకరమని అధ్యయనాలు తెలుపుతున్నాయి. ముఖ్యంగా యువతను ఆకర్షించేందుకు వివిధ రకాల ఫ్లేవర్స్‌లో తయారు చేస్తారు. పొగాకు ఉత్పత్తుల హానికర ప్రభావం నుంచి పాఠశాల విద్యార్థులను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన 2003, 2011 కోప్టా చట్టం ప్రకారం 18 సంవత్సరాలలోపు ఉన్నవారికి పొగాకు ఉత్పత్తుల విక్రయాన్ని నిషేధించడంతోపాటు, విద్యాసంస్థలకు 100 గజాల దూరంలో పొగాకు ఉత్పత్తుల విక్రయాన్ని నిషేధించారు. అలాగే విద్యాసంస్థలకు మార్గదర్శకాలు ఇవ్వబడ్డాయి. సిబిఎస్ఇ 8, 9, 11 తరగతుల సిలబస్‌లో పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల ఏర్పడే దుష్ప్రభావాల గురించి పాఠ్యాంశాల్లో చేర్చింది. బహిరంగ ప్రదేశాలలో ధూమపానం పూర్తిగా నిషేధించబడింది. చాలా వరకు మాస్ మీడియా ద్వారా ప్రకటనలు చేయడం నిషేధించబడింది. సిగరెట్లు పొగాకు ఉత్పత్తుల ప్యాకేజింగ్‌పై నిబంధనలు విధించింది. సిగరెట్ ప్యాకెట్ రెడ్ బ్యాక్‌గ్రౌండ్‌లో వైట్ ఫాంట్‌లో పొగాకు బాధాకరమైన మరణాన్ని కలిగిస్తుంది. అనే క్యాప్షన్‌తో బ్లాక్‌బ్యాక్‌గ్రౌండ్ వైట్ ఫాంట్‌లో క్విట్ టుడే కాల్ అనే పదాలతో కొత్త చిత్రాన్ని జోడించాలని నోటిఫై చేసింది. ధూమపానం మానడం వలన ఇరవై నిమిషాల్లో హృదయస్పందన రేటు రక్తపోటు తగ్గుతుంది. పన్నెండు గంటలలో రక్తంలో కార్బన్ మోనాక్సైడ్ స్థాయి సాధారణ స్థాయికి వస్తుంది. పన్నెండు వారాలలో ఊపిరితిత్తుల పనితీరు పెరుగుతుంది. ఒక సంవత్సరంలో కొరోనరీ హార్ట్ డిసీజ్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది. స్ట్రోక్‌రిస్క్, అన్నిరకాల కేన్సర్లు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. పురుషులలో నపుంసకత్వం, స్త్రీలలో గర్భస్రావం, లోపాలతో పిల్లలు పుట్టే అవకాశం తగ్గుతాయి. పొగాకు సాగు, తయారీ, పంపిణీ, ఉత్పత్తి, వినియోగం, వ్యర్థాలు పర్యావరణానికి ముప్పు తెస్తాయి. పొగాకు ఉపఉత్పత్తులకు అవసరాలకు అటవీ నిర్మూలన జరుగుతుంది. ఈ పంటల వలన నేల క్షీణత జరుగుతుంది. పొగాకు పంటపై వాడే పురుగు మందుల వలన జీవవైవిధ్య నష్టం సంభవిస్తుంది. ఇతర పంటలతో పోలిస్తే పొగాకు పండించే భూములు ఎడారీకరణకు గురయ్యే అవకాశం ఎక్కువ. మన దేశంలో పొగాకును 0.45 మిలియన్ హెక్టార్లలో పండిస్తున్నారు. పొగాకు పండించే రైతులు, పొగాకు ఆధారిత పరిశ్రమలు ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు నాలుగు కోట్ల మందికి ఉపాధిని ఇస్తున్నాయి. ఒక్కసారిగా పొగాకు పంటలను పండించవద్దంటే వీరందరూ రోడ్డునపడతారు. పొగాకు పండించే రైతులను ప్రత్యామ్నాయ పంటలు పండించేవైపు మరలించాలి. దీనికిగాను రైతులను అవగాహన చేసి ఇతర పంటలు పండించడానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించాలి. విత్తనాల పంపిణీ నుండి దిగుబడి వచ్చేంత వరకు సలహాలు ఇవ్వాలి. ప్రభుత్వం కొనుగోలు చేసే యంత్రాంగం ఉండాలి. పండించడానికి కావల్సిన ఆర్థిక సహకారం బ్యాంకులు అందచేయాలి. అంతకు మించి ప్రభుత్వాల నుండి భరోసా అందచేయాలి. అంతేకాకుండా పొగాకు ఆధారిత పరిశ్రమలలో పనిచేసే వారికి ప్రత్యామ్నాయంగాఉపాధి కలిగించాలి. పొగాకు వినియోగ వ్యతిరేక పోరాటంలో పిల్లల పాత్ర అపారమైనది. పొగాకు పరిశ్రమ విక్రయాలలో క్షీణతను ఎదుర్కొంటుంది. వీరు ఈ లోటు పూడ్చడానికి యువతను టార్గెట్ చేస్తారు. సువాసన కలిగిన ఫ్లేవరులతో ఆకర్షణీయమైన ప్యాకింగ్లలో సిగరెట్స్, ఇతర పొగాకు ఆధారిత పదార్థాలు విక్రయిస్తున్నారు. పిల్లలకు అవగాహన పరిచి పొగాకు నుండి వారిని దూరం చేసే బాధ్యత మనదే. ●

# అమెరికా జోక్యంతోనే కాల్పుల విరమణ సాధ్యం

**కనుమ ఎల్లారెడ్డి**

దాదాపు ఏడు నెలల నుంచి సాగుతున్న ఇజ్రాయెల్ మారణహోమం ఆగేటట్లు కనపడటం లేదు. హమాస్‌ను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ అక్కడ సామాన్య పౌరులపై దాడి చేయడం, తరువాత పొరపాటు చర్య అనడం దేనికి సంకేతమో అర్థం కాదు. ఇప్పటికే 'గాజా' స్మశాన వాటికను తలపిస్తోంది. నెతన్యాహు చర్యకు సామాన్య పౌరులు గురికావడం బాధాకరం. శరణార్థులపై దాడి చేయడం సహించరాని విషయం. ఈ విషయంలో ఐక్యరాజ్యసమితి చేతులు ఎత్తేసింది. కాల్పుల విరమణకు ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఇజ్రాయెల్‌లో స్పందన లేదు. పైగా హమాస్‌ను అంతం చేస్తామని పలుకుతోంది. ఇటీవల శరణార్థి శిబిరంపై ఇజ్రాయెల్ దాడిలో నలభై ఐదు మందికిపైగా మరణించడం ఎవరినైనా బాధకు గురిచేస్తుంది. గుండెలు పిండేసే సంఘటన ఇది. అది చూసే టర్కీ అధ్యక్షుడు ఎర్డగన్ 'ఐక్యరాజ్యసమితికి అసలు కాల్పులు ఆపాలనే సద్దుదేశ్యం లేనట్లు ఉంది, దాని ఆత్మచచ్చిపోయింది' అని వ్యాఖ్యనించడం చూస్తే ఇజ్రాయెల్‌పై ఎంత ఆగ్రహంగా ఉన్నారో అర్థమవుతుంది. నెతన్యాహుకు హృదయం లేదు అని టర్కీ పార్లమెంట్‌లో తన ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని బట్టి చూస్తే ఇజ్రాయెల్‌పై ఎర్డోగన్ పూర్తి వ్యతిరేకంగా ఉన్నట్లు కనిపిస్తోంది. ఒకపక్క పాలస్తీనీయులు మృతిపై అమెరికా విచారం వ్యక్తం చేస్తూనే, హమాస్‌ను గట్టిగా మందలించే హక్కు ఇజ్రాయెల్‌కు ఉందని, అయితే సామాన్య పౌరులకు ముప్పు కలిగించరాదు అని నర్మగర్భంగా వ్యాఖ్యానించింది. అసలు అమెరికా గట్టిగా హెచ్చరిస్తే ఇజ్రాయెల్ ఆత్మరక్షణలో పడుతుంది. అప్పుడు కాల్పులు చాలా వరకు తగ్గవచ్చు. ఇజ్రాయెల్ చర్యలకు ఐరోపా దేశాలు కూడా భాగస్వాములే అని ఎర్డగన్ చెప్పడం చూస్తే ఇజ్రాయెల్‌కు బలం వచ్చినట్లు



కనపడుతోంది. 'గాజా'లో అమానవీయ చర్యలు చోటు చేసుకోవడం, విశ్వవ్యాప్తంగా గాజాకు మద్దతు పలకడం, ఇజ్రాయెలపై కఠిన చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ న్యాయస్థానం కూడా ఇజ్రాయెల్‌ను హెచ్చరించింది. అయితే అంతర్జాతీయ ఆదేశాలు బుట్టదాఖలు అయ్యాయి. ఒకవైపు ఐక్యరాజ్యసమితి ప్రయత్నాలు కూడా విఫలం అయ్యాయి. ఐక్యరాజ్యసమితి అంతా ఐదుదేశాలే శాసించడం, ముఖ్యంగా అమెరికా కనుసన్నలలో అది మెలగడం దాని మెతకవైఖరి స్పష్టంగా కనపడుతోంది. గాజాలో మామూలు పరిస్థితులు నెలకొనాలి అంటే అమెరికా చర్యలు, ప్రయత్నాలు ముఖ్యం. అమెరికానే ఇజ్రాయెల్‌ను కట్టడి చేయగలదు. అక్కడి మారణహోమం చూసి విశ్వవ్యాప్తంగా గాజాకు మద్దతు లభిస్తోంది. 'ఆల్ ఐస్ ఆన్ రాఫా'వైపే దృష్టి సారిస్తున్నాయి. ప్రపంచ మద్దతు చూసైనా ఇజ్రాయెల్‌లో మార్పువస్తే మంచిది. లేకపోతే నెతన్యాహును కట్టడి చేయడం కష్టమే. అతని రక్తదాహంతో గాజా తడిసిపోయింది. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా విషమించింది. ఇజ్రాయెల్ ఎవరిని లెక్కపెట్టడం లేదు. హమాస్‌ను పూర్తిగా తుడిచివేయడమే పనిగా పెట్టుకుంది. ఇజ్రాయెల్, హమాస్‌ను తుదముట్టించే వరకు బాగానేఉంది. అయితే పౌరజీవనం, శరణార్థులు, పసిపిల్లలు, వృద్ధులు, గర్భవతుల విషయంలో దాని పంథ వేరే విధంగా ఉంది. గాజాలో చాలా వరకు సామాన్య పౌరులే హతమైనారు. వారి తాలుకూ మనుషుల రోదనలు ఇజ్రాయెల్ కళ్లు తెరిపించలేకపోయాయి. అందరి కళ్లు కాల్పుల విరమణ జరిగితే అదే మేలు అని చూస్తున్నాయి. కాల్పుల విరమణ జరగాలి అంటే, ఇజ్రాయెల్ దారికి రావాలి అంటే అమెరికానే చర్య తీసుకోవాలి. అమెరికా మాట ఇజ్రాయెల్ వింటుంది. అందుకే అగ్రరాజ్యం పౌరుల సంక్షేమం కోసం కృషి చేయాలి. ఇద్దరి మధ్య రాజీ చేయాలి. ఆ దిశలో అమెరికా చర్యలు తీసుకుంటే విశ్వమంతా హర్షిస్తుంది. ●

# ప్రజావాక్కు



## వట్టిపోతున్న జీవనదులు

ఆంధ్రప్రదేశ్‌లో గల జీవనదులన్నీ నీళ్లలేక ఒట్టిపోతున్నాయి. వరదల్లో వచ్చేనీటిని నిల్వచేయడంలో విఫలం కావడం, నదుల అంతర్భాగంలో సంరక్షణ చర్యలు చేపట్టకపోవడంతో ఏడాదియేడాదికి కొండల మీద నుండి కొట్టుకు వచ్చే మట్టి రాళ్లతో నిండి లంకభూములుగా ఏర్పడి నదులు ఉనికి కోల్పోతున్నాయి. పలుచోట్ల ఎడారిని తలపిస్తున్నాయి. అక్కడక్కడా లంకల్లో పసుపు, పొగాకు, మొక్కజొన్న, అరటి, అపరాలు వంటి పంటలు పండిస్తున్నా అధికారులు చోద్యం చూడడంతో నానాటికి లంకభూములు ఎగాదిగా విస్తరిస్తున్నాయి. ఫలితంగా పరీవాహక ప్రాంతాల్లో భూగర్భజలాలు అడుగంటి తాగునీరు, సాగునీరులేక పశువులు, ప్రజలు అల్లాడుతున్నారు. పాలకులు దృష్టిసారించి నదులఅంతర్భాగంలో సంరక్షణ చర్యలు చేపట్టాలి.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

## చారిత్రక కట్టడాలను కాపాడుకోవాలి

తెలంగాణ కీర్తి ప్రతీకగా భావించి గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాకతీయ కళాతోరణం, చార్మినార్‌ను రాష్ట్ర చిహ్నంలో చేర్చింది. నేడుకాంగ్రెస్‌ప్రభుత్వం వాటినితొలగించాలని చూస్తుంది. తెలంగాణ ఉద్యమంలో మన చారిత్రక కట్టడాలు కాపాడుకోవాలనేఉద్దేశ్యంతో ఆంధ్ర, తెలంగాణ ప్రజలు రెండు రాష్ట్రాలుగా విడిపోయి తెలుగుప్రజలుగా కలిసిమెలిసి పదేళ్లకాలం పాటు ఉన్నారు. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో భారీగా మార్పులు చేర్పులు చేసే విధంగా నిర్ణయించుకుని ముందుకుపోతుంది. ఇది సరైన పద్ధతి కాదు. ఇటువంటి నిర్ణయాల వల్ల రెండురాష్ట్రాల మధ్య వివాదాలు తలెత్తే అవకాశం ఉంది. కావునా తెలంగాణ గవర్నమెంట్ తీసుకున్న నిర్ణయాన్ని మరోసారి పునరాలోచన చేయాలి.

-మిద్దె సురేష్, నాగర్‌కర్నూల్

## స్వేచ్ఛ కావాలి

విశ్వాసానికి మారుపేరు, నమ్మిన బంటుగా మరోపేరు, అహర్నిశలు కాపలకాస్తూ నీడలా తోడుండే శునకాలను అల్లారుముద్దుగా పెంచుకుంటున్నవారు కోకొల్లలు. పెంపుడు కుక్కలను మండే ఎండలకు ఉపశమనం కలిగించాలి. ముఖ్యంగాగాలి, వెలుతురు సమపాళ్లలోఉండేలా చూడాలి. వ్యాధి సోకకుండా వ్యాక్సిన్‌లు చేయించాలి. వీటి పిల్లలకు మంచి గిరాకీ ఉంటుంది. వాటికి స్వేచ్ఛ కల్పించాలి.

-ఆర్ వెంకటేష్ చరన్, బెంగళూరు

## పెరుగుతున్న ఆహార ద్రవ్యోల్బణం

సామాన్య ప్రజానీకం జీవన పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపే ఆహార ద్రవ్యోల్బణం నానాటికీ పైపైకే ఎగబాకుతుండటం తీవ్ర ఆందోళనకరం. కేంద్రప్రభుత్వం తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఆహార ద్రవ్యోల్బణం ఏప్రిల్ నెలలో 8.70 శాతానికి చేరుకుంది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే పెరుగుదల నమోదైంది. గడిచిన నాలుగు నెలలకాలంలో ఈస్థాయిలో ఆహార ద్రవ్యోల్బణం నమోదు కావడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. మార్కెట్‌లో రోజుకో తీరున మారుతున్న ధరలతో ఇప్పుడు సామాన్యులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఆహార ద్రవ్యోల్బణం యేడాదివ్యవధిలో ఐదుశాతానికిపైగా ఎగిసి గత నెలలో 8.70శాతాన్ని చేరింది. అంగట్లో అన్ని నిత్యావసర సరుకుల ధరలు మండిపోతుండడంతో పేద, మధ్యతరగతి వర్గాల వంటింటిబడ్జెట్ తలకిందులైపోయింది. మరొకపక్కకరవు భత్యాలు, జీతభత్యాలు పెరగక ప్రజల బతుకులు ఛిద్రమైపోతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## కొత్త టెక్నాలజీతో యుద్ధవిమానాలు

భారత్ఇటీవల ప్రపంచ కీలకగమ్యస్థానంగా నిలిచేందుకు ప్రయత్నం చేస్తోంది. దానిలో భారతశక్తి ఒక గొప్ప మూలమలుపు కానుంది. అందులో మనం ఉపయోగిస్తున్న మిరాజ్ 2000, రఫెల్ యుద్ధ విమానాలు ఫ్రాన్స్ నుండి రాగా మిగ్ 21, సుకోయ్ 30లాంటివి రష్యానుండి వచ్చాయి. అంత మాత్రమే కాదు నాటో సంయుక్తంగా స్టెడ్‌ఫాస్ట్ ఎక్సిస్ కూడా పేర్కొనదగిందే. మరోవైపు దోస్తీ 16కూడా మాలదీవులు, శ్రీలంకతో కలిసి చేయడం గమనించవచ్చు. అయితే భారత్ చేసిన భారత శక్తి ప్రాజెక్టులో బహుపాక్షికమైన స్వతంత్రమైన లక్ష్యాలను ఛేధించగల టెక్నాలజీని ఉపయోగించారు.

-భారత అవినాష్, జనగామా

## పాడి రైతులను ఆదుకోవాలి

పాడి రైతులకు దాణా ఖర్చులు పెరుగుతున్నప్పటికీ పాల ధరలు మాత్రం పెరగడం లేదు. ప్రోత్సాహకంగా లీటరుకు నాలుగు రూపాయలు ఇస్తామన్న గత ప్రభుత్వం మాటలకే పరిమితం అయింది. ప్రస్తుత ప్రభుత్వం లీటరుకు నాలుగు రూపాయల ప్రోత్సాహాన్ని కొంత పెంచి త్వరగా అందించాలి. పాడి రంగంలోకి వచ్చే యువకులకు వడ్డీలేని రుణాలు అందించాలి. కృత్రిమ పాల తయారీదారులపై చర్యలు తీసుకోవాలి. కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలి.

-రంగు శశిగౌడ్, సిద్దిపేట


**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# అతి విశ్వాసమా? ఆత్మ విశ్వాసమా?

**కైలసాని శివప్రసాద్**

మే 13వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో అధికార వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ, తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీల కూటమిలకు చెందిన కార్యకర్తలు, నాయకులు ఎవరికి వారే తాము అధికారంలోకి వస్తామని చెప్పుకుంటున్నారు. కానీ తటస్థ ఓటర్లకు మాత్రం ఈ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో అంతుచిక్కడం లేదు. 2019 ఎన్నికలను మించి ఈ ఎన్నికల్లో 2.09 శాతం అధికంగా ఓటింగ్ జరగడం విశేషం. గత ఎన్నికలను మించి ఈ ఎన్నికల్లో ఒక్క శాతం అధికంగా ఓటింగ్ జరిగినా ప్రభుత్వ వ్యతిరేకత పనిచేసినట్లుగా భావించాల్సి ఉంటుందని రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలలో విశ్వసనీయత కలిగిన ప్రముఖ సర్వే సంస్థల అధిపతులు కొందరు ఎన్నికల అనంతరం తెలియచేశారు. ఈ పరిణామంతో కూటమి అధికారంలోకి వస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోట్లాది రూపాయలు బెట్టింగ్ జరిగినట్లు బలంగా వార్తలు వస్తున్నాయి. అనూహ్యంగా కొద్దిరోజుల క్రితం వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి విజయవాడలోని ఐ.ప్యాక్ సంస్థ ఆఫీసును సందర్శించిన సమయంలో ఈ ఎన్నికలలో తమ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఖరాఖండిగా చెప్పారు. తమ పార్టీకి 2019 ఎన్నికల్లో వచ్చిన 151 శాసనసభా స్థానాలు, 22 పార్లమెంటు స్థానాలకు మించి అధికంగా సీట్లు ఈ ఎన్నికల్లో లభిస్తాయని జగన్మోహన్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. అదే విధంగా ఈ ఎన్నికల్లో తమ పార్టీకి వచ్చే ఫలితాలు చూసి దేశం యావత్తు షాక్‌కు గురి అవుతుందని జగన్ చాలా గొప్పగా చెప్పారు. జగన్‌మోహన్ రెడ్డి వ్యాఖ్యలను ప్రత్యర్థి పార్టీలు పైకి ఖండిస్తున్నాయి. కానీ లోలోపల మాత్రం కూటమి పార్టీల అధినేతలలో జగన్‌మోహన్ రెడ్డి వ్యాఖ్యలతో తీవ్రఅలజడి రేకెత్తినట్లు ఆ పార్టీల ముఖ్య నేతలే తెలియచేస్తుండడం గమనార్హం. గత ఎన్నికలకు మించి స్థానాలు తమ పార్టీకి లభిస్తాయని తెలియ చేసిన వ్యక్తి ప్రతినిత్యం నేను అబద్దాలు చెప్పను, మాట తప్పను, మడమతిప్పను అని చెపుతూ ఎల్లప్పుడూ విశ్వసనీయత గురించి ఉచ్చరించే జగన్మోహన్ రెడ్డి కావడంతో ఆ వ్యాఖ్యలకు సహజంగానే ప్రాధాన్యత ఏర్పడింది. జగన్మోహన్ రెడ్డి రాబోయే ఎన్నికల ఫలితాలపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలలో, అన్ని రాజకీయ పార్టీలలో తీవ్ర చర్చకు దారితీసాయి. అదే సమయంలో గతానికి భిన్నంగా ఈ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి కేంద్రంగా జరిగాయనేది నిర్వివాదాంశం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈపర్యాయం కులాలవారీగా, వర్గాల వారీగా చీలిపోయి ప్రజలు ఓట్లువేశారు. వారిలో జగన్ ప్రభుత్వం గతఐదు సంవత్సరాలలో తమకు చేసిన మేలుకు ప్రతిఫలంగా మళ్లీ



జగనే ముఖ్యమంత్రి కావాలి అని ఒకవర్గం వారు ఓట్లు వేశారు. ఇంకొక వర్గం మాత్రం జగన్‌మోహన్ రెడ్డిని ఓడించాలి అని ఓట్లు వేశారు. రాష్ట్ర భవిష్యత్తు నిర్దేశించి ఓటింగ్ జరిగింది అని చెప్పడం మాత్రం కచ్చితంగా తప్పు. అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు ఎన్నడూ లేనంతగా ఇరువర్గాల ఓటర్లు అమెరికా, కువైట్ లాంటి దేశాలతో పాటూ హైదరాబాద్, బెంగళూరు, ముంబాయి, పూణె లాంటి సుదూర ప్రాంతాల నుంచి లక్షలాదిమంది వారి స్వగ్రామాలకు తరలివచ్చారు. వారు వచ్చేంతవరకు అవసరమైన బస్సులు, ఇతర ప్రయాణ సౌకర్యాలు ఆయా పార్టీల సానుభూతిపరులు సమకూర్చడంగమనార్హం. ఈ విధంగా బయట ప్రాంతాల నుంచి స్వగ్రామాలకు ఓట్లు వేసేందుకు వచ్చిన వారిలో కూటమి సానుభూతిపరులైన ఓటరులే అధికంగా ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. అయినా తమ పార్టీ గత ఎన్నికల కంటే అధిక స్థానాలు సాధిస్తామని జగన్‌మోహన్ రెడ్డి చెపుతున్నారు. గతానికి భిన్నంగా ఈ ఎన్నికల్లో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రజలు, స్త్రీలు, వృద్ధులు, ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీలు ఓటింగ్‌లో అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వర్గాలలో తమ ప్రభుత్వం వలన నూరు శాతం కుటుంబాలు లబ్ధి పొందినందువలన వారంతా తమ పార్టీకే ఓట్లు వేశారని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియచేస్తున్నారు. అదే విధంగా యూత్ ఐకాన్ అయిన తమ పార్టీ అధినేత జగన్‌మోహన్ రెడ్డికి యువకులు, రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుతో ప్రయోజనం పొందిన రైతులు, రాష్ట్రంలో నెలకొల్పిన సచివాలయాల వాలంటీర్ల వలన ప్రయోజనం పొందుతున్న ఒక వర్గం ప్రజలు అధికంగా ఈ పర్యాయం తమ పార్టీకి ఓట్లు వేసినట్లు అదే వై.సి.పి నేతలు చెపుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఈపర్యాయం ఓటింగ్ గణనీయంగా పెరిగింది. వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత కనిపిస్తున్న పట్టణ ప్రాంతాల్లో కొద్ది శాతం మాత్రం ఓటింగ్ పెరిగింది. పట్టణ ప్రాంతాలకన్నా గ్రామీణ ప్రాంతాలలోని 130కిపైగా నియోజకవర్గాలలో ఓటింగ్ శాతం అత్యధికంగా పెరగడం తమకు కలిసివచ్చే అంశంగా వైసిపి నేతలు భావిస్తున్నారు. ఈ గణాంకాల ప్రాతిపదికనే 2019 ఎన్నికలను మించి తమ పార్టీకి ఈ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు లభిస్తాయని జగన్‌మోహన్ రెడ్డి చెప్పినట్లు తెలుస్తుంది. అదే సమయంలో ఈ ఎన్నికల్లో జగన్‌మోహన్ రెడ్డి ఓటమికి అనేక మంది అతిరథ మహారథ నాయకులు విశేషంగా కృషి చేశారు. అదే విధంగా ల్యాండ్ టైటిల్ యాక్టు లాంటి అనేక అంశాలు ఎన్నికల నాటికి జగన్‌మోహన్ రెడ్డికి ప్రతికూలంగా మారాయి. ఉద్యోగులలో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రవ్యతిరేకత ఉందనే వార్తలు బలంగాఉన్నాయి. ఉద్యోగులు వేసేపోస్టల్ బ్యాలెట్ల ఓటింగ్ శాతం ఈ పర్యాయం పెరిగింది. అయినా తమ పార్టీ2019 ఎన్నికల నాటిఫలితాల కంటే మెరుగైన ఫలితాలతో తిరిగి అధికారంలోకి వస్తుందని జగన్ చెపుతుండడం గమనార్హం. జగన్ ఈ విధంగా అతి విశ్వాసంతో చెపుతున్నారా? లేక కచ్చితమైన సమాచార సేకరణ వలన కలిగిన ఆత్మవిశ్వాసంతో చెపుతున్నారా? అనేది రాజకీయ విశ్లేషకులకు సైతం అర్థంకావడంలేదు. ఏదిఏమైనా ఈ వ్యాఖ్యలవలన ప్రస్తుత ఎన్నికల్లో గౌరవప్రదమైన స్థానాలతో మళ్లీ వై.యస్.ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తేనే జగన్మోహన్‌రెడ్డి మాటలకు ప్రజలలో విలువ పెరుగుతుంది. పరాజయం అయితే విశ్వసనీయత కోల్పోతారు. ●

# సిక్కిం సరిహద్దుల్లో చైనా
# అత్యాధునిక ఫైటర్‌జెట్స్ మొహరింపు




**న్యూఢిల్లీ, మే 30:** భారత సరిహద్దుల్లోకి చైనా తన శక్తివంతమైన జె20 యుద్ధవిమానాలను మొహరించింది. సిక్కింవద్ద ఉన్న సరిహద్దుకు కేవలం 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న వైమానిక స్థావరంలో చైనా తన ఫైటర్‌జెట్స్‌ను దించింది. మొత్తం ఆరు జె20 యుద్ధవిమానాలు బహుళ వినియోగ ఎయిర్‌పోర్టులో దించినట్లు తెలుస్తోంది. టిబెట్‌లోని రెండో అతిపెద్ద విమానాశ్రయం షిగాట్సే వద్ద ఈ ఎయిర్‌పోర్టు ఉంది. 12,408 అడుగుల ఎత్తులో ఈ విమానాశ్రయం ఏర్పాటుచేసారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ప్రాంతంలో ఉన్న విమానాశ్రయంగా ఈ ఎయిర్‌పోర్టుకు పోరుంది. కెజె500 వైమానిక హెచ్చరికలు, నియంత్రణ విమానం కూడా ఈ స్థావరంలో ఉంచినట్లు భారత్‌కు శాటిలైట్ చిత్రాలు అందాయి. ఈ విమానాలను మొహరించినట్లు భారత్‌కు సమగ్ర సమాచారం అందింది. అయితే స్పందించేందుకు మాత్రం రక్షణరంగం భద్రతదృష్ట్యా తిరస్కరించింది. జె20 యుద్ధవిమానం అంటేనే చైనాలో అత్యాధునిక యుద్ధవిమానాల్లో మొదటిది. చైనాలోని తూర్పుప్రాదేశిక ప్రాంతాల్లోనే ఎక్కువ ఉండేవని, ఇపుడు సిక్కింకు సమీపంలో ఏర్పాటుచేసినట్లు జియోస్పేషియల్ విశ్లేషకులు సిమ్ టాక్ వివరించారు. షిగాట్సే టిబెట్ ప్రాంతంలో ఈ విమానాలు కనిపించాయని, భారత సరిహద్దుకు సమీపంలోనే ఉన్నందున ఆదేశానికి కలవరపరిచే అంశమేనని అన్నారు.


చైనా జె20 విమానాలకు ధీటుగా భారత్ 36 ఫ్రెంచ్ యుద్ధవిమానాలను ప్రవేశపెడుతోంది. ప్రస్తుతం యుద్ధకసరత్తులకోసం అలాస్కాకు వెళ్లాయి. యుఎస్ ఎయిర్‌ఫోర్స్ ఆధ్వర్యంలో ఈ కసరత్తులుచేస్తాయి. ఇపుడు చైనా జె20 విమానాలయితే పశ్చిమబెంగాల్‌లోని హసిమారా వద్ద 290 కిలోమీటర్ల సరిహద్దుకు దూరంలో ఉంది. ఈప్రాంతంలోనే భారత్‌కు 16 రాఫెల్ యుద్ధవిమానాల రెండో స్క్వాడ్రన్ ఉంది. జె20 విమానాలను ప్రవేశపెట్టడం చైనాకు ఇదేమీ మొదటిసారి కాదని, జింజియాగ్ ప్రాంతంలో 2020 నుంచి 2023 వరకూ కూడా వీటిని సరిహద్దులోప్రవేశపెట్టినట్లు రికార్డులున్నాయి. చెంగ్డు జె20 యుద్ధవిమానాన్ని మైటీడ్రాగన్‌గా పిలుస్తారు. రెండింజన్లయుద్ధవిమానం 2017లో రక్షణరంగంలోకి వచ్చింది. చైనాకు ఇప్పటివరకూ 250కిపైగా యుద్ధవిమానాలు ఉన్నట్లు తేలింది. కానీ ఇవేమీ కూడా రాడార్‌పరిధిలో కనిపించకుండా చైనా జాగ్రత్తలు తీసుకుంది. ఈ అత్యాధునిక విమానాల మొహరింపుతో చైనా ప్రపంచంలోనే ఫైటర్‌జెట్స్‌వరంగా మూడో దేశంగా నిలిచింది. ఎయిర్‌టుఎయిర్ క్షిపణులను ప్రయోగించే ఈ యుద్ధవిమానం పిఎల్ 15 దీర్ఘనిడివితో ఎయిర్‌టుఎయిర్ క్షిపణులను ప్రయోగించే సామర్థ్యంతో ఉంటుంది. 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదని రక్షణరంగ నిపుణుల అంచనా. వైమానిక శక్తి సామర్థ్యాన్ని టిబెట్ ఇతర ప్రాంతాల్లో గణనీయంగా పెంచుతోంది. గడచిన ఐదేళ్లలో మరింతగా పెంచింది.

జె20, హెచ్6 అణు సామర్థ్యం ఉన్న బాంబర్లను కూడా సరిహద్దుప్రాంతాలకు తీసుకువచ్చింది. తాత్కాలిక పద్ధతిమీదనే అని చెపుతున్నా చైనా విన్యాసాల వెనుకయుద్ధతంత్రం ఉందేమోనన్న అనుమానాలు పెరుగుతున్నాయి. భూమినుంచి గగనతలంలోకిప్రయోగించే క్షిపణులు, రష్యా నిర్మిత ఎస్400 సుదూర లక్ష్యాలుఛేదించే భూమి ఉపరితలంనుంచి ప్రయోగించే క్షిపణి వ్యవస్థలను తూర్పు భారత్‌వైపు మొహరించింది.



# మోడీవి విద్వేష ప్రసంగాలు..
## ప్రధానిపై మండిపడ్డ మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్

**న్యూఢిల్లీ, మే 30:** ప్రధాని నరేంద్ర మోడీపై మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల ప్రచారంలో విపక్షాలను లేదా ఓ వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని విద్వేషపూరిత, అనుచిత ప్రసంగాలతో ప్రధాని కార్యాలయం హుందాతనాన్ని తగ్గించారని ధ్వజమెత్తారు. లోక్‌సభ తుది దశ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో పంజాబ్ ఓటర్లకు ఓ లేఖ రాసిన మాజీ ప్రధాని విభజనవాదాన్ని ప్రోత్సహించే ప్రసంగాలు చేశారని మండిపడ్డారు. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కారని గత పదేళ్లలో మోడీ విధానాల వల్ల రైతుల ఆదాయానికి గండి పడిందని దుయ్యబట్టారు. ఎన్నికల ప్రచారంలో రాజకీయ పరిణామాలను చూశా. మోడీజీ ప్రసంగాలన్నీ విభజన స్వభావం కలిగినవే. బహిరంగ ప్రసంగాల గౌరవాన్ని ప్రధానమంత్రి కార్యాలయం హుందాతనాన్ని తగ్గించారు. ఓ వర్గాన్ని, విపక్షాలను లక్ష్యంగా చేసుకుని గతంలో ఏ ప్రధాని కూడా ఇటువంటి ప్రసంగాలు చేయలేదు. నాపైనా కొన్ని తప్పుడు ప్రకటనలు ఆపాదించారు. నా జీవితంలో ఎన్నడూ ఓ వర్గాన్ని వేరుగాచూడలేదు. అది బిజెపికే చెల్లింది అని మాజీ ప్రధాని మన్మోహన్ పేర్కొన్నారు.



# ట్రంప్ గెలిస్తే వైట్‌హౌస్‌లోకి మస్క్!

**వాషింగ్టన్, మే 30:** రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో గెలిస్తే మస్క్ సలహాదారుడిగా నియమించుకునే యోచనలో ట్రంప్ ఉన్నట్లు సమాచారం. రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందితే అడ్వైజర్ హోదాలో అతన్ని వైట్‌హౌస్‌కు ఆహ్వానించాలని నిర్ణయించారని విశ్వశనీయ వర్గాలను పేర్కొంటూ వాల్‌స్ట్రీట్ జర్నల్ ఓ కథనంలో వెల్లడించింది. దీనిపై ఇంకా అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. ట్రంప్, మస్క్ మాత్రం ఇప్పటికే పలు అంశాలపై విస్తృతంగా చర్చిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు వారిద్దరి మధ్య తరచూ ఫోన్ సంభాషణలు జరుగుతు న్నట్లు ట్రంప్‌ప్రచారబృందంలోని కొంతమంది వెల్లడించారు. సరిహద్దు, ఆర్థిక, విద్యుత్తు వాహనాల వంటి విధానాల రూపకల్పనలో మస్క్ సలహాలు తీసుకోనున్నట్లు సమాచారం. అమెరికా విధానాలను ప్రభావితం చేయగలిగితే బడా వ్యాపారవేత్తగా మస్క్‌పై ఇప్పటికే ముద్ర పడింది. ఇప్పటి వరకు ఆయన ఎక్కడా ప్రత్యక్షంగా రాజకీయాల్లో జోక్యం చేసుకున్న సందర్భాలు లేవు. కొంతకాలంగా డెమోక్రాటిక్ పార్టీ విధానాలపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తూవస్తున్నారు. ప్రస్తుతం అధ్యక్షుడు బైడెన్ నిర్లక్షపూరిత వైఖరి వల్లే మెక్సికో నుంచి అమెరికా అక్రమ వలసలు పెరుగుతున్నాయని బహిరంగంగానే విమర్శించారు.

# అక్టోబరు 7న మీ కళ్లు ఎటుపోయాయి?
## సూటిగా ప్రశ్నించిన ఇజ్రాయెల్




**జెరూసలేం, మే 30:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతోన్నపోరులో ఎన్నో అమాయక ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. గాజాలోని ఒక శరణార్థి శిబిరంపై జరిగిన దాడిలో చిన్నారులు, మహిళలతో సహా 45 మంది ప్రాణాలు కోల్పోవడం అంతర్జాతీయ సమాజాన్ని కలిచివేసింది. దాంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖులు.. 'ఆల్ ఐస్ ఆన్ రఫా' అనే ఇమేజ్‌ను షేర్ చేస్తూ కాల్పుల విరమణకు పిలుపునిస్తున్నారు. దీనిపై ఇజ్రాయెల్ నుంచి తీవ్రమైన స్పందన వచ్చింది. గత యేడాది అక్టోబరు 7న హమాస్ జరిపిన దాడి గురించి ఎందుకు పోస్టు చేయలేదని, ఆ రోజు మీ దృష్టి ఎక్కడుందని ఎదురుప్రశ్నించింది. ఆనాటి నరమేధాన్ని ప్రతిబింబించే ఒక దృశ్యాన్ని షేర్ చేసింది. 'మేం అక్టోబరు 7 గురించి మాట్లాడటం ఎప్పటికీ ఆపం. బందీలు విడుదలయ్యే వరకు మా పోరాటాన్ని ఆపం' అని స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే.. 'ఆల్ ఐస్ ఆన్ రఫా' నెట్టింట్లో విస్తృతంగా షేరు అవుతోంది. ఇప్పటికే ఇన్‌స్టాగ్రాంలో 45 మిలియన్ల మంది దానిని షేర్ చేశారు. వారిలో భారత సెలబ్రిటీలు కూడా ఉన్నారు.

దాదాపు ఏడు నెలల క్రితం ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడిలో దాదాపు 1,160 మంది ప్రాణాలు కోల్పోగా.. 250 మంది బందీలుగా మారారు. మృతులు, బాధితుల్లో చాలామంది సామాన్య పౌరులే ఉన్నారు. మధ్యలో జరిగిన కాల్పులు విరమణ ఒప్పందం కారణంగా కొందరు బందీలు విడుదలైనప్పటికీ.. ఇంకా 99 మంది ఉగ్రవాదుల వద్దే ఉన్నారని బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వం భావిస్తోంది. హమాస్ మిలిటెంట్ల ఏరివేతే లక్ష్యంగా గాజాలో ఇజ్రాయెల్ చేస్తోన్న పోరులో 36 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని అక్కడి స్థానిక యంత్రాంగం చెప్తోంది.

దీనిపై అంతర్జాతీయంగా తీవ్ర వ్యతిరేకత వస్తోన్నప్పటికీ.. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడిఎఫ్) దక్షిణ గాజాలోని రఫా నగరంతో పోరును ఉధృతం చేస్తోంది. తొలుత శివార్లకే పరిమితమైన ఐడిఎఫ్, ఇప్పుడు నగరం మధ్యలోకి చేరుకుంది.

# పాండ్యన్ నా రాజకీయ వారసుడు కానేకాదు!
## ఒడిశా సిఎం నవీన్ పట్నాయక్ స్పష్టీకరణ



**భువనేశ్వర్,మే 30:** మాజీ అధికారి రాజకీయాల్లోకి వచ్చిన వికె పాండియన్ తనకు రాజకీయ వారసుడు కాదని ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ స్పష్టంచేసారు. ఒడిశా భూమిపుత్రుడికే బిజెపి పట్టం కడుతుందని, నవీన్‌బాబు ఇక రాజకీయాలనుంచి విశ్రాంతి తీసుకుంటారని చెప్పిన బిజెపి ఆయనారోగ్యంపైనా సంచలనన రపకటనలుచేసింది. ఆయన ఆరోగ్యస్థితిని దాచిపెడుతున్నారని, ప్రస్తుతంప్రభుత్వం నడుపుతున్న ఆయన లాబీ ఎందుకు వెల్లడిం చడంలేదని కూడా బిజెపి ప్రధానిమోడీనుంచి ఇతర బిజెపినేతలు విమర్శనాస్త్రాలు సంధించారు. దీనిపై నవీన్‌పట్నాయక్ కూడా స్పందించారు. అంతగా శ్రద్ధ ఉన్న నాయకులు, ప్రధానిమోడీ తనను ఫోన్‌చేసి వాకబు చేయవచ్చని, ఇది కేవలం ఎన్నికల రాజకీయం మాత్రమేనని విమర్శించిన సంగతి తెలిసిందే. ఇపుడు పాండియన్‌ను ముఖ్యమంత్రిని చేయాలనిచూసున్నారని, ఒడిశా భూమిపుత్రులను కాదని తమిళనాడు వ్యక్తికి సిఎంపదవిని కట్టబడుతున్నారన్న ప్రచారం లేవదీసిన బిజెపికి ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ పాండ్యన్ తన వారసుడు కాదని ప్రకటించారు. తన తర్వాత ముఖ్యమంత్రి ఎవరన్నది ఒడిశాప్రజలే నిర్ణయిస్తారని అన్నారు. మీతరపున పాండ్యన్ అన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారన్న విమర్శలపై స్పందిస్తూ ఇది చాలా పాత విమర్శ అని గతంలోకూడా తాను స్పష్టంచేసానని ఇపుడు కూడా అదే చెపుతున్నానని అన్నారు. ఒకప్పుడు ప్రధానిమోడీ తనకు అత్యంత మిత్రుడు అని నన్నుప్రస్తావించారని, ఇపుడు ఆయనే ఈ తరహా విమర్శలుచేయడం విడ్డూరంగా ఉందన్నారు. గడచిన 27 ఏళ్లుగా తాను రాష్ట్రరాజకీయాల్లో ఉన్నానని, పార్టీ అధ్యక్షుడుగా కూడా 27 ఏళ్లపాటు కొనసాగానన్నారు. ప్రజల సంక్షేమానికి ఎంతచేయాలో అంతా చేస్తానని నవీన్ స్పష్టంచేసారు.

# హోటల్‌యజమాని హత్యకేసులో ఛోటారాజన్‌కు యావజ్జీవ ఖైదు

**ముంబయి, మే 30:** హోటల్‌యజమాని హత్య కేసులో ముంబయి గ్యాంగ్‌స్టర్ ఛోటారాజన్‌కు ప్రత్యేక న్యాయస్థానం యావజ్జీవఖైదు శిక్ష విధించింది. మహారాష్ట్ర వ్యవస్థీకృత నేరాల నిరోధక చట్టం (మోకా) పరిధిలో ఛోటారాజన్ మరికొందరిపై ఈ హత్యకేసు నమోదయింది. 2001లో హోటల్ యజమాని జయాశెట్టిని ఛోటారాజన్ అనుచరులు పథకం ప్రకారం హత్య చేసారు. ఐపిసికింద వివిధ హత్యాసెక్షన్లకింద ఛోటారాజన్‌పై నమోదయిన అభియోగాలు శిక్షార్హమైనవేనని న్యాయమూర్తి ఎఎం పాటిల్ అన్నారు. జయాశెట్టికి సెంట్రల్‌ముంబయిలోని గాందేవిలో గోల్డెన్‌క్రౌన్ హోటల్ ఉంది. ఛోటారాజన్ గ్యాంగ్‌లోని ఇద్దరుసభ్యులు 2001 మే నాల్గవ తేదీ హోటల్ మొదటి అంతస్తులోనే యజమానిని తుపాకితో కాల్పులుజరిపి హత్య చేసారు. హోటల్‌మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదుమేరకు పోలీసులు కేసులునమోదుచేసి దర్యాప్తుచేసి కోర్టులో ఛార్జిషీటును దాఖలుచేసారు. గ్యాంగ్ సభ్యుడు హేమంత్ పూజారినుంచి డబ్బులు కావాలని పదేపదే ఫోన్‌కాల్స్ వచ్చాయని, ఆ సొమ్ములు ఇవ్వకపోవడంతో ఛోటారాజన్ గ్యాంగ్‌లోని అనుచరులే జయాశెట్టిని హత్యచేసినట్లు తేలింది. దోపిడీ, బెదిరించి సొమ్ములు వసూలు చేయడం వంటి కేసులు ఛోటారాజన్‌పై లెక్కలేనన్ని నమోదయ్యాయి. మహారాష్ట్రలో కఠిన చట్టంగా చెపుతున్న మోకా చట్టం కింద ఈకేసులనునమోదుచేసారు. ఐపిసితోపాటు మోకా చట్టం అభియోగాలు రుజువుకావడంతో ఛోటారాజన్‌కు యావజ్జీవఖైదు శిక్ష విధించారు. అంతకుముందు వేరువేరు విచారణల్లో మరో ముగ్గురికి హత్యకేసులో శిక్షపడింది. మరొకరు సాక్ష్యాలులేవని విడుదలయ్యాడు. రాజన్ ఇప్పటికే జర్నలిస్టు జేడేను 2011లో హత్యచేసిన నేరంకింద జీవితఖైదు అనుభవిస్తున్నారు. తీహార్‌జైలులో ప్రస్తుతం ఖైదీగా ఉన్నాడు.




# 11% పెరిగిన రిజర్వుబ్యాంకు ఆస్తి అప్పుల పట్టీ

**ముంబయి, మే 30:** భారతీయ రిజర్వుబ్యాంకు ఆస్తి అప్పులపట్టీ ఈ ఏడాది 11.08శాతం వృద్ధిలోకి వెళ్లింది. 2024 ఆర్థిక సంవత్సరంలో 70.47 లక్షలకోట్లకు పెరిగింది. ఈఏడాది కేంద్ర ప్రభుత్వానికి బ్యాంకు 2.1 లక్షలకోట్లు డివిడెండ్ రూపంలో చెల్లించిందికూడా. ఆస్తిఅప్పుల పట్టీ ఈ సంవత్సరంలో 7.03 లక్షలకోట్లు పెరిగింది. అంతకుముందు ఏడాది 63.45 లక్షలకోట్లనుంచి ఈ ఏడాది 7.03 లక్షకోట్లు పెరిగి70.47 లక్షల కోట్లకు పెరిగింది. అలాగే బ్యాంకు నికర ఆదాయం 2.11 లక్షలకోట్లుగా ఉంది. అంతకుముందు ఏడాది చూపించిన కేటాయింపులు 1,30,875.75కోట్లనుంచి ఈఏడాది 42,819.91 కోట్లకు తగ్గించుకోవడంతో రాబడులు గణనీయంగాపెరిగాయి. కేటాయింపులకు చూపించిన మొత్తాన్ని జాతీయ తక్షణ నిధులకు జోడించింది. కేంద్ర బ్యాంకు నికర ఆదాయం 87,420 కోట్లుగా ఉంది. గతవారంలోనే ఆర్‌బిఐ గతంలో ఎన్నడూలేనివిధంగా 2.1 లక్షల కోట్లు డివిడెండ్ అందచేసింది. మిగిలు నిధులు లేదా డివిడెండ్ గత ఏడాది 87,416 కోట్లు మాత్రమే అదే ఈ ఏడాది 2.1 లక్షలకోట్లుగా ప్రకటించింది. విదేశీపెట్టుబడులుపెరగడం, బంగారం, రుణాలు, అడ్వాన్సులువరుసగా 13. 90శాతం, 18.26శాతం,30.05శాతం చొప్పునపెరిగాయి. ఇక అప్పులపరంగాచూస్తే కరెన్సీ నోట్ల జారీ పెరగడం, డిపాజిట్లు, ఇతర అప్పులుకూడా 3.88శాతం, 28శాతం, 92.57 శాతం చొప్పునపెరిగాయని ఆర్‌బిఐ వివరించింది. దేశీయ ఆస్తులపరంగా 23.31శాతం పెరిగింది. బంగారంనిల్వలు కూడా ఈమొత్తంలో ఉన్నాయి. ఇక రుణాలు, అడ్వాన్సులు బయటి దేశాల సంస్థలకు ఇచ్చినవి 76.69శాతంగా ఉన్నాయి. ప్రస్తుతం రిజర్వుబ్యాంకు వద్ద 822. 10టన్నుల బంగారంఉంది. ఈ మొత్తంలో 308.03 టన్నులు బ్యాంక్‌నోట్లు జారీకికేటాయించింది. బంగారం నిల్వల విలువలు 16.94 శాతంపెరిగి 1.41లక్షలకోట్లనుంచి 1.65 లక్షల కోట్లకుచేరిందని ఆర్బీఐ తనవార్షికనివేదికలో పొందుపరిచింది.

# 'పోల్' పదనిసలు



గురువారం పంజాబ్‌లోని హోషియార్‌పూర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మోడీ

# తుదివిడత ఎన్నికలకు ప్రచారం సమాప్తం
## మొత్తం 57 లోక్‌సభ నియోజకవర్గాలకు ఒకటవ తేదీ పోలింగ్



**న్యూఢిల్లీ, మే 30:** లోక్‌సభ ఎన్నికల్లో చిట్టచివరిదశ ఎన్నికలకు ప్రచార గడువు ముగిసింది. తుది దశ కావడంతో రాజకీయ పార్టీల నాయకులందరూ ముమ్మర ప్రచారం నిర్వహించారు. మొత్తం ఏడు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతంలో 57 లోక్‌సభ నియోజకవర్గాలు జూన్ ఒకటిన పోలింగ్ జరగనుంది. ఇప్పటివరకూ జరిగిన ఆరుదశల్లో 486 లోక్‌సభ సీట్లకు పోలింగ్‌ముగిసింది. ఉత్తరప్రదేశ్, పంజాబ్‌లో 13చొప్పున పశ్చిమబెంగాల్‌లో తొమ్మిది, బీహార్‌లో ఎనిమిది, ఒడిశాలో ఆరు, హిమాచల్‌లో నాలుగు, జార్ఖండ్‌లోమూడు, కేంద్రపాలిత ప్రాంతం చండీగఢ్ లోక్‌సభ స్థానానికి శనివారం పోలింగ్ జరుగుతోంది. వీటితోపాటు ఒడిశాలో 42 అసెంబ్లీ స్థానాలకు అదేరోజు ఓటింగ్ జరగనుంది. జూన్4న కౌంటింగ్ యధావిధిగా సాగుతుంది. గత ఎన్నికలతో పోలిస్తే ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈసారి భారీ స్థాయిలో ప్రచారం నిర్వహించారు. ఎన్నికల షెడ్యూలు ప్రకటించినప్పటినుంచి సుమారు 200కిపైగా బహిరంగసభలు, రోడ్‌షోలలో పాల్గొన్నారు. ప్రధానిమోడీ నియోజకవర్గం వారణాసి పోలింగ్ కూడా చివరి విడత ఎన్నికల్లోనే ఉంది. ఇక తుదివిడత పోలింగ్‌శనివారంతోముగియనుండటంతో అదేరోజు సాయంత్రం ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు వెలువడనున్నాయి. లోక్‌సభతోపాటునాలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు సంబంధించి ప్రముఖ సంస్థలు సాయంత్రం 6.30 గంటల తర్వాత ఈ అంచనాలను వెల్లడించనున్నాయి. తుదిఫలితాలు జూన్ 4వ తేదీ వెలువడతాయి. దేశంలో బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేస్తుందా అనేది ఈరోజు తేలుతుంది.

# 758 సార్లు సొంత పేరే తలచుకున్నారు..
## మోడీ ప్రచార తీరుపై ఖర్గే విమర్శలు



**న్యూఢిల్లీ, మే 30:** ప్రధాని మోడీ తన ప్రసంగాల్లో 421 సార్లు మతపర, విభజనవాద వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే ఆరోపించారు. కులమతాల ఆధారంగా ఓట్లు అభ్యర్థించకూడదని ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘించారన్నారు. లోక్‌సభ ఎన్నికల తుదిదశ ప్రచారానికి చివరిరోజైన గురువారం ఆయన ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. జూన్ 4 ప్రత్యామ్నాయ సర్కార్ ఏర్పడేలా ప్రజలు తీర్పు ఇస్తారన్న నమ్మకం ఉందని చెప్పారు. గత 15 రోజుల్లో మోడీ తన ప్రసంగాల్లో 232 సార్లు కాంగ్రెస్ పేరును ప్రస్తావించారు. 758 సార్లు సొంత పేరునే తలచుకున్నారు. నిరుద్యోగ సమస్య గురించి మాత్రం ఒక్కసారి కూడా మాట్లాడలేదు అని ప్రధాని ప్రచార తీరును ఖర్గే ఎండగట్టారు. ప్రస్తుత ప్రభుత్వానికి మరోసారి అవకాశమిస్తే ప్రజాస్వామ్యాన్ని అంతం చేయడం ఖాయమనే అభిప్రాయం ప్రజల్లోను వ్యక్తమవుతోందన్నారు. గాంధీపై సినిమా తీసేవరకు ఆయన గురించి ప్రపంచానికి పెద్దగా తెలియదంటూ మోడీ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని ఖర్గే కొట్టిపారేశారు. ఐక్యరాజ్యసమితి సహా వివిధ ప్రదేశాల్లో బాపూజీ విగ్రహాలు ఉన్నాయి. ఒకవేళ మోడీకి గాంధీ గురించి తెలియకపోతే రాజ్యాంగం గురించికూడా పెద్దగా తెలియనట్లే. జూన్ 4తర్వాత ఎలాగో చాలా ఖాళీ సమయం దొరుకుతుంది. అప్పుడు గాంధీ ఆత్మకథ చదివి, ఆయన గురించి తెలుసుకోవాలి అని ఎద్దేవా చేశారు.

# రాహుల్‌గాంధీనే తదుపరి ప్రధాని
## బాలీవుడ్ హీరో షారుఖ్‌ఖాన్ ట్వీట్ వెనుక అసలు కథ ఇది!

**న్యూఢిల్లీ, మే 30:** సార్వత్రిక ఎన్నికలు తుదిదశకు చేరుకున్న తరుణంలో.. ఈసారి కేంద్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది? ప్రధాని అయ్యేది ఎవరు? అనే చర్చలు జోరుగా సాగుతున్నాయి. కొందరేమో మూడోసారి కూడా నరేంద్రమోడీనే ప్రధాని అవుతారని అంటుంటే, మరికొందరేమో రాహుల్‌గాంధీ ఈసారి ప్రధాని పీఠం ఎక్కుతారని నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.

**షారుఖ్‌ఖాన్ ట్వీట్..**

ఇలాంటి తరుణంలో.. సోషల్ మీడియాలో ఒక ట్వీట్ తెగ వైరల్ అవుతోంది. భారతదేశానికి కాబోయే తదుపరి ప్రధాని రాహుల్‌గాంధీనే అని.. బాలీవుడ్ బాద్‌షా షారుఖ్‌ఖాన్ ట్వీట్ చేసినట్లు ఒక పోస్టు తెగ చక్కర్లుకొడుతోంది. షారుఖ్ నిజంగానే ఆ ట్వీట్ చేశాడా? లేదా? అనేది ఏమాత్రం నిర్ధారించుకోకుండానే చాలామంది దాన్ని షేర్ చేస్తున్నారు. షారుఖ్‌ఖాన్ అధికారిక ఎక్స్ ఖాతా తరహాలోనే అందులో ప్రొఫైల్ ఫొటో.. బ్లూటిక్, బ్యానర్ ఉండటం చూసి.. అతను ఈ ట్వీట్ నిజంగానే చేసి ఉంటాడన్న నమ్మకంతోనే.. స్క్రీన్‌షాట్‌ను నెటిజన్లు షేర్ చేశారు. చివరికి షారుఖ్ కూడా నెక్స్ట్ ప్రధాని రాహుల్‌గాంధీనే అవుతారని జోస్యం చెప్పేశారని పోస్టులు పెడుతున్నారు. అయితే ఆ ట్వీట్ నిజంగా షారుఖ్ ఖాన్ చేశారా అనే విషయమై పరిశీలించి నకిలీ ట్వీట్ అని తేల్చారు. సార్వత్రిక ఎన్నికల ఐదో దశ పోలింగ్ సమయంలో.. తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలను విజ్ఞప్తి చేస్తూ ఈ నెల 18న షారుఖ్‌ఖాన్ ఓ ట్వీట్ చేశారు. అంతేతప్ప.. రాజకీయ నాయకులకు అనుకూలంగా ఎలాంటి ట్వీట్ చేయలేదని వెల్లడైంది.

# అనారోగ్యమైతే ప్రచారం ఎలా చేశారు?
## కేజ్రీవాల్ బెయిల్ అభ్యర్థనను వ్యతిరేకించిన ఇడి



**న్యూఢిల్లీ, మే 30:** మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటోన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ గురువారం రెగ్యులర్ బెయిల్ కోసం ఢిల్లీ కోర్టును ఆశ్రయించారు. అలాగే వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని మరో పిటిషన్ వేశారు. వీటిపై జరిగిన వాదనల్లో భాగంగా ఆయన అభ్యర్థనలను ఇడి వ్యతిరేకించింది. ఎన్నికల వేళ విస్తృత ప్రచారం నిర్వహించకుండా ఆయన ఆరోగ్యమేమీ అడ్డంకిగా మారలేదని వెల్లడించింది. మనీలాండరింగ్ కేసులో మార్చి 21న కేజ్రీవాల్ అరెస్టయిన సంగతి తెలిసిందే. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల్లో ప్రచారం నిర్వహించుకునేందుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అభ్యర్థించారు.

దీంతో సర్వోన్నత న్యాయస్థానం షరతులతో కూడి మధ్యంతర బెయిల్ మంజూరుచేసింది. జూన్ 2న తిరిగి జైలుకు వెళ్లాలని ఆదేశించింది. బరువు తగ్గడం, కిడ్నీ సమస్యలకు సంబంధించి వైద్యపరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిల్‌ను మరో ఏడు రోజులపాటు పొడిగించాలని కేజ్రీవాల్ ఇటీవల సుప్రీంను ఆశ్రయించారు. జూన్ 9న జైలుకు వెళ్లి లొంగిపోతానని పేర్కొన్నారు. అయితే ఆ పిటిషన్ లిస్టింగ్‌కు సుప్రీం రిజిస్ట్రీ నిరాకరించింది. రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్‌కోర్టుకు వెళ్లేందుకు ఆయనకు స్వేచ్ఛ ఉందని, అందుకే ఈ పిటిషన్ విచారణకు అర్హమైనది కాదని వెల్లడించింది. దాంతో తాజాగా ఆయన ఢిల్లీ కోర్టుకు వెళ్లారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం బెయిల్ విషయంలో ఈ శనివారంకల్లా స్పందన తెలియజేయాలని ఇడిని ఆదేశించింది.



గురువారం తన నివాసంలో ప్రకృతిమిత్ర లోగోను ఆవిష్కరిస్తున్న మంత్రి కొండా సురేఖ

# పర్యావరణ పరిరక్షణలో ఐఆర్‌డిఏ కృషి ప్రశంసనీయం

## మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** : పర్యావరణ పరిరక్షణను ప్రతీ ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో ఐఆర్‌డిఏ సంస్థ ప్రతినిధులు, విద్యార్థులతో కలసి ప్రకృతి మిత్ర లోగోను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందుకోసం పాటు పడుతున్న ఐఆర్‌డిఏ స్వచ్ఛంద సేవా సంస్థ కృషి గొప్పదని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు పాటుపడటం ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. గిన్నెస్‌బుక్ రికార్డు లక్ష్యంగా జీహెచ్‌ఎంసి పరిధిలో 450 టన్నుల వేస్ట్ పేపర్‌ను సేకరించి రీసైకిల్ చేసి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్కులకు అందించాలన్న లక్ష్యంతో కృషి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈ సంస్థ ఆధ్వర్యంలో జూన్ 5 నాటికి లక్ష మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కాబోతున్న ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఐఆర్‌డీఏ అధ్యక్షుడు వినయ్‌కుమార్, సురేష్, వికాస్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# గాంధీభవన్‌లో ఘనంగా మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** ఐటి, పరిశ్రమల శాఖ, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు గాంధీభవన్‌లో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తెలంగాణ ప్రజాసంఘాల జెఏసి చైర్మన్ గజ్జెల కాంతం ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీధర్‌బాబు ఆయురారోగ్యాలతో పరిపూర్ణజీవితం గడిపి పేద ప్రజలకు మరింత మెరుగైన సేవలు చేయాలని జాతీయ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. కోదండరెడ్డి, దేవని సతీష్‌మాదిగ ఉట్ల వరప్రసాద్, ముప్ప బిక్షపతి కుచనా రవళీ, ఆనంద్ ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు, నిరుద్యోగుల నోట్లో మట్టికొట్టిన మోడీ

## మాజీ ఎంపి వి.హన్మంతరావు

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** రైతులు నిరుద్యోగుల నోట్లో పదేళ్ళుగా ప్రధానమంత్రి మోడీ మట్టి కొడుతున్నారని మాజీ ఎంపి, పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు అన్నారు. గాంధీభవన్‌లో గురువారం మీడియాతో ఆయన మాట్లాడుతూ మోడీని దేవుడు పంపిన దైవదూతగా బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ప్రచారం చేస్తూ ప్రజలను వంచిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల తరువాత ప్రధానమంత్రి కన్యాకుమారికి వెళ్ళి ధ్యానం చేస్తాడట వింతగా ఉందని ఆయన అన్నారు.

నరేంద్రమోడీ మతాలను విడదీసి విద్వేషాలు పెంచుతాడని ఆయనకు మూడు రోజుల ధ్యానం ఎందుకు అని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి గెలుస్తుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుడు ఖాయం అని విహెచ్ జోస్యం చెప్పారు.




గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎంపి విహెచ్

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దేశవ్యాప్తంగా కులగణ చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ఐఐటి, ఐఐఎం,నవోదయ వంటి విద్యాసంస్థలు తెచ్చి మోధోవంతమైన మానవ వనరులు దేశం కోసం తయారు చేసుకొందని గుర్తుచేశారు. రిజర్వేషన్లు అమలు చేసి సామాజిక సమతుల్యత కోసం పాటుపడింది కాంగ్రెస్ పార్టీ అని హన్మంతరావు వివరిం చారు. ఓబిసి, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు మాత్రమే జనాభా దామాషా నిష్పత్తి కనుగుణంగా పెంచుతామని ఆయన ఖరాఖండిగా ప్రకటించారు.

# కాకతీయ కళాతోరణ చిహ్నాన్ని తొలగించడం సరికాదు

## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు



గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న పార్టీ ప్రధానకార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** కాకతీయ కళాతోరణంతో కాకతీయ సామ్రాజ్య వైభవం ప్రతిబింబించే చిహ్నం, ఇది స్వదేశీ రాజులు నిర్మించిన కట్టడం అని, దీన్ని తొలగించే ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వ వైఖరి సరికాదని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం జూన్ 2న నిర్వహించనున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల విషయంలో రసాబసాగా వ్యవహరిస్తోందన్నారు. రేవంత్‌రెడ్డి విధాన పరమైన నిర్ణయాలు తీసుకోలేక, ఏదో మార్క్ చూపించుకోవాలనే ఆత్రుతతో పాలన నడిస్తున్నారన్నారు. తెలంగాణ అధికారిక చిహ్నం నుంచి చారిత్రక చిహ్నాలు చార్మినార్, కాకతీయ కళాతోరణాలను తొలగిస్తారనే వాదనలతో అనేక అపోహలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక చిహ్నాన్ని మార్చాలనుకుంటే రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీ వేసి గైడ్‌లైన్స్ రూపొందించి రాష్ట్రంలోని మేధావులు, కవులు, కళాకారులు, ఉద్యమకారులు వంటి వారి సలహాలు, సంప్రదింపులు జరిపిన తరువాత అందరి ఆమోదయోగ్యంతో నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందన్నారు. రేవంత్‌రెడ్డి ఏకపక్ష నిర్ణయంతో, తన వందమాదిగలతో లీసుకులిచ్చి ప్రజల మధ్య రకరకాల అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, ఇది సరైన పద్దతి కాదన్నారు.

చార్మినార్ దురాక్రమణదారులు కట్టిన కట్టడం అన్నారు. కాకతీయ కళాతోరణంతో కాకతీయ సామ్రాజ్య వైభవం ప్రతిబింబించే చిహ్నం అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారులు సాగించిన పోరాటం చాలా ముఖ్యమైందన్నారు. కవులను, కళాకారులను సంప్రదించకుండా, ప్రజల అభిప్రాయాలు తెలుసుకోకుండా తెలంగాణ రాష్ట్ర గేయంలో ఏం మార్పులు చేయడం సరికాదన్నారు. అసలు ఏం మార్పులు చేశారనేది పబ్లిక్ డొమైన్‌లో ఎందుకు పెట్టడం లేదన్నారు.

తెలంగాణ ఉద్యమ చరిత్ర, తెలంగాణ ఉద్యమం గురించి రేవంత్‌రెడ్డికి తెలియదన్నారు. ఆయన ఎప్పుడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనలేదన్నారు. ఇదంతా సొనియాగాంధీ మెప్పుకోసం అన్నారు. పది సంవత్సరాల బిఆర్‌ఎస్ పాలనలోనూ రాష్ట్రగీతం పట్ల ఎందుకు పట్టించుకోలేదన్నారు. తెలంగాణ జేఏసి చైర్మన్ కాంగ్రెస్ ప్రభుత్వం చేరి నేడు ఉద్యమకారుల త్యాగాలను మరిచిపోయారని, ఉద్యమాన్ని రేవంత్‌రెడ్డికి తాకట్టుపెట్టినట్లుగా ప్రజలు భావిస్తున్నారన్నారు.

ఆరు నెలలు తిరగక ముందే రేవంత్‌రెడ్డి అసమర్థ పాలన పట్ల ప్రజల నుంచి తీవ్రస్థాయిలో వ్యతిరేకత వెల్లడవు తుందన్నారు.

# ఆహారభద్రతకు ఎలాంటి అనిశ్చితి లేదు

## మారుమూల గ్రామాల్లో ముందస్తు రేషన్ నిల్వలు

## పౌర సరఫరాల డైరెక్టర్ వీఎస్‌ఎన్‌వి ప్రసాద్

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** వర్షాకాలం బాహ్యప్రపంచంతో సంబంధాలు కోల్పోయే అవకాశం వున్న మారమూల ప్రాంతాలలో ఐదు నెలల ముందస్తు రేషన్ నిల్వ చేసేందుకు బుధవారం నుంచి చర్యలు చేపట్టామని సివిల్ సప్లయ్ డైరెక్టర్ వీఎస్ ఎన్వి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 'వానకాలం వచ్చే సింది ముందస్తు నిల్వల జాడేది?' శీర్షికతో వార్తదినపత్రికలో ప్రచురించిన కథనంకు ఆయన వివరణ ఇస్తూ జూన్ 2024 నుంచి అక్టోబర్ 2024 వరకు రేషన్ బియ్యం నిల్వచేసే గ్రామాలను నిల్వచేయాల్సిన చౌకధరల దుకాణాలను, ఎంఎల్ఎస్ పాయింట్లను గుర్తించాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని త్వరలోనే ఆయా కేంద్రాలలో స్టాక్ పొజిషన్ చేస్తామని తెలిపారు. వర్షాకాలం చివరి లబ్దిదారుడు కూడా ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని దానికి గాను సివిల్‌సప్లయ్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్లు బియ్యం నిల్వలను సమన్వయం చేస్తూ ఎంత మేరకు భవిష్యత్ అవసరాలకు ఉపయోగమో మదింపు చేయాలని కోరామని ప్రసాద్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఎంఎల్ఎస్ పాయింట్లవద్ద, చౌక ధరల దుకాణాల చెంత బియ్యం వర్షం కారణంగా తడిచి పాడవకుండా పటిష్ఠమైన చర్యలుచేపట్టాలని కూడా సూచనలు చేశామని ప్రసాద్ వివరించారు. రేషన్ కార్డు కలిగిన చివరి లబ్దిదారుడికి కూడా ఆహారభద్రత కల్పించేందుకు జాగ్రత్తగా పంపిణీ చేయాలని ఎక్కడ కూడా వర్షం,వదలు కారణంగా ప్రతిబంధ కాలు ఏర్పడకూడదని తెలిపారు.

# పర్మిట్ రూమ్‌లతో నష్టపోతున్నాం.. చర్యలు తీసుకోండి

## ఎక్సైజ్ అధికారులకు బార్ ఓనర్ల ఫిర్యాదు

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** తెలంగాణలో వైన్ షాపుల నిర్వాహకులు బార్ ఓనర్లకు మధ్య వివాదం తలెత్తింది. వైన్‌షాపుల పక్కనే ఏర్పాటు చేసిన పర్మిట్‌రూంలతో తాము నష్టపోతున్నాయని దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని బార్ షాపుల ఓనర్లు ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం వైన్ షాపుల పక్కనే పర్మిట్ రూంలు నిర్వహించుకోవడానికి అధికారికంగా అనుమతి ఇచ్చింది. అయితే పర్మిట్ రూంలు 100 చ.మీ.కు మించి ఉండకూడదని నిబంధనలు విధించింది. అయితే, పర్మిట్ రూంల నిర్వా హకులు ఈ నిబంధనలు పట్టించుకోకుండా వైన్ షాపుల నిర్వాహకులతో ఒప్పందం కుదుర్చుకుని 2000 చ.మీ.లలో కూడా పర్మిట్ రూంలు ఏర్పాటు చేసుకున్నారు. పర్మిట్ రూంలలో బార్ షాపులలో విక్రయించే ఆహారపదార్థాలు, బిర్యానీ వంటివి కూడా కొన్ని పర్మిట్‌రూంలలో అ మ్ముతుండటంతో తామంతా నష్టపోవాల్సి వస్తున్నదని ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. పర్మిట్‌రూంల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని బార్ ఓనర్స్ అసోసియేషన్ ఎక్సైజ్ శాఖ అధికారులకు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సిబిఐ విచారణ జరిపించాలి

## బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సిబిఐతో విచారణ జరిపించాలని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ అన్నారు. గురువారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కేంద్ర హోంమంత్రికి ఫిర్యాదు చేస్తామన్నారు. తెలం గాణలో బయట పడుతున్న గత ప్రభుత్వ కుంభకోణాలపై సిబిఐతో దర్యాప్తు జరపాలని కోరనున్నట్లు తెలిపారు. మాజీ సిఎం కెసిఆర్ కుంభకోణాలను అడ్డుపెట్టుకుని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను లాక్కునే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తున్నట్లు కనిపిస్తోందన్నారు. తెలంగాణలోన ప్రతివారం ఒక్క కుంభకోణం వెలుగులోకి వస్తోందన్నారు.

గత ప్రభుత్వ కుంభకోణాలు బయటపడుతున్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడటం లేదన్నారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సైతం ఫోన్ ట్యాపింగ్‌ను రాజకీయంగా ఉపయోగించుకునే అవకాశం ఉందన్నారు. సివిల్ సప్లైలో జరిగిన అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. అక్రమాలు, కుంభకోణాలు వెలుగులోకి వస్తున్నా సిబిఐ దర్యాప్తు రాష్ట్ర ప్రభుత్వం కోరకపోవడాన్ని తీవ్రంగా తప్పు పట్టారు. సివిల్ సప్లై కుంభకోణాన్ని సిబిఐతో దర్యాప్తు జరపాలన్నారు. అనేక ప్రముఖులు, జడ్జీలు ఫోన్ ట్యాపింగ్ అయ్యాయని వార్తలు వచ్చాయన్నారు. దుబ్బాక ఎన్నికల సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ ట్యాపింగ్ చేశార న్నారు. డిజిపిపై ప్రస్తుతం ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సిఎం రేవంత్‌రెడ్డి చాలా తేలికగా తీసుకున్నట్లు కనిపిస్తుందన్నారు.

రాష్ట్ర అవతరణ వేడకలకు సోనియగాంధీని పిలవడంపై రాష్ట్ర బిజెపి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తుందని ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్‌అన్నారు. వందల మంది బలిదానాలకు సోనియాగాంధీయే కారణం అన్నారు. తెలంగాణ ప్రజలకు సోనియా గాంధీ క్షమాపణలు చెప్పి దశాబ్ది వేడుకలకు రావాలని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అధికారి కంగా వేడుకలు నిర్వహిస్తున్నప్పుడు అప్పటి ప్రధాని, పార్లమెంటులో మద్దతు ఇచ్చిన పార్టీలను ఎందుకు ఆహ్వానించడం లేదన్నారు. తెలంగాణ ఏర్పాటుకు మద్దతు ఇచ్చిన పార్టీలను ఆహ్వానించనప్పుడు అది పార్టీ కార్యక్రమం అవుతుందన్నారు. తెలంగాణ దశాబ్ది వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం అచలపక్షం, ఉద్యమకారులు, తెలంగాణ వాదులతో చర్చలు జరపలేదన్నారు. సోనియా గాంధీని పిలవడం ఆపి మిగితా పక్షాలతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరపాలన్నారు. రాష్ట్ర చిహ్నం వచ్చిన తరువాత బిజెపి నాయకత్వం సమావేశం ఏర్పాటు చేసి సరైన నిర్ణయం తీసుకుంటున్నారు. బండి సంజయ్, కిషన్‌రెడ్డి సహా అనేక మంది బిజెపి నేతలు ఫోన్‌లు కూడా ట్యాప్ అయ్యాయన్నారు. ఫోన్ ట్యాపింగ్‌పై అంశంపై సిబిఐ, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు.

# సింగరేణి 11వ గనిలో ప్రమాదం.. కార్మికుని మృతి

## మృతుడి కుటుంబాన్ని ఓదార్చిన కార్మిక సంఘాల నాయకులు



ఇజ్జగిరి ప్రతాప్ (ఫైల్)

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థ ఆర్జీ 1 డివిజన్‌లోని 11వ గనిలో బుధవారం అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో ఇజ్జగిరి ప్రతాప్ అనే ఎల్‌హెచ్‌డి కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందాడు. బుధవారం రాత్రి షిఫ్ట్‌లో విధులకు హాజరైన ప్రతాప్ ఎల్‌హెచ్‌డి ఆపరేటర్‌గా 3వ సీమ్ నుంచి 4వ సీమ్‌కు టన్నల్ పనులు నిర్వహిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఆపరేటర్ కింద పడటంతో ఎల్‌హెచ్‌డి టైర్ తనపై నుంచి పోయింది. దీన్ని గమనించిన కార్మికులు ప్రతాప్‌నను గనిపైకి తీసుకు వచ్చి సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే కార్మికుడు మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. 58 సంవత్సరాల వయస్సున్న ప్రతాప్‌కు భార్య, ఒక కుమారుడు, ముగ్గురు కూతుర్లున్నారు. విషయం తెలియగానే, పన్నూరు గ్రామం నుంచి కుటుంబ సభ్యులు తరలివచ్చి కన్నీరు మున్నీరుగా రోదించారు.

### యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే కార్మికుడు మృతి

బుధవారం రాత్రి 11వ గనిలో ప్రమాదానికి సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని సింగరేణి కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికైనా కార్మికులకు పని స్థలాల్లో రక్షణ సౌకర్యాలు కలి ్పంచాలని నాయకులు డిమాండ్ చేస్తున్నారు. గురువారం తెల్లవారుజామున సింగరేణి ఆసుపత్రికి జాతీయ కార్మిక సంఘాల నాయకులు వచ్చి ప్రతాప్ మృతదేహాన్ని పరిశీలించి, నివాళి అర్పించారు. ఈ సందర్భంగా భార్య, పిల్లలకు అన్ని విధాలుగా కార్మిక నాయకులుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

### మృతుని కుటుంబాన్ని ఓదార్చిన సిఎండి బలరాం నాయక్

గని ప్రమాదంలో మరణించిన ఇజ్జగిరి ప్రతాప్ మృతదేహాన్ని సింగరేణి సిఎండి ఎన్.బలరాం నాయక్ స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రి వద్ద సందర్శించి నివాళి అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి, సంస్థాపరంగా రావాల్సిన నష్టపరిహారం వెంటనే ఏర్పాటు చేయిస్తామని అన్నారు. ఆయన వెంట సింగరేణి ఆర్జీ-1 జిఎం చింతల శ్రీనివాస్, సింగరేణి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌రాజ్‌తోపాటు అధికారులున్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం

## మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త** : ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. జూన్ 2న తెలంగాణ ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఏర్పడిన పది సంవత్సరాల తరువాత ప్రజలు కోరుకున్న ప్రజలు ఆకాంక్షించిన ప్రభుత్వం ఏర్పడిందన్నారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ప్రతీ గ్రామంలో సంతోషంగా జరుపుకోవాలన్నారు. తెలంగాణ ఏర్పాటనే దీర్ఘకాలిక ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రభుత్వం పక్షాన ప్రతీ పౌరుడికి విజ్ఞప్తి చేస్తున్నట్లు పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# పాలప్యాకెట్ కోసం కొడుకుతో బయటకెళ్లిన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి

## స్వల్పగాయాలతో బయటపడిన బాలుడు

**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్), మే 30, ప్రభాతవార్త** : తెల్లవారుజామునే రెండేళ్ల కొడుకుతో కలిసి పాలప్యాకెట్ కోసం బయటకువెళ్లిన ఓ వ్యక్తి అరగంట వ్యవధి లోనే రోడ్డు ప్రమాదానికిగురై ప్రాణాలు కోల్పోయాడు. వాహనంపై ప్రయాణిస్తున్న తండ్రీకొడుకుల్లో తండ్రి అక్కడికక్కడే మృతిచెందగా స్వల్పగాయా లతో బతికిబయట పడిన రెండేళ్లబాలుడు తండ్రి మృతదేహం వద్ద రోదిస్తున్న తీరు స్థానికంగా అందరినీ కలిచివేసింది. అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు మండలం అత్తివాడులు గ్రామానికి చెందిన శెట్టికనకప్రసాద్(35) భార్య పిల్లలతో కలిసి అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఇనాంగూడలో నివాసముంటున్నాడు. గురువారం ఉదయం పాల ప్యాకెట్ కోసం ద్విచక్ర వాహనంపై రెండేళ్ల కుమారుడు శివకుమార్‌ను వెంట తీసుకుని అబ్దుల్లాపూర్‌మెట్ కూడలికి వచ్చాడు. పాలప్యాకెట్, టిఫిన్స్ తీసుకుని ఇంటికివెళ్తుండగా ఇనాంగూడ కూడలివద్ద రోడ్డుదాటుతుండగా విజయవాడ వైపునుంచి వస్తున్న ఓ డిసిఎం అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదఘటనలో కనకప్రసాద్ తలకు తీవ్రగాయాలై మృతిచెందగా, కుమారుడు శివకుమార్‌కు స్వల్పగాయాలతో బయటపడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు పోస్ట్‌మార్టం నిమిత్తం మతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

# హిందూదేవుళ్లకు ప్రతిరూపం ఎన్టీఆర్

## ప్రభుత్వ మాజీ సలహాదారు డా. కె.వి.రమణాచారి

## జవహర్ బాలభవన్ మాజీ డైరెక్టర్ ఎం.కె.రాముకు ఎన్టీఆర్ అవార్డు ప్రదానం



ఎం.కె.రామును ఎన్టీఆర్ అవార్డుతో సత్కరిస్తున్న రమణాచారి, జస్టిస్ చంద్రకుమార్, శివారెడ్డి, నరసింహప్ప, కె.ప్రసాద్ తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), మే 30, ప్రభాతవార్త** : చలనచిత్ర చరిత్రలో హిందూ దేవుళ్లకు ప్రతిరూపం, ఆయన రూపురేఖలు, ఆహార్యం మూర్తీభవించిన మహోన్నతుడు నందమూరి తారక తారక రామారావు అని, రాముడు, కృష్ణుడంటే కేవ లం రామారావేనని ప్రభుత్వ మాజీ సలహాదారు, డా. కె.వి.రమణాచారి కొనియాడారు. వేలుపులాంటి రూపు, వెన్నలాంటి మనస్సు, వెన్నెలలాంటి దరహాసం, వేణులాంటి గాత్రం ఎన్టీఆర్‌కు దేవుడిచ్చిన వరమన్నారు. ఎం.కె. రాముకు ఎన్టీఆర్ పురస్కారమివ్వడం ఆయన ఆశీర్వాదమని, ఆత్మీయతకు చిహ్నమని, ఎన్టీఆర్ గ్రంథ రచయిత గొప్ప సత్కారమని, ఆనందకరమని అన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే నాకు దేవుళ్లు అన్ని చెప్పుకున్న ఎన్టీఆర్ ఆత్మీయతకు మారుపేరని, ప్రజలంతా అన్నా అని పిలుచుకొన్న తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఏకైక నటుడు, రాజకీయ నాయకుడన్నారు. సృజన భారతి ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, నటరత్న పద్మశ్రీ డా. ఎన్టీ రామారావు 101వ జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రవీంద్ర భారతిలోని సమావేశ మందిరంలో డా. సుందర సాయి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్ర కుమార్, విశిష్ట అతిథులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ఎం.నరసింహప్ప, రేలంగి నరసింహ రావు, డి.సురేష్‌కుమార్, డా. కొమ్మూరి ప్రసాద్, డా. సుధారాణి తదితరులతో కలిసి ప్రముఖ కవి, జవహర్ బాలభవన్ పూర్వ డైరెక్టర్ డా. ఎం.కె.రామును ఘనంగా సత్కరించి డా. ఎన్టీఆర్ అవార్డు ప్రదానంచేసి ఎంతగానో అభినందించారు. తదుపరి జస్టిస్ బి.చంద్ర కుమార్ శ్యామల మాసపత్రికను ఆవిష్కరించారు. అనంతరం అతిథులంతా ప్రసంగించారు. సభకుముందు డా. ఎం.కె.రాము ఎన్టీఆర్‌పై రచించిన సంగీత నృత్య రూపకం ఏ మహామనీషి ఆహుతులను ఎంతగానో అలరించి తన్మయుల్ని చేసింది. సభకు సుధారాణి స్వాగతం పలుకగా శ్రీనివాసు వందన సమర్పణ గావించారు.

# విద్యుత్ బ్రేకప్స్, ట్రిప్పింగ్‌లపై అధ్యయనం

## సమస్యలు అధిగమించే దిశగా ఎస్పీడిసిఎల్

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** విద్యుత్ అంత రాయాలు, ట్రిప్పింగ్‌లు ఏర్పడటానికి గల మూలకారణాలపై దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) అధ్యయనం చేస్తోంది. దీని ఆధారంగా 33, 11 కెవీ స్తంభాల ఛానెల్, ఆర్మ్‌లో వినియోగించే మెటల్‌లో చేయాల్సిన మార్పులు, ట్రాన్స్‌ఫార్మర్ ఎబి స్విచ్‌ల వద్ద తరచూ జంపర్ కట్ వల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలతోపాటు, హెచ్‌జి ఫ్యూజ్, డిటిఆర్ స్ట్రక్చర్‌ల వద్ద తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం నిర్వహిస్తోంది. ఈ మేరకు ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫరూఖీ దీనికి సంబంధించి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు సంస్థ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. మొత్తం 1.80 కోట్ల వినియోగదారులు ఉండగా, వాటిలో 63.33 శాతం మేర 1.14 కోట్ల మంది ఎస్పీడీసీఎల్ పరిధిలోనే ఉన్నారు. గత యేడాది ఇదే నెలలో సరాసరి ఒక 33 కెవీ ఫీడర్ పరిధిలో గతంలో 47.3 నిముషాల అంతరాయం ఉండగా, ప్రస్తుతం అది 26.7 నిము షాలుగా, ఒక 11 కెవి ఫీడర్ పరిధిలో గతంలో 17.16 నిముషాల అంతరాయానికి గాను ఇపుపడు అది 13.31 నిముషాలుగా ఉందన్నారు.

# 20 లక్షల మంది విద్యార్థుల ఫీజు బకాయిలు రూ. 7 వేల కోట్లు తక్షణమే చెల్లించాలి

## ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 20 లక్షల మంది ఇంజనీరింగ్, మెడిసిన్, పిజీ, డిగ్రీ విద్యార్థుల ఫీజుల మొత్తం 7 వేల కోట్లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. గత మూడు సంవత్సరాలుగా కళాశాలల్లో కోర్సులు చదివే బిసి, ఇబిసి, ఎస్సీ, ఎస్టీ విద్యా ర్థులకు 7 వేల కోట్ల రూపాయల ఫీజుల బకాయిలను ప్రభుత్వం చెల్లించకుండా ఇబ్బం దులకు గురిచేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం బిసి భవన్‌లో బిసి యువజన సంఘం అధ్యక్షుడు నీల వెంకటేష్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సి.రాజేందర్ అధ్యక్షతన జరిగిన బిసిల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫీజులు బడ్జెట్‌ను ప్రభుత్వం సకాలంలో విడుదల చేకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు చెల్లించాలని తీవ్రంగా వత్తిడి చేస్తున్నాయని, ఈ వత్తిడీలను భరించలేక అప్పులు చేసి, ఆస్తులు అమ్ముకుంటున్నారని, మరి కొంతమంది రక్తం అమ్ముకుని కడుతున్నారని ఆర్.కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వద్ద బడ్జెట్ లేకపోతే గత 12 సంవత్సరాలుగా రాష్ట్రంలో ప్రభుత్వ భూములు అమ్మి కోట్లాది రూపాయలు దోచుకున్న నాయకులపై సమగ్ర విచారణ జరిపి అక్రమ ఆస్తులను జప్తు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమా వేశంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజీ, నాయకులు రాంకోఠి, లక్ష్మీ నారాయణ, నిఖిల్, శివకృష్ణ, సాయిలుయాదవ్, బలరామ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య

# డ్రగ్స్, నకిలీ విత్తనాల రవాణాపై ఉక్కుపాదం

## వీటిని అరికడితే దేశం బాగుపడుతుంది: రాచకొండ కమిషనర్



కార్యక్రమంలో మాట్లాడుతున్న రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** తెలిసి తెలియక మత్తు పదార్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనమవుతోందని, విద్యార్థుల శరీరక మానసిక ఆరోగ్యాన్ని డ్రగ్స్ విచ్ఛిణ్ణం చేస్తున్నాయని రాచకొండ కమీషనర్ తరుణ్ జోషి ఐ.పి.ఎస్ అన్నారు. ఘట్‌కేసర్ ఏఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో డ్రగ్స్, నకిలీ విత్తనాల కట్టడి కోసం, నూతన నేర న్యాయ చట్టాల అవగాహనా చర్యల కోసం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. నేరాలపై అవగాహన కల్పిస్తూ పోలీసులు చేస్తున్న ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు.

ఈ ప్రసంగంలో భాగంగా నిషేధిత మత్తుపదార్థాల వాడకం కోలుకోలేని అనర్థానికి దారి తీస్తుందన్నారు. సామాజిక మాధ్యమాలు, సినిమాలు చూసి యువత డ్రగ్స్ వాడకం పట్ల ఆకర్షణకు లోనై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. యువతీ యువకులు తాము చేస్తున్నది తప్పో ఒప్పో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకుని ముందడుగేయమని, తప్పుడు దారిలో పోతే ఒక్కరు కూడా సాయం చేయరని, తమ జీవితంలో కొన్ని కీలక నిర్ణయాలు తామే తీసుకోవాలని హితవు పలికారు. మరోపక్క దేశ భవిష్యత్తు బాగు కోసం రైతాంగాన్ని పీడిస్తున్న నకిలీ విత్తనాల సరఫరాపై కూడా కట్టడి చర్యలను పోలీసు అధికారులకు సూచించారు. వాటిని అరికట్టడానికి ఏర్పాటైన ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు వ్యవసాయ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తున్న వారిపై దాడులు నిర్వహించి, వారిపై పిడి యాక్ట్ నమోదు చేయమని ఆదేశించారు. వ్యవసాయ శాఖ ధృవీకరించిన కంపెనీ విత్తనాలను మాత్రమే దుకాణాల్లో విక్రయించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాచకొండ కమీషనరేట్ పరిధిలో ఫెర్టిలైజర్ దుకాణాలపై ఆకస్మిక దాడులు చేసి, క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. అంతే కాకుండా జూలై 1వ తేదీ నుంచి భారత ప్రభుత్వ నూతన నేర న్యాయ చట్టాలు అమలులోకి రానున్న నేపథ్యంలో పోలీసు అధికారులు నూతన విధానాల మీద అవగాహన కలిగి ఉండాలని కమీషనర్ ఆదేశించారు.

# విత్తనాల సక్రమ పంపిణీ బాధ్యత కలెక్టర్లదే

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టీకరణ

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విత్తనాలకు ఎక్కడా సమస్యలు, కొరత లేకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పత్తి విత్తనాలు సైతం జిల్లాల్లో 68,16,967 ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. విత్తనాలపై గురువారం హైదరాబాద్‌లో సమీక్షించిన మంత్రి మాట్లాడుతూ అవసరమైన మేరకు అన్ని జిల్లాల్లో పత్తి, జీలుగ, జనుము విత్తనాలు పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రైతులకు విత్తనాలు సక్రమంగా అందించే బాధ్యత కలెక్టర్లదేనని చెప్పారు. ఇక నుండి ప్రతి నిత్యం పర్యటిస్తూ విత్తనాల విక్రయాలను పర్యవేక్షించాలన్నారు. రైతులు విత్తనాల కోసం ఎక్కడైనా ఎక్కువ సంఖ్యలో వచ్చినట్లయితే అక్కడ కౌంటర్లు అదనంగా ఏర్పాటు చేసి సమస్యలు లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా ఆదిలాబాద్ లాంటి కొన్ని జిల్లాల్లో ఒక కంపెనీకి చెందిన ఒకే రకం విత్తనాల కోసం రైతులు వత్తిడి తెస్తున్నారని, అయితే ఇతర హైబ్రిడ్ పత్తి విత్తనాలు కూడా వాటితో సమానంగా పని చేస్తున్నాయనేది వారికి తెలియచేయాలని సూచించారు.

**ఎక్కడా విత్తనాలకు కొరత లేదు: ప్రణాళికా సంఘం**

రాష్ట్రంలో అన్ని రకాల విత్తనాలకు సంబంధించిన నిల్వలు సరిపడా ఉన్నాయని, ఎక్కడా వాటికి కొరత లేదని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి స్పష్టం చేశారు. విత్తనాల కొరత లేకుండానే ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలచ్చేందుకు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. జిల్లాల్లో రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించే బాధ్యత జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ అధికారులదేనని స్పష్టం చేశారు.



గురువారం హైదరాబాద్‌లో విత్తనాలపై అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

# శివశంకర్ సతీమణి డాక్టర్ లక్ష్మీబాయి కన్నుమూత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 30:** మాజీ గవర్నర్, మాజీ కేంద్రమంత్రి పుంజాల శివశంకర్ సతీమణి డాక్టర్ పుంజాల లక్ష్మీబాయి కన్నుమూశారు. ఆమె భగవద్గీతలో పిహెచ్‌డి చేశారు. గురువారం సాయంత్రం మహాప్రస్థానంలో ఆమె అంత్యక్రియలు అయ్యాయి. ఆమె మరణం పట్ల పలువురు నేతలు,ప్రముఖులు సంతాపం తెలిపారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల పట్ల గౌరవంతో ఆమె భగవద్గీతపై పిహెచ్‌డీ చేశారని బిజెపి ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ గుర్తు చేశారు. ఆమె మరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఆమె పిహెచ్‌డీ చేసి చదువకు వయస్సుకు సంబంధం లేదని రుజువు చేస్తూ నిత్యం ఉన్నత విద్యను అభ్యసించారని పేర్కొన్నారు.

# జూన్ 12, 13న ఎఎంవిఐ మెరిట్ అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్

## 10 నుంచి వెబ్‌సైట్‌లో మెరిట్ జాబితా

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** రవాణా శాఖలో ఏఎంవీఐ పోస్టుల భర్తీ కోసం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీపీఎస్‌సీ) నిర్వహించిన ఏఎంవీఐ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు జూన్ 12, 13 తేదిల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. జూన్ 12, 13 తేదిల్లో ఉదయం 10.30 గంటల నుంచి నాంపల్లిలోని ప్రతిభ భవన్‌లో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్టు టీపీఎస్‌సీ సెక్రటరీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రవాణా శాఖలోని ఏఎంవీఐ పోస్టుల భర్తీ కోసం టీపీఎస్‌సీ 2022 డిసెంబర్ 31న నోటిఫికేషన్ నంబర్ 31-2022ను జారీ చేసింది. వాటికి సంబంధించిన పరీక్షలను నిర్వహించి ఫలితాలను వెల్లడించిన అనంతరం ఇప్పుడు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం ఎంపికైన అభ్యర్థుల జాబితాను జూన్ 10న కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని.. జాబితాలోని అభ్యర్థులు జూన్ 12, 13 తేదిల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరు కావాలని ప్రకటనలో సూచించారు.

# తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో టిఎస్ఆర్టీసీ కార్మికుల కల నెరవేరేనా?

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వంలో విలీనం డేట్ ఆఫ్ అపాయింట్‌మెంట్ ప్రకటిస్తారా అని టీఎస్ఆర్టీసీ కార్మికులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వంలో టీఎస్ఆర్టీసీని విలీనం చేయనున్నట్లు గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే ఆ హామీని నిలబెట్టుకుంటామని స్పష్టం చేసింది. అయితే, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 6 నెలలు గడచినప్పటికీ దీనిపై దృష్టి సారించలేదు. ఈ విషయంపై ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు పలు సందర్భాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విన్నవించారు.

# దారులన్నీ కొండగట్టు అంజన్న వైపే

## వైభవంగా మొదలైన పెద్దహనుమాన్ జయంతి

## భద్రాచలం నుండి అంజన్న చెంతకు చేరిన పట్టువస్త్రాలు

## యాగశాలకు చేరిన ఉత్సవమూర్తులు



భద్రాచలం స్వామివారి పట్టువస్త్రాలు ఊరేగింపుగా తీసుకువస్తున్న దృశ్యం

**మల్యాల, ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా బాసిల్లుతున్న కొండగట్టు అంజన్న క్షేత్రంలో గురువారం పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు వైభవంగా మొదలయ్యాయి. ఈ సంద ర్భంగా భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయం నుండి పట్టువస్త్రాలు కొండగట్టుకు చేరుకోగా కొండగట్టు ఈవో చంద్రశేఖర్ చేరుకోగా కొండగట్టు ఈవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వై జంక్షన్ నుండి 108 దీపాలతో సంస్కృత నృత్య కళాకారుల బృందం ఆధ్వర్యంలో ఊరేగింపుగా ఆలయం వరకు వెళ్ళి పట్టు వస్త్రాలను, అప్పలమాల, వడమాలను ఆలయం వారికి తీసుకెళ్ళి శ్రీ స్వామివారికి సమర్పించారు. కాగా ఆలయంలో ప్రత్యేకించి ఏర్పాటు చేసిన వేదిక వద్ద శ్రీ స్వామి వారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం అక్కడి నుండి ఊరేగింపుగా యాగశాలకు తరలించి అనంతరం దేవత ఆహ్వానం యాగశాల ప్రవేశం, స్థాపిత దేవాతారాధన, అగ్ని ప్రతిష్ట హవనం శ్రీ స్వామివారికి అభిషేకాలు, సహస్ర నామార్చన పారాయణాలు నిర్వహించారు. అంతేకాకుండా సాయంత్రం విష్ణు సహస్ర నామ పారాయణం, స్థాపిత దేవతారాధన హోమం, సుందరకాండ పారాయణం, అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చన, బలిహరణం, మహా నివేదన, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు.

**దీక్షలు విరమించిన భక్తులు..**

పెద్దహనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా దీక్షలు స్వీకరించిన హనుమాన్ దీక్షపరులు తమ దీక్ష విరమణకై కొండగట్టుకు చేరుకోని మాల విరమణ చేసుకున్నారు. అనంతరం పుణ్యక్షేత్రంలో స్నానాలు ఆచరించి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు.

కాగా కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా ఆధ్వర్యంలో జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య సిబ్బందితో ఎప్పటికప్పుడు పర్యవేక్షించగా డిఆర్‌డివో అధికారి లక్ష్మినారాయణలతోపాటు పలువురు అధికారులు కొండగట్టు లోనే ఉండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు లేకుండా ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు. మండుతున్న ఎండలు లెక్క చేయకుండా వస్తున్న హనుమాన్ దీక్షపరులకు సాధారణ భక్తులకు చలివేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో భక్తులు ఆగ్రహించారు.

**నేడు భారీఎత్తున తరలిరానున్న భక్తులు**

ఎండలు విపరీతంగా ఉండడంతో దీక్షలు స్వీకరించిన స్వాములు జూన్ 1న పెద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకోని శుక్రవారం సాయంత్రం వరకే పెద్ద ఎత్తున కొండగట్టు వైపు వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకునే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. మూడు రోజులపాటు జరిగే ఉత్సవాల సందర్భంగా భద్రతాపరంగా ముందు ఏర్పాట్లలో భాగంగా ఉండాల్సిన పోలీసులు జయంతి ఉత్సవాల మొదటి రోజు కంటికి కనపడకపోవడం విశేషం. భక్తులు పెద్ద ఎత్తున ఒక్కసారి తరలివస్తే ఎవరు బాధ్యులని పలువురు ప్రశ్నిస్తున్నారు.


# ఆస్కార్ అవార్డు గ్రహీతను ఆంధ్రుడు అనడం తగదు

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** ఆస్కార్ అవార్డు గ్రహిత కీరవాణిని ఆంధ్రుడు అని అనడం తగదని, ఆంధ్రావాళ్ళ కాలుకు ముల్లు విరిగితే పంటితో తీస్తానని కెసిఆర్ అన్నప్పుడు వలసవాదం గుర్తుకు రాలేదా అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. గురువారం శాసనసభ ప్రాంగణంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణకు సంబంధంలేని మంచు లక్ష్మీ, రుకుల్‌ప్రీత్‌సింగ్, సమంతను బ్రాండ్ అంబాసిడార్‌లుగా చేసినప్పుడు సోయిలేదా అని ఆదిప్రశ్నించారు. యాదాద్రి ఆర్కిటెక్‌గా ఆంధ్రా వ్యక్తి ఆనంద్‌సాయిని నియమించినప్పుడు ప్రాంతీయేతరుడనే భేదభావం ప్రదర్శించలేదని నిలదీశారు. ప్రభువెక్కిన పల్లకి కాదు అది మోసే బోయిల చరిత్ర తెలువాలని మా ముఖ్యమంత్రి ప్రయత్నం అని ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రజలు కవులు కళాకారులు అభిప్రాయంతోనే చిహ్నం రూపొందిస్తున్నారు అని తెలిపారు. చార్మినార్,కాకతీయ తోరణంపై మాకు ఎనలేని గౌరవం ఉందని తెలంగాణ రాజముద్రపై అనవసరమైన గొడవ బిఆర్ఎస్ చేస్తున్నదని ఆయన ఆరోపించారు. జయజయహే తెలంగాణ పాట ఉద్యమం సమయంలో ప్రతి హృదయంన తట్టి ఉద్యమించేలా చేసిందని అలాంటి గీతంను రాష్ట్రీయగీతంలా ప్రకటిస్తే అందెశ్రీకి గౌరవం దక్కుతుందని కెసిఆర్ కుటుంబం ఇన్నాళ్ళు పట్టించుకోలేదని ఆయన అన్నారు.

# ప్రభుత్వ లోగో మార్చాల్సిందే

## తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్



గురువారం సచివాలయం మీడియా పాయింట్‌లో మాట్లాడుతున్న తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 30:** తెలంగాణ ప్రభుత్వం ఆవిర్భావ వేడుకలు నిర్వహించడాన్ని తాము స్వాగతిస్తున్నామని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. మొట్టమొదటిసారిగా తమను రాష్ట్ర ఆవిర్భావం వేడుకల్లో ఈ ప్రభుత్వం భాగస్వామ్యం చేస్తుందని చెప్పారు. గతంలో ఎప్పుడూ ఈ ఆహ్వానం దొరకలేద న్నారు. గురువారం తెలంగాణ సచివాలయం మీడియా పాయింట్‌లో కోదండరాం మాట్లాడుతూ తాము కోరుకుంటున్న రాష్ట్ర గీతం, చిహ్నాన్ని ప్రభుత్వం తీసుకువస్తుందని కొనియాడారు. జయ జయహే తెలంగాణ పాట కొత్తగా రాసింది కాదని, పాట రాసింది ఎవరు అనేది ముఖ్యం. పాడింది అనేది కాదన్నారు. రాష్ట్ర అధికార చిహ్నంపై గత ప్రభుత్వం చిహ్నం చర్చ జరిపి ఉంటే బాగుండేదన్నారు. ఆ రోజు చిహ్నంపై అభ్యంతరాలు ఉన్నా ఏమీ చేయలేని పరిస్థితి ఉందన్నారు. ప్రజల జీవన విధానం, సంస్కృతి ప్రతిబింబించే విధంగా ఉండాలని చెప్పకొచ్చారు. ఆనాడు మార్పులు చేర్పులు చేయాలని ఉన్నా జరగలేదన్నారు. లోగో మార్చితేనే బాగుంటుందని తన అభిప్రాయమని తెలిపారు. కట్టడాల మాత్రమే చిహ్నం కాదని, లోగోలో తెలంగాణ పోరాటాల చిహ్నం ఉండాలని కోరుకుంటు న్నామన్నారు. ఉద్యమకారుడు,మాజీ ముఖ్య మంత్రిగా కెసిఆర్‌ను ప్రభుత్వం వేడుకలకు ఆహ్వానిస్తుందన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్స వం సందర్భంగా ఉద్యమకారులను సన్మానించే జాబితాను ముఖ్యమంత్రికి అందజేశామన్నారు.

# బకాయిల కోసం లబోదిబో!

>> పంచాయతీ సమావేశంతో పాటు ప్రభుత్వం అనుమతితో విడుదల వారీగా చేపట్టారు. గ్రామాలను అభివృద్ధి చేయడంలో సర్పంచ్‌లు కీలకంటూ, తాము అన్ని రకాల అండగా ఉంటామని, మీరు అభివృద్ధి చేయాలంటూ గత ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో చాలా మంది సర్పంచ్‌లు అప్పులు తెచ్చి మరీ గ్రామాలను అభివృద్ధి చేశారు. అభివృద్ధి పనులు చేపట్టాలంటూ పలు గ్రామపంచాయతీలకు అల్టిమేటం జారీ చేయడంతో మరికొంత సర్పంచ్‌లు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. పనులు చేపట్టిన తరువాత బిల్లులు చెల్లించే విషయంలో ప్రభుత్వం చుట్టూ తిరుగుతున్నారు. గడిచిన రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం బిల్లులు చెల్లించడంలో జాప్యం చేస్తుంది. గడిచిన సంవత్సర కాలంగా ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఇప్పటి వరకు 22 మంది సర్పంచ్‌లు ఆత్మహత్య..**

ప్రభుత్వం చెప్పిందని చాలా మంది సర్పంచ్‌లు అప్పులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేశారు. పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, డంపింగ్‌యార్డులు, సిసి రోడ్లు తదితర వాటి విషయంలో లక్షలాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేశారు. కానీ ప్రభుత్వం బిల్లులు చెల్లించడంలో తీవ్ర జాప్యం చేసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 22 మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారు.

ప్రభుత్వం బకాయిలు చెల్లించక, అప్పులకు వడ్డీలు చెల్లించలేక, అప్పులు ఇచ్చిన వారు ఒత్తిడి తేవడంతో చాలా మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారు. నిజామాబాద్, వరంగల్ జిల్లాలో ఎక్కువ మంది సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రభుత్వం రికార్డులు పేర్కొంటున్నాయి. సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఆత్మహత్య చేసుకున్న సర్పంచ్‌ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోలేదు సరికదా, బకాయిలు చెల్లించాలంటూ కుటుంబాలపై ఒత్తిడి పెరుగుతుందని సర్పంచ్ సంఘం నాయకులు అంటున్నారు.

**గత ప్రభుత్వం హయాంలో రూ.2000కోట్లు బకాయిలు**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పంచాయతీలకు గత ప్రభుత్వం రూ.2000కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి. బకాయిలు చెల్లించాలంటూ గత రెండు సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న ఫలితం లేకుండాపోయింది. గత అసెంబ్లీ ఎన్నికల ముందు బకాయిలు విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. కానీ ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. ఒక్కొక్క గ్రామపంచాయతీలలో రూ.3 లక్షల నుంచి రూ.7లక్షల రూపాయల వరకు బకాయిలు ఉన్నాయి. ఈ విషయంలో గత కొంతకాలంగా సర్పంచ్ సంఘాలు ఆందోళన చేస్తున్నాయి. కానీ

**ప్రభుత్వం మాత్రం స్పందించడం లేదు: ఎన్నికలను అడ్డుకుంటాం**

తమ బకాయిలు చెల్లించకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకుంటామని సర్పంచ్ సంఘాల నేతలు స్పష్టం చేస్తున్నారు. తాము రెండు సంవత్సరాలుగా బకాయిలు చెల్లించాలంటూ పోరాటం చేస్తున్నామని, కానీ తమను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సర్పంచ్ సంఘాల నేతలు అంటున్నారు. ఈ విషయంలో ఎన్నికల సంఘం అధికారులను సైతం కలిసి వినతి పత్రం అందించినట్లు తెలిపారు. తాము చేసిన అభివృద్ధి పనులకే, పెండింగ్‌లో ఉన్న బకాయిలను అడుగుతున్నామని అంటున్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి బకాయిలను విడుదల చేయకపోతే ఎన్నికలను అడ్డుకుని తీరుతామని అంటున్నారు.

# ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులు చేపట్టాలి

## విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి తపస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులను వెంటనే చేపట్టాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(పీయూపీఎస్) విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంకి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డితోపాటు సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మంతరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాతు సురేష్ కుమార్ గురువారం విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు. టెట్ పాసైన ఉపాధ్యాయులు మాత్రమే పదోన్నతులు పొందడానికి అర్హులని కొంతమంది ఉపాధ్యాయులు హైకోర్టును ఆశ్రయించగా టీచర్ల బదలీలు, పదోన్నతులు ఆగిపోయాయని గుర్తు చేశారు.

# కోటి 19 లక్షల పత్తివిత్తనాల ప్యాకెట్లు సిద్ధం

## విత్తనాలు, తెలంగాణ చిహ్నం, గీతం, ప్రతిదీ బిఆర్ఎస్ రాజకీయం చేయడం తగదు

## కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** తెలంగాణలో పత్తిపంట 55లక్షల ఎకరాలలో సాగు చేసేందుకు అనువుగా కోటి 18లక్షల 53వేల 851 పత్తివిత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో గురువారం మీడియాతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నెల రోజుల క్రితమే రాబోయే వానాకాలం పంటల కార్యచరణ ప్రణాళిక రూపొందించిందని పత్తి విత్తనాలు, పచ్చిరొట్టె విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఇప్పటికే 10లక్షలకు పైగా ప్యాకెట్లు అమ్ముడు పోయాయని రెడ్డి వివరించారు.

రైతులు ఏ కంపెనీ విత్తనాలు కోరితే ఆ కంపెనీ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. రైతుల అవసరాలు తీర్చడానికి కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉందని బిఆర్ఎస్ నేతలు దిగజారి కృత్రిమంగ చెప్పుల లైన్లు ఉన్నట్లు చూపుతున్నారని ఆవేదన చెందారు. రైతులు నిజంగా కొరత ఉందని భావించేలా తప్పుడు ప్రచారం బిఆర్ఎస్ నేతలు చేస్తున్నారని మీరు ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఎప్పుడు ఇలా చేయలేదని ఆయన అన్నారు. మల్లన్నసాగర్ నిర్వాసితులకు భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని కోరినా మీరు ఇవ్వలేదని ఆయన గుర్తుచేశారు. ఖమ్మం రైతులకు మిర్చిధర పెంచుమంటే బేడిలు వేశారు ఫార్మకంపెనీ కోసం రైతుల నుంచి భూములు లాక్కొన్నారు ఇందిరాగాంధీ పంచిన భూములు తీసుకున్నారు అన్నారు. తెలంగాణ చిహ్నం,గీతం,పత్తి విత్త నాలు ఇలా ప్రతిదీ వివాదం చేస్తూ బిఆర్ఎస్ రాజ కీయాలు చేయడం తగదని హితవు చెప్పారు.



గాంధీభవన్‌లో గురువారం మీడియాతో మాట్లాడుతున్న కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

తొమ్మిదేళ్ళుసంపాదించుకొని ఓర్వలేక సమస్యలు సృస్తున్నారనిఒళ్ళు దగ్గర పెట్టుకొని ప్రతిపక్ష హోదాలో మెదలాలని కోదండరెడ్డి హెచ్చరించారు.

**రాశి 659 విత్తనాలకు కొరతలేదు: కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి**

జీలుగ, జనుము విత్తనాలుగత ఏడాదికంటే రెట్టింపుగా రైతులు కొనుగోలు చేశారని రాశీ 659 విత్తనంకు ఆదిలాబాద్‌లో డిమాండ్ ఉందని దానికి కొరతలేదని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి తెలిపారు. రైతులను ఇబ్బందులకు గురిచేసిన నీచ చరిత్ర బిఆర్ఎస్‌ది అని ఆయన అన్నారు. హరీష్‌రావు కెటిఆర్‌లు కృత్రిమ కొరత సృష్టించేలా ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు.మీ హాయాంలోనే రైతులు అన్ని రకాల ఇబ్బందులు పడేవారిన ఆయన అన్నారు. అన్ని కంపెనీల విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

# తెలంగాణ కోసం కెసిఆర్ ఒక్కడే కొట్లాడిండా?

## కాంగ్రెస్ నేత గజ్జెల కాంతం

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** తెలంగాణ కోసం కెసిఆర్ ఒక్కడే కొట్లాడిండా అంటూ కాంగ్రెస్ నాయకుడు గజ్జెల కాంతం ప్రశ్నించారు, గురువారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడూ కెసిఆర్ పాలనలో ఆంధ్రా బడా బాబులకే పెద్దపీట వేశారని అన్నారు. ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడితే సహించమని ఆయన హెచ్చరించారు.

కాంగ్రెస్‌పార్టీపై అనవస రమైన ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ముమ్మాటికి సోనియాగాంధీ ఇచ్చిన కానుకనే అని ఆయన అన్నారు. స్వరాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ కాళ్ళుమొక్కి కెసిఆర్ తరువాత మోం చేశారని ఆయన ఆరోపించారు.

# కొరియర్ డ్రగ్స్ దందా గుట్టురట్టు

## రూ.20 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** కొరియర్లో గుట్టుగా చేస్తున్న డ్రగ్స్ దందాను ఎక్సైజ్,ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రట్టు చేశారు. మహారాష్ట్ర నుంచి సాధారణ రవాణా మార్గాల్లో డ్రగ్స్ తీసుకొస్తే పట్టుబడతామని భావించిన వ్యాపారులు కొరియర్‌లో డ్రగ్స్ తెప్పించుకుని దందాకు తెర లేపగా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గురువారం శంషాబాద్ ఎక్సైజ్ డివిజన్ పరిధిలో చాకచక్యంగా పట్టుకుని రూ.20 లక్షల విలువ చేసే మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకుని తృప్తి ప్రభాకర్, అనుభవ్ సక్సేనా అనే ఇద్దరిని అరెస్టు చేశారు. గతంలో డ్రగ్స్ సరఫరా చేస్తూ పోలీసు రికార్డుల్లో నమోదైన వ్యక్తుల కదలికలపై ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నిఘా పెంచడం జరిగింది. ఈ తరుణంలో గురువారం నిందితులు బండ్లగూడ జాగీర్ సన్‌సిటి సమీపంలో మాదక ద్రవ్యాల సరఫరా కోసం వస్తున్నారని శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులకు పకడ్బందీ సమాచారం తెలియడంతో నాటు వేసి పట్టుకున్నారు.

# 'గం..గం..గణేశా'తో ఆడియన్స్‌కు వినోదం



- హీరో ఆనంద్‌దేవరకొండ

ఆనంద్‌దేవరకొండ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'గం..గం..గణేశా' ఆనంద్ సరసన ప్రగతిశ్రీవాస్తవ, నయన్‌సారిక హీరోయిన్స్‌గా కనిపించనున్నారు. ఈ సినిమాను హై - లైఫ్ ఎంటర్ టైన్‌మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్‌శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.

మిడిల్ క్లాస్ మెలోడీస్ తర్వాత లాక్‌డౌన్ పడింది. ఆ లాక్‌డౌన్ ఎన్ని రోజులు ఉంటుందో తెలియదు. అసలు పూర్తిగా వెళ్లిపోతుందో లేదో కూడా అర్థం కాలేదు. అలాంటి టైమ్‌లో నానెక్స్ట్ మూవీ ఎలా ప్లాన్ చేసుకోవాలనే ఆలోచన మొదలైంది. 'గం..గం..గణేశా' ఒప్పుకున్న తర్వాత షూటింగ్ డిలే అయ్యింది. నేను బేబి మూవీ కోసం ఆ క్యారెక్టర్ మేకోవర్‌లో ఉండిపోయాను. అందులో నుంచి బయటకు వచ్చేందుకు కొన్ని నెలల టైమ్ పట్టింది. ప్రతి ఇంటర్వ్యూలో మీరు హీరో సెంట్రిక్ మూవీస్ ఎందుకు చేయరు అని అడుగుతుంటారు. ఎందుకు చేయకూడదు అని నాకు అనిపించింది. 'గం..గం..గణేశా' కథతో ఆ ప్రయత్నం చేయొచ్చనే నమ్మకం కలిగింది. నేను పెట్టుకున్న నమ్మకానికి తగినట్లు మా డైరెక్టర్ ఉదయ్ కథను అందరికీ నచ్చేలా స్క్రీన్ ప్లేతో తెరకెక్కించారు. కథలో ఒక పదిహేను కీలకమైన పాత్రలు ఉంటాయి. ఇంతమందితో పర్ఫార్మ్ చేయించుకోవడంలో ఒక డబ్యూడైరెక్టర్‌గా ఉదయ్ సక్సెస్ అయ్యాడు.

ఇటీవల ఫ్యామిలీ, యూత్ ఆడియెన్స్ కోసం 'గం..గం..గణేశా' స్పెషల్ షోస్ వేశాం. వాళ్లు సినిమా చూస్తున్నంతసేపు ఎంటర్‌టైన్ అవుతూ ఎంజాయ్ చేశారు. వాళ్ల రెస్పాన్స్ చూసి మాకు మరింత కాన్ఫిడెన్స్ వచ్చింది. 'గం..గం.. గణేశా' కథ విన్నాక ఇందులోని కామెడీ టైమింగ్ నేను పర్ఫెక్ట్‌గా చేయగలనా అని భయమేసింది. కొన్ని వర్క్ షాప్స్ చేశాం. ఎలాంటి టైమింగ్ ఉండాలో ఫిక్స్ చేసుకున్నాం. వినాయకుడి విగ్రహం చుట్టూ జరిగే కథ ఇది. ఆ విగ్రహం దక్కించుకోవడం కోసం కొందరు ప్రయత్నాలు చేస్తుంటారు. వాళ్లంతా బ్యాడ్ ఇంటెన్షన్ ఉన్నవాళ్లు. ఆ విగ్రహంలో అంత విలువైనది ఏముంది. ఎవరికి విగ్రహం దక్కింది. అనే కథాంశం.

నేను పాటలు వింటూ డ్యాన్స్ ప్రాక్టీస్ చేస్తుంటా. ఇంట్లో ఖాళీగా ఉంటే అన్ని విజయ్ డ్యాన్స్ ప్రాక్టీస్ చేయి అంటాడు. మా నాన్న కూడా నీలో గ్రేస్ ఉందిరా డ్యాన్స్ నేర్చుకో అనేవారు.

నా సినిమాల్లోనే కాదు అన్నయ్య విజయ్ చిత్రాల్లోనూ రిచ్ కంటెంట్ ఉంటుంది. క్యారెక్టర్ డ్రివెన్ మూవీస్ చేశాడు. అందుకే అర్జున్‌రెడ్డి సినిమాతో ఆయనకు దేశవ్యాప్తంగా గుర్తింపు దక్కింది. హీరోగా నా మూవీస్ ఒక్కసారిగా పెరిగేది కాదు. బేబీతో వందకోట్ల గ్రాసర్ అందుకున్నానని నా నెక్స్ట్ మూవీ అంతకంటే ఎక్కువ వసూళ్లు చేయాలని అనుకోను. లవ్ సబ్జెక్ట్ యూనివర్సల్ కాబట్టి అంత రీచ్ వచ్చిం ది.రశ్మిక మా ఫ్యామిలీఫ్రెండ్. ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ఛిట్ ఛాట్ వైరల్ కావాలనే చేశాం.

# ప్రేక్షకులను కట్టిపడేసే 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'

**-చిత్ర దర్శకుడు కృష్ణచైతన్య**

మాస్‌కా దాస్ విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటించిన చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవరనాగవంశీ, సాయిసౌజన్య నిర్మించారు. వెంకట్ ఉప్పుటూరి, ఇన్నుమూరి సహ నిర్మాతలు. కృష్ణ చైతన్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నేహాశెట్టి, అంజలి కథానాయికలుగా నటిస్తున్నారు.

**'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' ప్రయాణం ఎలా మొదలైంది?**

దర్శకుడిగా ప్లానింగ్‌లో ఉన్న చిత్రాలు ఆలస్యం అవటం, మరీ ఎక్కువైపోతోంది అనే భయం నాలో మొదలైంది. అదే విషయాన్ని త్రివిక్రమ్‌గారితో పంచుకున్నాను. ఆయన సూచనలో విశ్వక్‌కి కథ చెప్పాను. విశ్వక్‌కి కథ నచ్చడంతో అలా ఈ సినిమా ప్రయాణం మొదలైంది.

**ఈ సినిమా ఎలా ఉండబోతోంది?**

గోదావరి అనగానే కొబ్బరి చెట్లు చూపించి, అంతా ప్రశాంతంగా ఉంది అన్నట్లుగా చూపిస్తారు. కానీ నిజానికి మా ప్రాంతంలో కూడా నేరాలు జరుగుతాయి. ప్రాంతాలను బట్టి కాకుండా మనుషులను బట్టి నేరాలు జరుగుతాయి. ఆ ఆలోచనల నుంచి పుట్టినదే ఈ కథ.

**విశ్వక్‌సేన్ కోసం కథ ఏమైనా మార్పులు చేశారా?**

విశ్వక్ కోసం ఎటువంటి మార్పులు చేయలేదు. మొదట ఏదైతే కథ రాసుకున్నామో అదే విశ్వక్‌తో చేయడం జరిగింది.

**ట్రైలర్‌లో కొన్ని సంభాషణలు అభ్యంతరకరంగా ఉన్నాయి. దీనిపై మీ అభిప్రాయం?**

మా సినిమాకి యూ/ఏ సర్టిఫికెట్ వచ్చింది. కుటుంబమంతా కలిసి చూడొచ్చు. సంభాషణల పరంగా రెండు చోట్ల మాత్రమే మ్యూట్ వేశారు. అవే మీరు ట్రైలర్‌లో చూశారు. ట్రైలర్‌కి సెన్సార్ అభ్యంతరాలు ఉండవు.

**షూటింగ్ ఎన్ని రోజుల్లో పూర్తి చేశారు?**

గతేడాది మే 8 మొదలై, ఈ ఏడాది మే8 తో సినిమా పూర్తయింది. సినిమా పూర్తవ్వడానికి సరిగ్గా ఏడాది పట్టింది. ఇందులో షూటింగ్ చేసినవి 103 రోజులు.

**సంగీత దర్శకుడు యువన్ శంకర్‌రాజా గురించి?**

యువన్ శంకర్ రాజా లాంటి ప్రముఖ సంగీత దర్శకుడితో పనిచేయాలంటే మొదట భయపడ్డాను. ఆయన స్థాయికి నా మాట వింటారా అనుకున్నా. కానీ ఆయన మాత్రం తన అనుభవంతో నేను కోరుకున్నట్టుగా, సినిమాకి కావల్సిన అద్భుతమైన సంగీతాన్ని అందించారు.

**దర్శకుడిగా సినిమా చూసి సంతృప్తి చెందారా?**

ఇది నాకు చాలా చాలా ఇష్టమైన కథ. ఆ ఇష్టంతోనే ఈ సినిమా చేశాను. నేను అనుకున్న భావోద్వేగాలు తెరమీద చక్కగా పలికాయి. ముఖ్యంగా పతాక సన్నివేశాలు మాత్రం హృదయాన్ని హత్తుకుంటాయి.

**సితార బ్యానర్ గురించి?**

చినబాబు, నాగవంశీ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఆలస్యమైనా ఫరవాలేదు. ప్రేక్షకులకు మంచి సినిమా అందించాలని భావించి నిర్మాతలు వారు ఎక్కడా రాజీ పడకుండా సినిమాకి ఏం కావాలో అవన్నీ సమకూరుస్తారు.



# త్వరలో 'యుఫోరియా' షూటింగ్ ప్రారంభం



వైవిధ్యమైన సినిమాలు, భారీ చిత్రాలను తెరకెక్కించటంలో సెన్సేషనల్ డైరెక్టర్ గుణశేఖర్‌కు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఆయన డైరెక్షన్‌లో 'యుఫోరియా' అనే యూత్‌ఫుల్ సోషల్ డ్రామా తెరకెక్కనుంది. గుణ హ్యాండెమేడ్ ఫిలిమ్ బ్యానర్‌పై నీలిమ గుణనిర్మాతగా ఈ చిత్రం రూపొందనుంది. ఈ సినిమాకు సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. సినిమాలో నటించబోయే నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులకు సంబంధించిన వివరాలను త్వరలోనే తెలియజేస్తామని మేకర్స్ ప్రకటించారు.

# 'తుఫాన్' టీజర్ లాంచ్



వైవిధ్యమైన చిత్రాలతో సౌత్ ఆడియెన్స్‌కు దగ్గరైన హీరో విజయ్‌ఆంటోనీ తుఫాన్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. రీసెంట్‌గా ఆయన లవ్ గురు సినిమా తెలుగులో మంచి సక్సెస్ సాధించింది. తుఫాన్ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్ పై కమల్ బోరా, డి.లలితా, బి.ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈసంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలను నిర్మించింది.

తాజాగా 'తుఫాన్' సినిమా టీజర్‌ను హైదరబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి మాట్లా డుతూ, నేను ఈ ఈవెంట్‌కు రావడానికి నిర్మాత ధనుం జయన్ గారు కారణమన్నారు. విజయ్ ఆంటోనీ గారు రీల్ లైఫ్‌లోనే కాదు రియల్ లైఫ్ లోనూ హీరో అన్నారు. రచయిత భాష్యశ్రీ మాట్లాడుతూ, 'తుఫాన్' మూవీతో స్టైలిష్ యాక్షన్ ఎంటర్ టైనర్ చేశారు విజయ్ ఆంటోనీగారు. తుఫాన్ లాంటి కలెక్షన్స్ ఈ మూవీకి వస్తాయని నమ్ముతున్నా. మా డైరెక్టర్ విజయ్ మిల్టన్ గారు తన కెరీర్‌లో చేసిన స్టైలిష్ మూవీ ఇదే అన్నారు. నిర్మాత ధనుంజయన్ మాట్లాడుతూ, తుఫాన్ మూవీ కమర్షియల్ యాక్షన్ ఎంటర్ టైనర్ మాత్రమే కాదు, ఇందులో ఎమోషన్, రిలేషన్ షిప్‌తో పాటు అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. తుపాన్ సినిమా సూపర్ హిట్ అవుతుం దని నమ్ముతున్నాం అన్నారు. డైరెక్టర్ విజయ్ మిల్టన్ మాట్లాడుతూ, తమిళ్‌లో తెలుగు హీరోలకు, దర్శకులకు మంచి క్రేజ్ ఉంది. వారిని బాగా అభిమానిస్తారు. తుఫాన్ సినిమా మేకింగ్‌లో నాకు సపోర్ట్ చేసిన మా కాస్ట్ అండ్ క్రూ అందరికీ థ్యాంక్స్ అన్నారు. హీరో విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ, తుఫాన్ యాక్షన్ ప్యాక్డ్ మూవీ. అన్ని వర్గాల ఆడియెన్స్‌కు నచ్చుతుంది అన్నారు. నటీనటులు- విజయ్ ఆంటోనీ, శరత్ కుమార్,సత్యరాజ్, డాలీ ధనుంజయ, మేఘా ఆకాష్, మురళీ శర్మ, పృథ్వీ అంబర్.

# 27న 'లక్కీ భాస్కర్' రిలీజ్

ప్రఖ్యాత నటుడు, మలయాళ మెగా స్టార్ మమ్ముట్టి వారసుడిగా కెరీర్‌ను ప్రారంభించిన దుల్కర్ సల్మాన్ అనతి కాలంలోనే తన ప్రత్యేకతనుచాటుకొని, వివిధ భాషల ప్రేక్షకుల మనసు గెలుచుకొని తనకంటూ ప్రత్యేకమైన అభిమాన గణాన్ని సంపాదించుకున్నారు. మలయాళ చిత్ర సీమకే పరిమితి కాకుండా పాన్ ఇండియా నటుడిగా ఎదిగారు. తన వ్యక్తిత్వం, అణుకువతో కూడిన నటనా నైపుణ్యాలతో దుల్కర్ మలయాళం, తెలుగు, తమిళం అలాగే హిందీ భాషలలో అత్యంత డిమాండ్ ఉన్న నటులలో ఒకరిగా మారారు. ఈ 'లక్కీ భాస్కర్' సినిమా షూటింగ్ ప్రారంభమైనప్పటి నుండి, మేకర్స్ రెగ్యులర్ అప్‌డేట్‌లు విడుదల చేస్తూనే ఉన్నారు. ఇక తాజాగా 'లక్కీ భాస్కర్' చిత్రం సెప్టెంబర్ 27, 2024న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుందని అధికారికంగా ప్రకటించారు నిర్మాతలు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోన్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్య దేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తోంది. ప్రముఖ స్వరకర్త జి.వి.ప్రకాష్‌కుమార్ ఈ చిత్రానికి సంగీ తం అందిస్తుం డగా, ప్రముఖ సినిమాటో గ్రాఫర్ సరసన మీనాక్షి చౌదరి కథానాయి కగా నటిస్తోంది. ప్రముఖ స్వరకర్త జి.వి.ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుం డగా, ప్రముఖ సినిమా టోగ్రాఫర్ నిమిష్ రవి మెస్మరైజింగ్ విజువల్స్ అందిస్తున్నారు. ఈ చిత్రానికి నేషనల్ అవార్డ్ విన్నింగ్ ప్రొడక్షన్ డిజైనర్ బంగ్లాన్, ఎడిటర్ నవీన్ నూలి పని చేస్తున్నారు.





ప్రగ్యా జైస్వాల్ నయా లుక్

# ఎమోషనల్ డ్రైవ్ 'భజే వాయువేగం'

ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్‌పై హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటిస్తున్న సినిమా 'భజే వాయువేగం' ఐశ్వర్యమీనన్‌హీరోయిన్‌గా నటిస్తోంది. హ్యాపీ డేస్ రాహుల్‌టైసన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ప్రశాంత్‌రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అజయ్‌కుమార్‌రాజు పి.కో.ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ నెల 31న 'భజే వాయవేగం' సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ సందర్భంగా సినిమా హైలెట్స్‌తో పాటు తన కెరీర్ విశేషాలను ఇవాళ్టి ఇంటర్వ్యూలో తెలిపారు హీరో కార్తికేయ గుమ్మకొండ.



లాక్‌డౌన్ టైమ్‌లో ప్రశాంత్ రెడ్డి కలిసి 'భజే వాయు వేగం' కథ వినిపించాడు. కథ చెప్పడం ప్రారంభించిన కొద్దిసేపటికే నేను అందులోని ఎమోషన్స్‌కు కనెక్ట్‌అయ్యాను. ఈ సినిమా ఖచ్చితంగా చేయాలని నిర్ణయించుకున్నాను. క్యారెక్టర్ కోసం రెడీ అయ్యేందుకు టైమ్ అడిగాను. భయే వాయువేగం సినిమా షూటింగ్ ప్రారంభించిన తర్వాత కథమీద దర్శకుడు ప్రశాంత్ మీద నమ్మకం పెరిగింది. 'భజేవాయువేగం ' సినిమా ఇప్పుడున్న నా ఇమేజ్‌కు సరైనమూవీ. హీరో అంటే మనం పోల్చుకునేలా ఉండాలి. అతనికి ఎదురయ్యే సమస్యలు, వాటిని సాల్వ్ చేసుకునేందుకు ఎంచుకునేమార్గాలు.. ఇవన్నీ ఇన్స్‌ఫైరింగ్ ఉండాలని భావిస్తా. అప్పుడే ఐడియల్ అతన్ని ప్రేక్షకులు హీరోలా చూస్తారు. హీరోగా నాకు కొంచెం సోషల్ కన్సర్న్ ఉంది. నేను చేసే పాత్రల మీద రిఫ్లెక్ట్ అవుతుంటుంది. మంచి ఎంటర్‌టైనర్ మెంట్ కూడా 'భజే వాయువేగం'లో ఉంటుంది.

యూవీ క్రియేషన్స్‌లో సినిమా చేస్తున్నా నంటే హీరోగా నాకొక పెద్ద బ్యానర్ దొరికిందని సంతోషించాను. యూవీలో చేస్తే మేకింగ్, పోస్ట్ ప్రొడక్షన్, రిలీజ్ అన్నీ సరిగ్గా జరుగుతాయి అనే నమ్మకం ఉంటుంది. 'భజే వాయు వేగం' సినిమాలో రెగ్యులర్ టైప్ పాటలు ఉండవు. సీరియస్‌గా కథ వెళ్తున్న టైమ్‌లో పాటవస్తే ఆడియెన్ష డిస్ట్రబెన్స్‌గా ఫీలవుతారు. ఈ సినిమాలో సెట్టయ్యిందే పాట పాపులర్ అయ్యింది.అయితే ఈ పాట మీదమాకు పెద్దగా కాన్సన్‌ట్రేషన్‌లేదు. ఈ పాట కథను ఎలా ముందుకు తీసుకెళ్తుంద అనేది ప్లాన్ చేసుకున్నాం. హీరోయిన్ ఐశ్వర్యమీన్‌కు సంబంధించి ట్విస్టు లేవి 'భజేవాయువేగం' సినిమాలో ఉండవు. ఆమెది ఇంపార్టెంట్ రోల్. కథను ముందుకు తీసుకెళ్తుంది.ట్రైలర్‌లో ఐశ్వర్యమీనన్‌కు సంబంధించి షాట్స్ తక్కువగా ఉన్నాయంటే కారణం ఆమెకు సంబంధించిన షాట్స్ పెడితే కథ రివీల్ అవుతుంది. ట్రైలర్ హీరో అడాప్ట్ చేసుకున్న కొడుకుగా చూపించాం. అక్కడ కథ మొదలవుతుంది. నాదృష్టిలో ఫైట్స్ చేయడం, విలన్‌ను ఎదిరించడం ఎలా హీరోయిజమే. తండ్రి కోసం నిలబడడం, నా అనుకున్న వాళ్ల కోసం ఎక్కడిదాకా అయినా వెళ్లడం, ప్రేమించిన అమ్మాయికోసం పోరాటం చేయడం కూడా హీరోయిజమే. నేను స్క్రిప్ట్‌లో ఇంటర్ ఫియర్‌కాను. కానీ నాకు అనిపించిన అంశాలలో డిస్కస్ చేస్తుంటాను. క్యారెక్టర్‌కు రెడీ అయ్యేందుకు మాత్రం టైమ్ కావాల్సి వస్తే తీసుకుంటా.'భజే వాయు వేగం' సినిమా క్రెడిట్ అంతా వందశాతం దర్శకుడితే. రాహుల్‌ను స్క్రీన్ మీద హ్యాపీడేస్ సినిమాలో చూశా. ఆరెస్పెక్ట్ కాను తనమీద ఇప్పటికీ ఉంది. రాహుల్ ఈ సినిమా చేసేందుకు ఇంట్రెస్ట్ చూపించాడు. హీరోగా చేస్తున్న టైమ్‌లో విలన్‌గా గ్యాంగ్ లీడర్, వాలిమై చిత్రాల్లో నటించడం రిగ్రేట్‌గా ఫీలవడం లేదు. అప్పటి దాకా నా సినిమాల రేంజ్‌వేరు. గ్యాంగ్ లీడర్ సినిమా రేంజ్ వేరు. నేను అమెరికా సహా చాలామంది ప్రేక్షకులకు గ్యాంగ్ లీడర్ ద్వారా గుర్తుండి పోయాను.

# 'పుష్ప 2 : ది రూల్' నుంచి కపుల్ సాంగ్..

'పుష్ప.. పుష్పరాజ్.. నీ యవ్వ తగ్గేదేలే' అంటూ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గడ్డం కింద చెయ్యి పెట్టి అడ్డంగా తిప్పితే .. వరల్డే షేకయింది. 'పుష్ప అంటే ఫ్లవర్ అనేకుంటివా.. ఫైర్' అంటే స్టార్స్ అందరూ ఫైర్ లెక్క ఫీలయ్యారు. ఇలా ఒక్కటేమిటి పుష్పరాజ్ అల్లు అర్జున్, ఆ పుష్పరాజ్‌ని క్రియేట్ చేసినక్రియేటర్‌గా సుకుమార్ ఒక హిస్టరీనే క్రియేట్ చేశారు. ఇప్పుడు చేశారు. ఇప్పుడు ఆ 'పుష్ప' కు కంటిన్యూగా రాబోతోన్న 'పుష్ప 2 : ది రూల్' పై ఆకాశమే అవధి అన్నట్లుగా అంచనాలున్నాయంటే .. 'పుష్ప' ఎలా ప్రేక్షక హృదయాలను దోచుకున్నాడో అర్థం చేసుకోవచ్చు.

ఆగస్ట్ 15న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోన్న 'పుష్ప 2 : ది రూల్ సినిమాకు సంబంధించి ప్రమోషన్స్ మొదలయ్యాయి. ఇప్పటికే విడుదలైన 'గ్లింప్స్ సాంగ్ 'సూసేకి అగ్గిరవ్వ మాదిరి వుంటాడే నా సామీ' లిరికల్ సాంగ్ మేకర్స్ వదిలారు. ఈ పాటకు సంబంధించిన ఇప్పటికే విడుదల చేసిన చిన్న ప్రోమో ఎలా వైరల్ అయిందో తెలిసిందే. మేకింగ్ విజువల్స్‌తో వచ్చిన ఈ కపుల్ సాంగ్. 'నా సామి' పాటను బీట్ చేసేలా రాక్ స్టార్ దేవీశ్రీప్రసాద్ కంపోజ్ చేశారు. అంతకు మించి అనేలా ఆస్కార్ విజేత చంద్రబోస్ సాహిత్యం అందించారు. ఇక త్వరలో 'పుష్ప 2 : ది రూల్' తో మరోసారి ప్రపంచంలోని సినిమా అభిమానులంతా ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ నట విశ్వరూపాన్ని చూడబోతోన్నారు. 90 సంవత్సరాల తెలుగు సినిమా చరిత్రలో మొదటిసారి తెలుగు నటుడి నటన చూసేందుకు ప్రపంచ దేశాలన్నీ ఎదురు చూస్తున్నాయంటే.. 'పుష్ప' ఇంపాక్ట్ ఏంటో అర్థం చేసుకోవచ్చు.

అల్లు అర్జున్, రష్మికమందన్న, ఫహాద్‌ఫాజిల్, ధనుంజయ్, సునీల్, అనసూయభరద్వాజ్ తదితరులు నటించిన ఈచిత్రానికి కథ- కథనం -దర్శకత్వం: సుకుమార్.బి, నిర్మాతలు: నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్, సినిమాటోగ్రాఫర్: మిరోస్లా క్యూబాబ్రోజెకా, సంగీతం: దేవిశ్రీ ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్:ఎస్.రామకృష్ణ - మోనికనిగొత్రే, లిరిసిస్ట్: చంద్రబోస్, సీఈఓ: చెర్రీ, బ్యానర్స్: మైత్రి మూవీ మేకర్స్ అసోసియేషన్స్ విత్ సుకుమార్ రైటింగ్స్. తదితరులు.





# ఎన్‌ఎస్ఐ తొలి మహిళా డైరెక్టర్‌గా..

దేశంలోనే ఏకైక చక్కెర సంస్థ అయిన నేషనల్ షుగర్ ఇనిస్టిట్యూట్ (ఎన్ఎస్ఐ)కు తొలి మహిళా డైరెక్టర్‌గా డాక్టర్ సీమా పరోహా బాధ్యతలను స్వీకరించారు. ఎనిమిది దశాబ్దాలకుపైగా చరిత్ర ఉన్న ఈ సంస్థను లాభాల బాటలో నడిపించడానికి పరిశోధనలెన్నో చేపడుతున్నారీమె. మధ్యప్రదేశ్‌కు చెందిన డాక్టర్ సీమా పిహెచ్‌డి పూర్తిచేసి, జవహర్‌లాల్ నెహ్రూ కృషి విశ్వ విద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేశారు. 2014లో కాన్పూర్‌లోని నేషనల్ షుగర్ ఇనిస్టిట్యూట్‌లో మొదట ప్రొఫెసర్‌గా చేరిన ఈమె, ఆ తర్వాత బయోకెమిస్ట్రీ విభాగానికి అధిపతిగా పదోన్నతి పొందారు. ఈ విభాగంలో సమూలమైన మార్పులు తీసుకొచ్చారీమె. నానోట్రూవరీ, డిస్టిలేషన్ యూనిట్ స్థాపించి, దాన్ని ఆధునీకరించడంలో డాక్టర్ సీమా కృషి ఎంతో ఉంది. ఆల్కహాలిక్ ఫరెమంటేషన్ సహా దుంపలు, తీపి జొన్నలు, సరుగుడు, మొక్కజొన్న వంటి ప్రత్యామ్నాయ ముడిపదార్థాల నుంచి ఇథనాల్ ఉత్పత్తిలో కీలకపాత్ర పోషించారీమె. గంగా, యమునా పరీవాహక ప్రాంతంలో ఉండే డిస్టిలరీ యూనిట్ల కోసం చార్టర్‌ను రూపొందించడంలో డాక్టర్ సీమా ముందడుగు వేశారు. అలాగే ఢిల్లీ సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుతో సమన్వయం చేస్తూ చక్కెర కర్మాగారాల్లో ఉత్పత్తి అయ్యే వ్యర్థ జలాలను శుద్ధి చేయడంలో మార్గాలను సూచించారీమె. ఈ సంస్థలోకి అడుగుపెట్టేటప్పుడు తొలి మహిళగానే ఉద్యోగంలోకి వచ్చా. ఇప్పుడీ డైరెక్టరుపదవిలో మరెన్నో సవాళ్లు ఎదుర్కోవలసి ఉంటుంది. షుగర్ ఇనిస్టిట్యూట్‌ను యూనివర్సిటీగా మార్చడానికి నేను చేసిన ప్రయత్నం సఫలమైంది. ప్రస్తుతం డిప్లొమా కోర్సులను అందిస్తున్నాం. త్వరలో రెండేళ్ల కోర్సును డిగ్రీ చేయనున్నాం. అంతేకాదు, ఎన్ఎస్ఐలో పరిశోధనపై ఆసక్తి ఉన్నవారికి ఆహ్వానం పలుకుతున్నాం. అలాగే చక్కెర తయారీలో వృథాగా విడుదలయ్యే కలుషిత నీటిని తిరిగి వినియోగించడానికి చేపట్టిన పరిశోధనలు మంచి ఫలితాలిచ్చాయి. ఈ నీటిలో మినరల్స్‌ను కలపడం ద్వారా తాగునీటిగా మార్చొచ్చు. త్వరలో ప్యాక్డ్ మినరల్ వాటర్ సిద్ధం చేసి 'చెరకు నీరు' పేరుతో మార్కెట్‌లోకి తీసుకొస్తామని చెబుతున్నారు డాక్టర్ సీమా.

# పొగాకు మహమ్మారిపై నారీ సమరం

**31 మే ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని, హైదరాబాద్‌లోని ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఎఐఎన్యూ) దిల్‌షుక్‌నగర్ ప్రముఖ మహిళా యూరాలజిస్ట్ డాక్టర్ దీప్తి సురేఖ ముమ్మిడి పొగాకు వాడకంతో ముడిపడి ఉన్న క్లిష్టమైన ఆరోగ్య ప్రమాదాలను ఎత్తిచూపుతూ, బలమైన నివారణ చర్యలు మరియు ప్రజా విద్య కోసం చర్యలకు పిలుపునిచ్చారు.**

యూరోలిజికల్ హెల్త్ నిపుణురాలు, అయిన డాక్టర్ దీప్తి, పొగాకు, మూత్ర వ్యవస్థపై చూపే తీవ్ర ప్రభావాన్ని నొక్కి చెప్పారు. 'మూత్రాశయం క్యాన్సర్, మూత్రపిండాల వ్యాధి మరియు ఇతర మూత్ర సంబంధ రుగ్మతలకు పొగాకు వాడకం ప్రధాన ప్రమాదకారకం' అని ఆమె తెలిపారు.



డా. దీప్తి సురేఖ ముమ్మిడి

పొగాకులోని విషపదార్థాలు మూత్రం ద్వారా విసర్జించబడతాయి. అంటే మూత్ర నాళం ఈ హానికరమైన పదార్థాలకు గురవుతుంది. ఇది క్యాన్సర్ మరియు ఇతర తీవ్రమైన ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని గణనీయంగా పెంచుతుంది. ఆందోళనకరమైన గణాంకాలను ఎత్తిచూపిన డాక్టర్ దీప్తి, ధూమపానం చేయని వారి కంటే ధూమపానం చేసేవారికి మూత్రాశయం క్యాన్సర్ వచ్చే అవకాశం మూడు రెట్లు ఎక్కువ అని తెలిపారు. ఇంకా, పొగాకు వినియోగదారులలో మూత్రపిండాల క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా గణనీయంగా ఎక్కువగా ఉంటుంది. కేవలం ఊపిరితిత్తులు మాత్రమే కాదు, మూత్రపిండాలు, మూత్రాశయంతో సహా శరీరంలోని ప్రతిభాగం ప్రమాదంలో ఉంది అని ఆమె హెచ్చరిస్తున్నారు. ఈ సంవత్సరం ప్రపంచ పొగాకు రహిత దినోత్సవం ఇతివృత్తం 'విడిచి పెట్టడానికి కట్టుబడి ఉండండి'. డాక్టర్ దీప్తి సందేశంతో ధూమపానాన్ని విడిచిపెట్టి జీవితాన్ని మార్చే నిర్ణయం తీసుకునే అవకాశంగా ఈ రోజును వినియోగించుకోవాలని ఆమె ప్రజలను కోరుతున్నారు. 'పొగాకును విడిచిపెట్టడం వల్ల యూరోలాజికల్ క్యాన్సర్లు వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుంది మరియు మొత్తం ఆరోగ్య ఫలితాలను మెరుగు పరుస్తుంది'. అని ఆమె చెప్పారు.

'దీర్ఘకాలిక ధూమపానం చేసేవారికి కూడా, ఇప్పుడు ఆపడం వల్ల చెప్పుకోదగిన ఆరోగ్య ప్రయోజనాలకు దారితీయవచ్చు మరియు ప్రాణాలను కాపాడవచ్చు. డాక్టర్ దీప్తి పొగాకు అమ్మకాలు మరియు ప్రకటనల చుట్టూ నిబంధనలను బలోపేతం చేయాలని మరియు పొగాకు వాడకాన్ని తగ్గించే లక్ష్యంతో ప్రజారోగ్య ప్రచారాలకు మద్దతు ఇవ్వాలని విధాన నిర్ణేతలకు పిలుపునిచ్చారు. 'పొగాకు వాడకాన్ని నిరుత్సాహపరిచి మరియు మన సమాజాలను, ముఖ్యంగా యువతను ఈ ప్రమాదకరమైన వ్యసనానికి బలైపోకుండా రక్షించే బలమైన విధానాలు మనకు అవసరం' అని ఆమె నొక్కి చెప్పారు. చివరగా, డాక్టర్ దీప్తి ప్రతి ఒక్కరికీ పొగాకు మహమ్మారిని ఎదుర్కోవడంలో వారి సమిష్టి బాధ్యతను గుర్తు చేశారు. 'ఈ ప్రపంచ పొగాకు రహిత దినోత్సవం సందర్భంగా, ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన, పొగాకు రహిత జీవితానికి కట్టుబడి ఉండాలని నేను కోరుతున్నాను. మీరు ధూమపానం చేసేవారైనా, ఆరోగ్య సంరక్షణ ప్రదాత అయినా, లేదా పాలసీ మేకర్ అయినా, పొగాకుకు వ్యతిరేకంగా ఈ పోరాటంలో మనలో ప్రతి ఒక్కరికి పాత్ర ఉంది' అని ఆమె తెలిపారు. డాక్టర్ దీప్తి సురేఖ ముమ్మిడి హైదరాబాద్‌లోని ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఎఐఎన్యూ)లో ప్రముఖ యూరాలజిస్ట్. మూత్ర సంబంధ వ్యాధులకు చికిత్స చేయడంలో విస్తృతమైన అనుభవంతో, ఆమె పొగాకు విరమణ మరియు ప్రజారోగ్య అవగాహన కోసం రోగ ఫలితాలను మెరుగుపరచడానికి మరియు పొగాకు వాడకం వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాల గురించి అవగాహన పెంచడానికి ఆమె చేసిన కృషి గణనీయంగా దోహదపడింది.

## జంతికలు కరకరలాడేలా..



**జంతికలు కరకరలాడే** రావడానికి చాలా పద్ధతులు ఉంటాయి. అందులో ఒక పద్ధతి ఇది. కప్పు బియ్యప్పిండికి రెండు కప్పుల సెనగపిండి తీసుకుని ఉండల్లేకుండా జల్లెడ పట్టుకోవాలి. రెండు చెంచాల వెన్నపూసని కాచి వేడిచేసి పిండిలో వెయ్యాలి. జంతికల పిండిని చన్నీళ్లతో కాక గోరువెచ్చని నీళ్లతో కలిపి చూడండి. పిండిని మరీ గట్టిగా, మరీ జారుగా కాకుండా కలపాలి. అలాగే ముద్ద కలిపిన తర్వాత తడి వస్త్రంతో పైన కప్పేయాలి. ఓ పదిహేను నిమిషాలు ఉంచిన తర్వాతే ఆ పిండిని వాడాలి. అలాగే వేయించేటప్పుడు జంతికలని ఎక్కువ సేపు నూనెలో ఉంచొద్దు. అలా ఉంచితే జంతికలు గట్టిగా ఉంటాయి. రంగుమారగానే జంతికల్ని బయటకు తీసేయాలి. జంతికలు మరీలావుగా ఉండే గొట్టం నుంచి వేయొద్దు. అవి సరిగా వేగక మెత్తగా ఉంటాయి. పిండిలో చెంచా వాము వేసి చూడండి. చాలా రుచిగా ఉంటాయి. అజీర్తి సమస్యలు రాకుండా ఉంటాయి.

## చెలి చిట్కా

✦ బెండకాయకూర కరకరలాడుతుండా లంటే ముందురోజు రాత్రి బెండ కాయలను తరిగివుంచు కొని మర్నాడు కూర చేయండి.

✦ ఉడకబెట్టిన పొట్టుతీసిన ఆలుగడ్డలు నల్లబడకుండా వుండాలంటే నల్లటి ఉప్పు నీటిలో ఉంచండి.

## వంటింట్లో మ్యాట్లు





**వంటింట్లో** ఎక్కువసేపు నిలబడాల్సి ఉంటుంది. దానికి తోడు ఆ గదిలో తడి ఎక్కువగా ఉంటుంది. నిల్చున్నప్పుడు కాళ్లు, మడమలపై భారం ఎక్కువగా పడుతుంది. అలా కాకుండా నొప్పి నుంచి ఉపశమనం కలిగించడంతో పాటు తడ పీల్చుకోవడానికి వంటగట్టుకు వారంగా వేసుకొనేందుకు కిచెన్ మ్యాట్లు వస్తున్నాయి. చూడ్డానికీ బాగుంటున్నాయి.

# వేసవిలో కుంకుమపువ్వు తేజస్సు !

అసలే వేసవికాలం. ఉష్ణోగ్రతలు పెరిగే కొద్ది చర్మ సమస్యలు పెరిగే అవకాశం ఎక్కువ. సూర్యరశ్మి వల్ల చర్మం సహజ నూనెలను కోల్పోయి కళావిహీనంగా కనిపిస్తుంది. వేసవిలో బయటకి వెళ్లినా చర్మాన్ని కాంతిమంతంగానూ, ఆరోగ్యంగానూ కనిపించేలా చేయడానికి కుంకుమపువ్వు చక్కని పరిష్కారం . అదెలా అంటే..

✦ కుంకుమపువ్వులో ఉండే క్రోసిన్, క్రోసెటిన్, యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని యూవీ కిరణాల నుంచి కాపాడతాయి. ఇందుకు మీరు రోజూ ఉపయోగించే సన్‌స్క్రీన్ లోషన్‌లో కాస్త కుంకుమపువ్వు కలిపి రాస్తే ఎండతాపం నుంచి చర్మం సురక్షితంగా ఉంటుంది.




✦. ఇందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు, సూర్యరశ్మి వల్ల ఏర్పడే పిగ్మెంటేషన్‌ను తగ్గిస్తుంది. దీని కోసంకావాల్సినంత పెరుగు లేదా పాలు తీసుకుని చిటికెడు కుంకుమపువ్వు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి పావుగంటాగి చల్లటి నీటితో శుభ్రం చేస్తే సరి. చర్మం కాంతిమంతంగా అయి, డార్క్‌స్పాట్స్ కూడా తగ్గుతాయి.

✦ కుంకుమపువ్వు వాడటంవల్ల చర్మం సహజ తేమను కోల్పోకుండా ఉంటుంది. ఇందుకు గ్లాసు నీటిలో చిటికెడు కుంకుమపువ్వు వేసి రాత్రంతా నానబెట్టి మరుసటి రోజు ఉదయం తాగాలి. దీనివల్ల సహజ మెరుపు సంతరించుకుంటుంది.

✦ దీనిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు యూవీ కిరణాలతో పోరాడి అకాల వృద్ధాప్యఛాల్ని దరిచేరనీయకుండా చేస్తాయి. కుంకుమపువ్వులో ఉండే కెరోటినాయిడ్స్ మెలనిన్ ఉత్పత్తిని తగ్గించి చర్మాన్ని ప్రకాశవంతంగా చేస్తాయి. అంతేకాదు విటమిన్, ఖనిజాలు పుష్కలంగా ఉండి రోగ నిరోధక శక్తిని మెరుగు పరుస్తాయి.

# మొహాన్ని మెరిపిస్తాయి !

చర్మం ప్రకాశవంతంగా మారడానికి.. ముఖవర్చస్సు మరింతగా ఇనుమడించడానికి ఫేషియల్స్ వేసుకోవడం సహజం అయితే వాటితో పాటు అప్పుడప్పుడూ ఫేస్ పీల్స్ కూడా వేసుకుంటూ ఉండాలి. అయితే ఫేస్ పీల్స్ అనగానే.. పార్లర్‌కే వెళ్లక్కర్లేదు. ఇంట్లో లభ్యమయ్యే పదార్థాలను ఉపయోగించే అద్భుతమైన ఫేస్ పీల్స్ తయారుచేసుకుని, ముఖానికి వేసుకోవచ్చు. మరి, ఆ పదార్థాలేంటి తెలుసుకుందాం..



**కీరాదోస..** అరకప్పు కీరాదోస గుజ్జు తీసుకుని అందులో కోడిగుడ్డులోని తెల్లసొన, చెంచా నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా వేసుకుని 20 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇందులో ఉన్న కీరాదోస.. పిగ్మెంటేషన్ సమస్యను తగ్గించడంతో పాటు ముడతలు, సన్నని గీతలు వంటివి కూడా తగ్గుముఖం పట్టేలా చేస్తుంది.

**ఫైనాపిల్ /బొప్పాయి..** అరకప్పు ఫైనాపిల్ ముక్కలు, పావు కప్పు బొప్పాయి ముక్కలు తీసుకుని మెత్తని పేస్టులా చేసుకోవాలి. తర్వాత అందులో అరచెంచా ఆర్గానిక్ తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి మాస్క్‌లా వేసుకుని 20 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ఓసారి, చల్లని నీటితో మరోసారి ముఖాన్ని శుభ్రం చేసుకుని పొడి వస్త్రంతో తుడుచుకోవాలి.



**ఓట్స్‌తో..** బాగా గిలక్కొట్టిన కోడిగుడ్డులోని తెల్లసొనలో మెత్తగా చేసుకున్న అరచెంచా అవకాడో, రెండు చెంచాల తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమానినన ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయాలి. 20 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మాస్క్ వేసుకోవడం వల్ల చర్మంపై ఉండే బ్లాక్‌హెడ్స్ సులభంగా తొలగిపోతాయి.

**అవకాడోతో..** బాగా గిలక్కొట్టిన కోడిగుడ్డులోని తెల్లసొనలో మెత్తగా చేసుకున్న అరచెంచా అవకాడో, రెండు చెంచాల తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయాలి. 20 నిమిసాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మాస్క్ చర్మంలోని తేమని అధిక సమయ నిలిపి ఉంచడానికి బాగా తోడ్పడుతుంది. ఫేస్ పీల్స్ వేసుకున్న తర్వాత ఎండలోకి వెళ్లే ముందు సన్‌స్క్రీన్ లోషన్ విధగా రాసుకోవాలి. లేదంటే ట్యాన్ సమస్య బారిన పడే అవకాశాలు ఎక్కువ.

# ఆఫీసులో మాట్లాడాలా వద్దా?

**ఒకరితో మరొకరు మాట్లాడటం, అభిప్రాయాలు పంచుకోవడం.. లాంటి సోసల్ ఇంటరాక్షన్ ఆఫీసులోనే కాదు,** రోజువారీ ప్రక్రియలోనూ అవసరమే. అయితే దానికీ కొన్ని పరిమితులు ఉంటాయి. కొత్తగా కాలేజీ నుంచి ఆఫీసులోకి అడుగుపెట్టారు. కాబట్టి, అక్కడి సీరియస్ వాతావరణం మీకు ఇంకా అలవాటు కాలేదేమో!




సాధారణంగా సంస్థలు తమ ఉద్యోగుల ఉత్పాదకత పెంచాలి అనుకుంటాయి. ఇక సీనియర్లు కొత్తతరం త్వరగా నేర్చుకుని పని అందుకోవాలని కోరుకుంటారు. ఇది ఎక్కడైనా సహజమే! పరిచయం పెంచుకోవాలన్న తాపత్రయంలో మరీ ఎక్కువ సమయం గడిపేస్తున్నారేమో గమనించుకోండి. అలాంటప్పుడు మీపై సమయం వృథా చేస్తోందన్న దురభిప్రాయం కలగడం మామూలే. రోజంతా సీట్లోనే ఉండమని ఎవరూ అనరు. అలాగని అస్తమానూ మాటలతో గడిపేస్తాను అన్నా ఊరుకోరు. కాబట్టి, అమ్మాయైనా అబ్బాయైనా ఎంతసేపు మాట్లాడుతున్నామన్న దానిపై పరిమితి పెట్టుకోవడం మేలు. ఇంకా కొత్త కాబట్టి, మీ ఉద్యోగ నైపుణ్యాలను పెంచుకోండి. పని వివరాలు తెలుసు కోవడం సందేహాలను నివృత్తి చేసు కోవడంపై ఎక్కువ దృష్టి పెట్టండి. ఎందుకంటే ఇప్పుడు మీరు ఉద్యోగి. ఆ ఉద్యోగ బాధ్యతలు, వాటిని నిర్వర్తించడవంలో మీ పాత్రను అర్థం చేసుకుంటూ సాగండి. అప్పుడు ఏ సమస్యా ఉండదు. కొద్ది సమయమే మాట్లాడుతున్నా అంటారా.. అయితే పని ప్రాంతంలో జోకులు, సొంత విషయాలను పక్కన పెట్టేస్తే సరి. ఇంతరులకూ ఇబ్బంది ఉండదు.

# సెలవుల్లో సరదాగా..

రెండు జట్లు.. ఏడు రాళ్ల లేదా పెంకులు.. ఒక టెన్నిస్ బంతి. ఆ రాళ్లను ఒకదానిపై ఒకటి టవర్‌లా పేర్చి ఒక జట్టు దాన్ని పడగొట్టి మళ్లీ కడుతూ ఉంటే ప్రత్యర్థి జట్టు ఈ రాళ్లను చెదరగొడుతూ ఉండాలి. ఆడటానికి ఓపిక ఉండాలే గానీ వయసుతో సంబంధంలేదు. ఆడేవాళ్లంతా చురుకుగా అలర్ట్‌గా ఉంటూ ఆ రాళ్లను పేరుస్తూ ఉంటే వేరే వాళ్లు చెదరగొడుతూ ఉంటారు. దీన్నే లగోరీ అనీ, ఏడు రాళ్లాట అనీ పిలుస్తారు. సరదాగా ఆరుబయట ఆడే ఈ లగోరీకి దేశవిదేశాల్లో కూడా మంచి క్రేజ్ ఉందని తెలుసా! అంతేనా.దీనికి జాతీయ స్థాయిలో ఛాంపియన్స్ ఉన్నారు. అంతర్జాతీయ స్థాయిలో టోర్నమెంట్లు జరుగుతాయి. దీనికి ప్రపంచ కప్ కూడా ఉంది. చాలా చోట్ల ఈ ఏడురాళ్లాటని విద్యాసంస్థల్లో కూడా భాగం చేశారట. ఇంత చరిత్ర ఉన్న ఈ లగోరీ ద్వాపరి యుగం నుంచే ఉందట. శ్రీకృష్ణుడు తన స్నేహితులతో ఎక్కువగా ఈ ఏడుపెంకులాటే ఆడేవా డట.





దాన్ని రిఫరెన్స్ గా తీసుకునే ఈ లగోరీని రూపొందించారట. గోవాలో జాతీయక్రీడలకి ఒక ఆటని ఎంపిక చేయా ల్సి వచ్చినప్పుడు అక్కడి క్రీడల మంత్రి ఈ లగోరీని ఎంపిక చేశాడట. ఆ తర్వాత దీన్ని గురించి ప్రధానమంత్రి మోదీ కూడా మన్‌కీబాత్‌లో ప్రస్తావించి తన చిన్ననాటి రోజులను గుర్తుచేసుకున్నారు. ఇంతటి చరిత్ర గల ఈ ఏడు రాళ్లాట మన భారత సంతతికి చెందినది. తలుచుకుంటేనే ఎంతో గర్వంగా అనిపిస్తుంది కదూ.. ఇంకెందుకు ఆలస్యం.. ఈ లగోరీని పిల్లలకి నేర్పించండి. ఈ వేసవి సాయంత్రాల్లో మీరూ వాళ్లతో కలిసి ఆడేసేయండి.

# పిలిస్తే పలికే జగన్నాథుడు

**పాండవులను అవమానించాలనుకున్న** దుర్యోధనుడు వారి వద్దకు దుర్వాసమునిని పంపాడు. శిష్యులతో సహా వెళ్లిన ముని తాము ఆకలితో వచ్చామని చెప్పాడు. అది విన్న ధర్మజుడు మీరాకతో మా పర్ణశాల పావనమైంది. స్నానంచేసి రండి, భోజనం సిద్ధం చేస్తా అన్నాడు. ఇందరికి ఎలా వడ్డిస్తాడో చూద్దాం అనుకున్నాడు దుర్వాసముని. అక్షయపాత్ర నుంచి రోజుకొక్కసారే ఆహారం లభిస్తుంది. ఇప్పుడేం చెయ్యాలి? అనుకుంది ద్రౌపది. భక్తితో కృష్ణుణ్ణి స్మరించి నిండుసభలో నన్ను దుశ్శాసనుడు అవమానించగా ఆదుకున్నావు! ఇప్పుడు మహర్షి గణానికి అతిథ్యమివ్వడంలో భంగం కలగనివ్వకు కృష్ణ అంటూ వేడుకుంది. శ్రీకృష్ణుడు క్షణాల్లో ప్రత్యక్షమై, బాగా ఆకలిగా ఉంది. తినడానికి ఏమైనా ఇవ్వమ్మా అన్నాడు. నువ్వు కూడా నన్ను పరీక్షిస్తున్నావా? అంటూ బిక్కమొహం పెట్టి సమస్యను వివరించింది ద్రౌపది. కృష్ణుడు నవ్వి అక్షయపాత్రను తెమ్మని చెప్పాడు. అక్షయపానరత అడుగున అతుక్కుని ఉన్న మెతుకును చూపి దీనిని పెట్టామన్నాడు. ద్రౌపతి అలానే చేసింది. అది తిని, దుర్వాసుడు ఆశీర్వదించి వెళ్లాడు, దిగులుపడకు అన్నాడు. ముని బృందానికి అక్షయపాత్రలోంచి వడ్డించగా అందరూ తృప్తిగా తిన్నారు. కృష్ణుడి మహత్తుకు ద్రౌపదితో బాటు పాండవులంతా సంతోషించారు. భక్తుల పట్ల భగవంతుడికి ఎంత కరుణో చూడండి. పిలిచిన క్షణమే వచ్చి ఆదుకున్నాడు అన్నాడు దుర్వాసుడు తన శిష్యులతో.



ఆధ్యాత్మికం

# చక్కటి ప్రణాళిక అవసరం



పట్టు చిక్కాలంటే ప్రణాళిక అవసరం ఈ తరం మహిళలు ఇంటి నిర్వహణే కాదు ఆఫీసు బాధ్యతల్నీ ఆత్మవిశ్వాసంతో అందిపుచ్చుకుంటున్నారు. అయితే, ఇక్కడ రాణించాలంటే కొంత నేర్పరితనం, మరికొన్ని మెలకువలనూ అలవరుచుకోవాలి. అవేంటంటే..

◆ పనులు సమర్థంగా పూర్తి చేయాలంటే దాని మీద కచ్చితమైన అవగాహన ఉండాలి. అప్పుడే వాటిల్లో దేనికి ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వాలో అర్థమవుతుంది. చక్కటి ప్రణాళిక తెలుసుకోగలుగుతారు. పని ఒత్తిడిని తగ్గించుకోగలరు.

◆. పని ప్రదేశంలో సానుకూల వాతావరణం లేకపోతే అది ఉత్పాదకత మీద ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. అందరినీ కలుపుకొని పోవడం, ఉద్యోగుల సమస్యలపైనా దృష్టిపెట్టడం, వెనకబడిన వారికి చేయూతనివ్వడం వంటివన్నీ మీకు బలాన్ని చేకూరుస్తాయి. ఎంతటి క్లిష్ట పరిస్థితుల్లో అయినా మీతో కలిసి పనిచేయడానికి వారూ ఆసక్తి చూపుతారు. ఆ బృంద స్ఫూర్తి కెరియర్‌లో ముందుకు వెళ్లేందుకు సాయం చేస్తుంది.

◆ అందరికీ అన్నీ తెలిసి ఉండాలనేం లేదు. కానీ, ఎప్పటికప్పుడు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మీ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారా మరింత వేగంగా, సమర్థంగా పనిచేయొచ్చు. అనుభవజ్ఞుల సలహాలు, సూచనలను పాటించడం ద్వారా పనిని మెరుగుపరుచుకోవచ్చు.



# వరల్డ్ కప్‌లో హై స్కోరు మ్యాచ్‌లు

## ఒకే మ్యాచ్‌లో 400కు పైగా ఇరుజట్ల స్కోరు

## టి 20లు ఇప్పటి వరకూ 8 ఎడిషన్లు

## ప్రపంచ కప్‌లో చరిత్ర సృష్టించిన ఇంగ్లాండ్

**ఢిల్లీ:** టీ 20 టోర్నీ జూన్ రెండు నుండి ప్రారంభం కానుంది. అమెరికా, వెస్టిండీస్ దేశాలు సంయుక్తంగా ఆతిధ్య మిస్తోన్న ఈ మెగా టోర్నీలో 20 దేశాల జట్లు పాల్గొంటున్నాయి. కాగా ఇప్పటి వరకూ జరిగిన టీ 20 ప్రపంచ కప్ మ్యాచ్‌ల్లో అత్యధిక స్కోర్లు గూర్చి తెలుసుకుంటే ఆసక్తికరమైన విషయాలు వెల్లడవుతున్నాయి. ఇంత వరకూ ఎనిమిది ఎడిషన్ల పాటు జరిగిన ఈ టీ 20 వరల్డ్ కప్‌లో ఒకే మ్యాచ్‌లో అత్యధిక రన్స్ నమోదైన సందర్భాలు చాలానే ఉన్నాయి. ఒకే మ్యాచ్‌లో ఇరు జట్ల స్కోర్లు కలిపి 400కు పైగా రన్స్ చోటు చేసుకున్న సందర్భాలు మూడు ఉండగా, 350కు మించి పరుగులు నమోదైన సందర్భాలు 20 ఉన్నాయి. 75 సార్లు 300కు పైగా స్కోరు నమోదయ్యాయి. టీ 20 ప్రపంచ కప్-2016లో ఇంగ్లాండ్ చరిత్ర సృష్టించింది. దాదాపు అసాధ్యమనుకున్న లక్ష్యాన్ని ఇంకో రెండు బంతులు మిగిలి ఉండగానే సెకండ్ బ్యాటింగ్ చేసిన జట్లు ఛేదించడం అప్పట్లో ఓ సెన్సేషన్.

ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా ఆ ఎడిషన్ సూపర్ 10లో భాగంగా జరిగిన ఈ నెయిలన బైటర్ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 4 వికెట్లకు 229 పరుగులు చేసి ఇంగ్లండ్ ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. హాషీమ్ ఆమ్లా, క్వింటన్ డికాక్, జీన్ పాల్ డుమినీలు హాఫ్ సెంచరీలతో కదం తొక్కారు. కాగా 230 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ తొలుత కొంత తడబడినా జో రూట్ 44 బంతుల్లో 83 పరుగుల ఊచకోతతో 19.4 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మొత్తం మీద రెండు జట్లూ కలిపి 39.4 ఓవర్లలో 459 పరుగులు సాధించాయి. ఇక ఈ హై స్కోరు జాబితాలో రెండోది మొట్ట మొదటి ఎండిషన్ 2007 టీ 20 వరల్డ్ కప్‌లో భాగంగా ఇండియా, ఇంగ్లాండ్ మధ్య జరిగిన మ్యాచ్ ఒక మైలు రాయి అయింది. భారత క్రికెట్ అభిమనుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మ్యాచ్ ఇది. స్టువర్ట్ బ్రాడ్ యువరాజ్ సింగ్ ఒకే ఓవర్‌లో 6 బంతులను 6 సిక్సులుగా మలచి క్రీడాభిమానులను ఉర్రూతలూగించిన మ్యాచ్ ఇదే కావడం గమనార్హం. దక్షిణాఫ్రికాలోని డర్బన్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇండియా 4 వికెట్లకు 218 పరుగులు చేసి భారీ లక్ష్యాన్ని ఇంగ్లాండ్ ముందుంచింది. తొలుత గంభీర్, సెహ్వాగ్‌లు శుభారంభానివ్వడంతో భారత్ 180, 190 పరుగులు చేసేలా కనిపించింది. అప్పుడే ఇంగ్లాండ్ బౌలర్ ఆండ్రూ ఫ్లింటాఫ్ యువరాజ్‌ను రెచ్చగొట్టాడు. దీంతో తరువాత ఓవర్ వేసిన స్టువర్ట్ బ్రాడ్‌కు యువరాజ్ చుక్కలు చూపించాడు. 6 బంతులను 5 సిక్సులుగా మలిచి బ్యాట్‌తో సమాధానమిచ్చాడు. 16 బంతుల్లోనే 7 సిక్సర్లతో 58 పరుగులు చేసి రికార్డు సృష్టించాడు. 219 పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లాండ్ సైతం ధాటిగానే ఆడింది. విక్రమ్ సోలంకి, కెవిన్ పీటర్సన్ వంటి వారు విజయతీరాలకు చేర్చేందుకు ప్రయత్నించినా 200 పరుగులకే పరిమితమై 18 పరుగుల తేడాతో భారత్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మొత్తం మీద 418 పరుగులు నమోదయ్యాయి. ఇక టీ 20 వరల్డ్ కప్ తొలి సీజన్ 2007లోని మొదటి మ్యాచ్ అది. వెస్టిండీస్, దక్షిణాఫ్రికా జట్ల బ్యాటింగ్ విశ్వరూపం చూసి క్రికెట్ ప్రపంచమే ఔరా అన్న సందర్భం.

సిక్సర్ల రోబో క్రిస్ గేల్ ప్రపంచానికి పరిచయమైన రోజది. 57 బంతుల్లో 10 సిక్సర్లతో 117 పరుగులు చేసిన అతడు ఓ రకంగా చెప్పాలంటే బంతులను ఊచకోత కోశాడు. టీ 20 ఫార్మేట్ ఎంత మజాగా ఉంటుందో ప్రపంచానికి చూపించాడు. కానీ మ్యాచ్ ఫలిం వెస్టిండీస్‌కు అనుకూలంగా రాలేదు. తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ గేల్ విధ్వంసంతో 6 వికెట్లకు 205 పరుగులు చేసింది. 206 పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా కేవలం 2 వికెట్లు కోల్పోయి 17.4 ఓవర్లలోనూ లక్ష్యాన్ని అలవోకగా ఛేదించింది.

గిబ్స్ 55 బంతుల్లో 90 రన్స్‌తో చెలరేగి ఆడటంతో దక్షిణాఫ్రికా సునాయాసంగా విజయతీరాలకు చేరింది. ఈ మ్యాచ్‌లో మొత్తం 413 పరుగులు నమోదయ్యాయి.

# టి 20 ర్యాంకింగ్స్‌లో టాప్‌లో అక్షర్



**ఢిల్లీ:** టీ 20 ర్యాంకుల్లో టీమ్ ఇండియా యంగ్ ప్లేయర్స్ అక్షర్ పటేల్, అర్షదీప్ సింగ్ సత్తా చాటారు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 ర్యాంకులను విడుదల చేంది. అందులో 660 పాయింట్లతో ఒక స్థానాన్ని మెరుగుపర్చుకుని అక్షర్ 3వ ర్యాంక్‌కు చేరగా, అర్ష్‌దీప్ మాత్రం మూడు స్థానాలు ఎగబాకి 16వ ర్యాంక్‌ను సాధించాడు. రవి బిష్ణోయ్ 659 పాయింట్లతో 5వ స్థానాన్ని దక్కించుకున్నాడు. అలాగే టీ 20 బ్యాటింగ్ ర్యాకింగ్స్‌లో సూర్యకుమార్ యాదవ్ 861 పాయింట్లతో ఫస్ట్ ప్లేస్‌లో ఉన్నాడు. కాగా ఇంగ్లాండ్ బ్యాటర్ ఫీల్ సాల్ట్ 788 పాయింట్లు, రిజ్వాన్ 769 పాయింట్లు, బాబర్ అజామ్ 761 పాయింట్లు, మార్క్రమ్ 733 పాయింట్లతో తర్వాత స్థానాల్లో ఉన్నారు. యశస్వి జైస్వాల్ 714 పాయింట్లతో ఒక స్థానాన్ని మెరుగుపర్చుకుని 6వ ర్యాంక్‌ను సాధించాడు. ఆల్ రౌండర్ల జాబితాలో శ్రీలంకప్లేయర్ వనిందు హసరంగ 228 పాయింట్లతో టాప్ ర్యాంకర్‌లో ఉండగా, వరల్డ్ కప్‌లో భారత్ జట్టు వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్య 185 పాయింట్లతో ఒక్కడే 6వ స్థానంలో నిలిచాడు.







**ఢిల్లీ:** భారత్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధు సింగపూర్ ఓపెన్‌లో పరాజయంపాలైంది. చిరకాల ప్రత్యర్థి కరోలినా మారిన్‌పై తన పరాజయాల పరంపర కొనసాగుతూనే ఉంది. గురువారం అత్యంత ఉత్కంఠ భరితంగా జరిగిన మ్యాచ్‌లో 21-13, 11-21, 20-22 తేడాతో మారిన్‌పై సింధుఓడిపోయింది. దీంతో సింగపూర్ ఓపెన్‌లో సింధు ప్రీ కార్వర్టర్స్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. తొలి సెట్‌ను 21-13తో ఈజీగానే గెలిచిన సింధు రెండో సెట్‌లో ఆ జోరు చూపించ లేకపోయింది. మారిన్ విజృంభించడంతో సెట్ 11-21తో కోల్పోయింఇ. చెరోసెట్ గెలిచిన తర్వాత నిర్ణయాత్మకమైన మూడోసెట్‌లో ఇద్దరూ పోటాపోటీగా పోరాడారు. అయితే కీలక దశలో పుంజుకున్న సింధు 18-15 ఆధిక్యంలోకి చేరింది. అయితే ఈ దశలో మారిన్‌ఒక్కసారిగా చెలరేగింది. వరుసపాయింట్లతో సెట్‌ను 22-20తో ముగించింది.

# ఆల్ రౌండ్ షోతో చిత్తయిన పాక్

## 178 తేడాతో ఇంగ్లండ్ మహిళా జట్టుకు సిరీస్

**ఢిల్లీ:** మహిళల మూడు టీ 20, మరో మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్‌లో పర్యటిస్తున్న పాకిస్తాన్ మహిళా క్రికెట్ జట్టు కనీసం ఒక్క విజయం కూడా సాధించకుండానే రిక్త హస్తాలతో ఇంటిబాట పట్టింది. ఈ పర్యటనలో తొలుత మహిళల టీ 20 సిరీస్‌ను 0-3 తేడాతో కోల్పోయిన పాకిస్థాన్ తజాగా జరిగిన మూడో వన్డేతో సిరీస్‌ను సైతం 0-2 తేడాతో కోల్పోయింది. మూడో వన్డేలో ఇంగ్లండ్ 178 పరుగుల భారీ తేడాతో పాకిస్థాన్‌ను చిత్తుగా ఓడించి సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 302 పరుగుల భారీ స్కోర్ చేయగా, ఆ ఛేదనలో చేతులెత్తేసిన పాక్ 29.1 ఓవర్లలో 124 పరుగులకే ఆల్ ఔట్ అయింది. నాట్ సీవర్ బ్రంట్ ఆల్ రౌండ్ షోతో ఇరగదీసి ఇంగ్లండ్‌ను ఒంటిచేత్తో గెలిపించింది. తొలుత బ్యాటింగ్‌లో అజేయ సెంచరీతో 124 పరుగులతో నాటౌట్‌గా చెలరేగిన బ్రంట్, ఆ తర్వాత బౌలింగ్‌లోనూ రాణజంచి 2 వికెట్లు తీసింది. బ్రంట్‌తో పాటు, బౌచియర్ 34 పరుగులు, డేనియెల్ వ్యాట్ 44 పరుగులు, అలైస్ క్యాప్సీ 39 పరుగుల నాటౌట్‌గాను ఓ మోస్తరు స్కోర్లు చేయడంతో ఇంగ్లండ్ భారీ స్కోర్ చేసింది. ఇక పాకిస్థాన్ బౌలర్లలో హనీ 2 పరుగులు, దయానా బేగ్, నిదా దార్, ఫాతిమా సనా తలో వికెట్ పడగొట్టారు. అనంతరం ఇంగ్లండ్ బౌలర్లు తలో చేయి వేయడంతో పాకిస్థాన్ స్వల్ప స్కోరుకే కుప్పకూలింది. సోఫీ ఎక్లెస్టోన్ 3 వికెట్లు, బ్రంట్, లారెన్ బెల్ చెరో 2 వికెట్లు, కేట్ క్రాస్, చార్లెట్ డీన్ తలో వికెట్ పడగొట్టారు. పాక్ ఇన్నింగ్స్‌లో మునీబా అలీ 47 పరుగులు, అలియా రియాజ్ 36 పరుగులు, సిద్రా అమీన్ 10 పరగులు, అయేషా జాఫర్ 13 పరుగులు చొప్పున మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు.




# జిడిపి వృద్ధి 7శాతం: ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, మే 30:** ఏప్రిల్‌లో ప్రారంభమయ్యే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ ఆర్థిక వ్యవస్థ 7శాతం వృద్ధి చెందుతుందని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గురువారం విడుదల చేసిన నివేదిక పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరంలో కూడా భారత్ ఆర్థిక వ్యవస్థ వేగవంతమైన వృద్ధిని కనబరిచింది. వాస్తవ జిడిపి వృద్ధి అంతకుముందు యేడాది 7.0 శాతం నుంచి ఎఫ్‌పై 24లో 7.6శాతానికి పెరిగింది. ఇది వరుసగా గత మూడు సంవత్సరాలుగా 7శాతం కంటే ఎక్కువగానే నమోదవుతుందని ఆర్‌బిఐ తెలిపింది. ఆర్థిక వ్యవస్థకు ఎదురుగాలులు తాకినప్పటికీ కూడా 2024 ఆర్థిక సంవత్స రంలో ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా దేశం మంచి స్థితి స్థాపకతను ప్రదర్శించిందని పేర్కొంది. వచ్చే దశాబ్దంలో భారత్ ఆర్థిక వ్యవస్థ వృద్ధిపథంలో దూసుకు పోతుందని ఆర్‌బిఐ అంచనా



వేసింది. ప్రస్తుతం బ్యాంకులు, కార్పొరేట్ ఆదాయాలు, ఆరోగ్యకరమైన బ్యాలెన్స్ షీట్‌లు మెరుగ్గా ఉండడం, మూలధనం వ్యయం, ద్రవ్య, నియంత్రణ, ఆర్థిక విధానాలపై ప్రభుత్వం దృష్టిసారించడం ద్వారా దేశంలో పెట్టుబడు లకు మంచి అవకాశాలు ఏర్పడిన నేపథ్యంలో భారత జిడిపి వృద్ధి బలంగా ఉందని ఆర్‌బిఐ తెలిపింది. ప్రధానంగా ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతుండ డంతో ఇది గ్రామీణ ప్రాంతాల్లో వినియోగ డిమాండ్ ను పెంచుతుందని నివేదిక పేర్కొంది. విదేశీ మారక నిల్వల రూపంలో బయటి నుంచి కూడా దేశీయ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరుతుంది. ప్రపంచ మార్కెట్లో భౌగోళిక అస్థిర పరిస్థితు లు, అంతర్జాతీయ వస్తువుల ధరల కదలికలు, వృద్ధి దృక్పథానికి ప్రతికూల ప్రమాదాలను కలిగిస్తాయని నివేదిక జోడించింది. కానీ దేశీయంగా ఉన్న సానుకూలతల కారణంగా భారత్ ఈ అవరోధాలను విజయవంతంగా దాటుకుంటుందని ఆర్‌బిఐ పేర్కొంది. భారత్ తన జనాభా డివిడెండ్‌ను ఉపయోగించుకోవడం, పోటీతత్వ ప్రయోజనాలను ఎక్కువగా సద్వినియోగం చేసుకోవడం వల్ల దశాబ్దంలో బలమైన వృద్ధి చూపిస్తుందని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ టెక్నాలజీలను వేగంగా స్వీకరించడం, వాతావరణ మార్పుల వల్ల తలెత్తే కొన్ని సవాళ్లను భారత ఆర్థిక వ్యవస్థ నావిగేట్ చేయవలసి ఉంటుందని, రాబోయే దశాబ్దంలో బలమైన వృద్ధికి సిద్ధంగా ఉందని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తెలిపింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.